సెప్టెంబర్ - 2018 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సర్వేపల్లి రాధాకృష్ణన్



## సిపిఎస్ రద్దు చేస్తారా? గద్దె దిగుతారా?

## ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు



పిఆర్సి కమీషనర్‌కు యుటియఫ్ ప్రతిపాదనలు



మాస్ క్యాజువల్ లీవుపై ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి ఫ్యాప్టో నోటీసు

## మున్సిపల్ సమస్యలపై ప్రాతినిధ్యం




మంత్రి నారాయణకు



డిఎంఏ కన్నబాబుకు

## బాలికలకు నాప్‌కిన్స్, సైకిళ్ళ పంపిణీ గురించి ప్రాతినిధ్యం



విజయనగరంలో



గుంటూరులో



పిఆర్సి కమీషనర్‌కు మోడల్ స్కూల్ టీచర్ల ప్రతిపాదనలు




ఛలో ఢిల్లీ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం




ప్రొ|| జయశ్రీ

ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి

ఎన్‌ఎఫ్‌డబ్ల్యుటి రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్, గుంటూరు సుస్వాగతం

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

సెప్టెంబర్ - 2018

సంపుటి-44 సంచిక : 09



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు

ప్రధాన సంపాదకులు

| | |
|---|---|
| షేక్ సాబ్జీ | సంపాదకవర్గ సభ్యులు |
| పి.బాబురెడ్డి | సంపాదకవర్గ సభ్యులు |
| సిహెచ్.శ్రీహరి | సంపాదకవర్గ సభ్యులు |
| కె.నాగమల్లేశ్వరరావు | సంపాదకవర్గ సభ్యులు |


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| పిఆర్‌సి ప్రతిపాదనలు | - 05 |
| ప్రజాస్వామ్యం - కార్పొరేట్ .... | - 07 |
| ఉపాధ్యాయులం నిజం.... | - 09 |
| టీచర్ల యాప్ యాతనలు | - 11 |
| ఆర్‌బిఐ సర్వే | - 13 |
| ఎన్‌ఎఫ్‌డబ్ల్యుటి రాష్ట్ర సదస్సు | - 15 |
| పోరాట యోధుడు జార్జి విక్టర్ | - 16 |
| క్విట్ సిపిఎస్ భారీ ర్యాలీ ... | - 17 |
| సెప్టెంబర్ 1 - కలెక్టరేట్ల ముట్టడి | - 18 |
| విక్టర్ ఆశయాలు సాధిద్దాం | - 19 |
| ప్రశ్నోత్తరాలు | - 21 |
| యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు | - 22 |
| ఎస్‌టిఎఫ్‌ఐటి ఆవిర్భావ దినోత్సవాలు | - 26 |
| కేరళ వరద బాధితులకు విరాళాల... | - 28 |
| ఫ్యాప్టో సన్నాహక సమావేశాలు | - 30 |
| జిల్లాల కలెక్టరేట్‌ల ముట్టడులు | - 34 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 42 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank online
A/c No.346402010025027
IFSC Code : UBIN0534641

ఐక్య ఉపాధ్యాయ
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya1975@gmail.com


# ఉపాధ్యాయులకు గౌరవం ఉపాధ్యాయ దినోత్సవం రోజేనా !?

ఉపాధ్యాయుడు భావితరాలకు నిర్మాత. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయులమీదే ఆధారపడి వుంది. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులకన్న ఉత్తమమైనది. ఇది ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చెప్పే పలుకులు. వాస్తవం కూడా అంతే. అయితే ఉపాధ్యాయులకు అందవలసిన నిజమైన గౌరవం అందుతోందా? ఎవరు బాధ్యులు అనేదే ప్రశ్న.

సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరడపం, శాలువాలు కప్పడం, సన్మానాలు చేయడం మాత్రమే ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచినట్లుకాదు. కొఠారి కమీషన్ నుండి 9వ వేతన సంఘం వరకు అనేక కమీషన్లు ఉపాధ్యాయుల ఔన్నత్యాన్ని తెలియజెప్పాయి. కేవలం మెరుగైన జీత భత్యాలు ఒక్కటే వృత్తి గొప్పదనాన్ని తెలియజేయవు. ఉపాధ్యాయులకు ఆత్మగౌరవానికి మించిన గొప్పదేమీ లేదు. ఆ ఆత్మగౌరవాన్ని కాపాడాల్సింది, సమాజంలో ఆ స్థాయిని కల్పించాల్సింది ప్రభుత్వమే. కాని నేటి పాలకులు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నుండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం వరకు ఎన్నికల కోణంలోనే చూడటం వలన, ఉపాధ్యాయుల స్థాయి గురించి ఆలోచించ లేకపోతున్నాయి. కాంట్రాక్టు టీచర్లు, పార్ట్‌టైం టీచర్లు, గెస్టు టీచర్లు, అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌ల పేరుతో ఉపాధ్యాయ హోదాని తగ్గిస్తున్నారు.

విద్యాహక్కు చట్టం ప్రకారం జనాభా లెక్కలు, ఎన్నికల విధులు తప్ప ఇతరత్రా బోధనేతర పనులు ఉపాధ్యాయులకు కేటాయించరాదని ఉన్నా, బోధన తప్ప అన్ని అంశాలను ఉపాధ్యాయులనెత్తిన రుద్దటం ఆనవాయితీగా మారిపోయింది. రాజకీయ నాయకులకు స్వాగతం పలకడం దగ్గరనుండి మరుగుదొడ్ల సర్వే వరకు ఉపాధ్యాయుల స్థాయిని దిగజార్చిన ఘనత నేటి పాలకులకే దక్కుతుంది. పాలకులు అనుసరిస్తున్న పంథాలోనే కొందరు అధికారులు కూడా అతిగా ప్రవర్తిస్తూ అవాకులు, చవాకులు పేలడం చూస్తున్నాం. ఒక అధికారి ఉపాధ్యాయులను నడిచే శవాలంటే, మరొక జిల్లాధికారి తను వచ్చినప్పుడు లేచినప్పటికీ తాను కూర్చోకముందే కూర్చున్నందుకు అరగంటకు పైగా ప్రధానోపాధ్యాయుల సమావేశంలో వీరంగం వేసి పైగా సమయపాలన గురించి మాట్లాడటం విడ్డూరం. కేవలం ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఉత్తమోత్తములుగా పొగిడి అనంతరం ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం ఉపాధ్యాయ వృత్తిని నిజంగా అవమానపరచడమే.

బతకలేక బడి పంతులుగా ఉన్న సమయంలో సమాజం నుండి వచ్చిన ఆదరణ ఈ స్థితి చేరిన ఈనాడు లేకపోవడానికి కారణం ఉపాధ్యాయులు కూడా విశ్లేషించుకోవాలి. సమాజానికి ఉపాధ్యాయుడికి మధ్య ఏర్పడిన అంతరాన్ని తగ్గించుకొనే ప్రయత్నం ఈ మధ్యకాలంలో పెరగడం ఆహ్వానించదగిన పరిణామం. ఆ ప్రయత్నం మరింతగా పెంచుకోవాలి. పేద, బడుగు, బలహీన వర్గాల బిడ్డలు మన పాఠశాలలో చదువుతున్నారు. వారికి ప్రేమతో బోధించాలి. వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చాలి. తద్వారా మన ఆత్మ విశ్వాసాన్ని పెంచుకొని, బోధన నుండి మనల్ని దూరం చేస్తున్న పాలకుల వైఖరిని ఎండగట్టాలి. అవసరమైతే తెగించి పోరాడాలి. ఉపాధ్యాయుల ఆర్థిక, సామాజిక స్థితిగతుల పెంపుదలకు ఈ రాష్ట్రంలో బాధ్యత ఉపాధ్యాయ సంఘంగా ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అనేక పోరాటాలను నిర్మించి, నడిపించింది. వాటిలో పాల్గొంటూ మన స్థాయిని మనమే పెంచుకోవాలి.

ఉపాధ్యాయ దినోత్సవం కేవలం కంటి తుడుపుగానో, మొక్కుబడిగానో కాకుండా ఉపాధ్యాయులను చైతన్యపరిచే విధంగా, ఉపాధ్యాయుల గౌరవాన్ని సమాజంలో పెంపొందించే క్రమంలో ఉండాలి. అది కూడా ఆ రోజుకే పరిమితం కాకూడదు. నిరంతరం కొనసాగాలి. అప్పుడే భావితరాల నిర్మాణం స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. పాలకులు ఆ దిశలో ఆలోచిస్తారని ఆశిద్దాం. ☯

# జాతీయం అంతర్జాతీయం

## ఇండియాలో ఆడ పిల్లలు హైస్కూలు విద్యకు ముందే ఆగిపోతున్నారెందుకు?

ప్రపంచబ్యాంకు జులై, 2018న విడుదల చేసిన రిపోర్టు ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10మంది ఆడ పిల్లల్లో 9మంది ప్రాథమిక విద్య పూర్తి చేస్తున్నారు. కానీ ప్రతి నలుగురిలో ముగ్గురు మాత్రమే హైస్కూలు విద్య పూర్తి చేయగలుగుతున్నారు. ఎందుకని హైస్కూలు విద్యపూర్తిచేసిన బాలికల సంఖ్యకు ప్రాథమిక విద్య పూర్తి చేసిన సంఖ్యకు ఇంత తేడా వుందనేది ఒక ప్రశ్న. ఈ ప్రశ్న భారత్‌పై వేస్తే తేడా చాలా ఎక్కువగా కనిపిస్తోంది. మానవ అభివృద్ధి శాఖ గణాంకాలు -2016 ప్రకారం 6,28,92,000 మంది బాలికలు 2014-15లో ప్రాథమిక విద్యలోకి ప్రవేశిస్తే, హైస్కూల్లో నమోదైన బాలికల సంఖ్య 1,81,80,000కు పడిపోయింది. ఈ తేడా 71%గా వుంది. హైస్కూలు విద్యపూర్తిచేసిన మహిళ, ప్రాథమిక విద్య మాత్రమే చదివిన మహిళకంటే రెట్టింపు సంపాదన పొందు తున్న వేళ పై గణాంకాలు కేవలం సంఖ్యలే కాదు సామాజిక వెనుకబాటుకు సంకేతాలు. బ్యాంకు రిపోర్టు ఆడ పిల్లల డ్రాప్ అవుట్స్‌కు 6 కారణాలు చూపింది.

**1. తక్కువస్థాయి అభ్యసన ఫలితాలు :** అనేక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల అభ్యసన ఫలితాలు తక్కువ స్థాయిలో వున్నాయి. చదవడం, కనీస గణితం చేయలేక పోవడం హైస్కూలుకు బాలికలు వెళ్ళడానికి పెద్ద అవరోధంగా వుంది.

**2. పరీక్షల్లో ఫెయిల్ అవడం :** ప్రస్తుతం ఇది భారత్‌లో లేదుగానీ అనేక దేశాల్లో వుంది. ఆ దేశాల్లో డ్రాప్‌అవుట్స్‌కు ఇదొక ముఖ్య కారణంగా వుంది. అయితే భారత్‌లో కూడా డిటెన్షన్ తీసుకు రావడానికి బిల్లు పాస్ చేశారు. కాబట్టి హైస్కూలు చదువు భారతీయ ఆడ పిల్లలకు మరింత దూరంకానుంది.

**3. దగ్గరలో హైస్కూల్స్ లేకపోవడం :** కొన్ని ప్రాంతాల్లో హైస్కూలు చదువుకోసం చాలా దూరం వెళ్ళాల్సి వస్తోంది. ఈ కారణంతోనే చాలామంది ఆడ పిల్లలు ఆగిపోతున్నారు.

**4. బాల్య వివాహాలు :** భారతదేశంలో బాల్య విహహాలు చట్ట విరుద్ధం అయినా అనేక వెనుకబడిన ప్రాంతాల గ్రామాల్లో ఇప్పటికీ జరుగు తున్నాయి. ఇదొక అవరోధంగా ఆడ పిల్లల చదువుకు వుంది.

**5. బడిలో చేరకపోవడం :** కొన్ని కుటుంబాలలో చిన్నపిల్లల సంరక్షణ కోసం బాలికల్ని అసలు బడిలో చేర్చలేకపోతున్నారు. లేదా చిన్న బిడ్డ పెద్దయిన తర్వాత లేటుగా బడిలో చేర్చుతున్నారు.

**6. పెద్దక్క బాధ్యత :** పెద్దగా వున్న ఆడపిల్ల ఇంటి బాధ్యతలు చూచుకోవాల్సి వుండడంతో విద్యకు దూరం అవుతున్న స్థితి.

"బేటీ బచావో, బేటీ పడావో", "National Scheme of Incentive to girls for Secondary Education" లాంటివి వున్నా బాలికల హైస్కూలు విద్య విషయంలో పెద్ద పురోగతి కనిపించడం లేదు.

## 90% పట్టణ ప్రైవేట్ విద్యార్థులు ఇంగ్లీషు చదవలేరు!

పట్టణ ప్రైవేటు స్కూళ్ళ సైతం ప్రతి 10 మందికి 9 నుండి ఇంగ్లీషును సరిగా చదవలేక పోతున్నారని "Where India Reads-2017-18" సర్వే తెలిపింది. 20 రాష్ట్రాలలో 19,765 పిల్లలపై, 106 ప్రైవేట్ స్కూళ్ళపై జరిపిన సర్వే ఇది. కర్నాటక నుండి మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ సమ్ము కాశ్మీర్ వరకు ఈ సర్వే నిర్వహించారు. ప్రైవేట్ స్కూళ్ళలో ఇంగ్లీషు వస్తుందనే మన నమ్మకం "ఒక భ్రమ మాత్రమే"నని ఈ సర్వే బట్టబయలు చేసింది.




సిహెచ్.శ్రీహరి
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు


## మరో రచయితపై హిందూత్వ దాడి

తమిళ రచయిత పెరుమాళి మురుగన్ నవల అర్ధనారీపై జరిగిన దాడి తరహాలో కేరళలో మీషా నవల దారావాహిక పై కూడా హిందూత్వ బెదిరింపులు మొదలై నాయి. 50 ఏళ్ళ క్రిందటి సామాజిక జీవితంపై మాతృభూమి వారపత్రికలో సీరియల్‌గా వస్తూ వున్న మీషా నవలపై సోషల్ మీడియా వేదికగా బెదిరింపులు, ఆందోళనలను జరగడంతో రచయిత హరీష్ మిగిలిన భాగాలను ప్రచురించకూడదని నిర్ణయించుకున్నాడు. మాతృభూమి సహాయ ఎడిటర్ "ఇది కేరళ చరిత్రలో చీకటి రోజని, మరిన్ని చీకటి రోజులు చూడాల్సి వస్తుందేమో" అని ఆందోళన వ్యక్తం చేశారు.

## పిల్లల హక్కుకు భంగం కల్గించొద్దు!

మండిలోని దోఘూర్ హైస్కూలు విద్యార్థులు తమకు టీచర్లు, ఇతర సిబ్బంది లేరని కోర్టుకెళ్ళగా హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ఆగస్టు 29న విచారణ చేపట్టి "పిల్లల హక్కును కాలరాయడం"గా అభివర్ణిస్తూ, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాన్ని వివరణ కోరింది.

విద్యార్థుల విన్నపాన్ని ప్రజావాజ్యం క్రింద స్వీకరించిన సంజయ్‌కరోల్, సందీప్ శర్మలతో కూడిన హైకోర్టు బెంచ్ రాష్ట్ర ప్రభుత్వ విద్యాకార్యదర్శిని "ఎన్ని స్కూళ్ళు వున్నాయి? ఎన్ని సాంక్షన్ పోస్టులు వున్నాయి? ఎన్ని ఖాళీలు వున్నాయి?" వెంటనే తెలపాలని ఆదేశిం చింది. ఎంతకాలంలో ఖాళీలు భర్తీ చేస్తారో కూడా చెప్పాలని కోరింది. తదుపరి విచారణ సెప్టెంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది.

దోఘూరీ హైస్కూలు విద్యార్థులకు గత 11 నెలలుగా లెక్కల టీచరు లేడు. గత 3 నెలలుగా సైన్స్ టీచరు లేడు. ఎంతో కష్టపడి కొండవాగులు, నదులు పడవల్లో దాటుకొంటూ, ప్రమాదాలను నిత్యం ఎదుర్కొంటూ బడికివస్తున్న పిల్లలకు ఈ స్కూలు స్థితి తీవ్ర నిరాశను మిగిలిస్తోంది.

దేశంలో కేరళ, తమిళనాడు తర్వాత మంచి విద్యావ్యవస్థ గల హిమాచల్ ప్రదేశ్‌లోనే ఇలా వుంటే ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు.

## ప్రజాస్వామ్య హక్కులపై దాడి

ఆగస్టు 28న మహారాష్ట్ర పోలీసులు 5మంది హక్కుల నేతలను అరెస్టు చేయడం దేశవ్యాప్తంగా అలజడిరేపింది. ప్రజాతంత్ర హక్కులపై, భావప్రకటనా స్వేచ్ఛపై అనైతికదాడిగా మీడియా పేర్కొంది. సుధాభరద్వాజ్, వరవరరావు, అరుణ్ ఫెరీరా, గౌతమ్ నఖ్‌లాఖ్, ఆనంద్ తెల్‌తుంబ్డెల అరెస్టు పట్ల ప్రముఖ రచయిత్రి అరుంధతీ రాయ్‌తో సహా ముఖ్య పార్టీల నేతలు స్పందించి ఖండించారు. ప్రముఖ చరిత్రకారిణి రొమిల్లా థాపర్, సుప్రసిద్ధ ఆర్థిక వేత్త ప్రభాత్‌పట్నాయక్, ప్రముఖ న్యాయవాది సతీష్ దేశ్ పాండేలు హక్కుల హననాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై వెంటనే విచారణ చేపట్టి "హక్కుల నేతలను తదుపరి విచారణ జరిగేవరకు గృహ నిర్బంధంలో మాత్రమే ఉంచాలని" తీర్పు చెప్పింది. "అసమ్మతి సేఫ్టీ వాల్వ్ లాంటిది. దాన్ని మానేస్తే ప్రజాస్వామ్యం ప్రెజర్‌కుక్కర్ పేలినట్లు పేలిపోతుంది" అని వాఖ్యానించింది. కొట్టి చంపేవాళ్ళు, విద్వేషపూరిత పుకార్లు రేపేవారు స్వేచ్ఛగా తిరగనిచ్చి, లాయర్లను, మేధావులను, దళిత నాయకులను అరెస్టు చేయడం భారత రాజ్యాంగ స్ఫూర్తిపై దాడిగా అరుంధతిరాయ్ పేర్కొన్నారు.

# డిసెంబర్ 31లోగా నూతన పిఆర్‌సి అమలు చేయాలి

➡ **పిఆర్‌సి ఫిట్‌మెంట్ 68% ఉండాలి**

➡ **ఇంటీరియమ్ రిలీఫ్ 34% ఇవ్వాలి**

11వ వేతన సంఘం నిర్దేశించిన అంశాలకు సంబంధించి రూపొందించిన ప్రతిపాదనలను 2018 ఆగస్టు 30న వేతన సంఘం కమీషనర్ అశుతోష్ మిశ్రాకు అందజేయడం జరిగింది. ప్రతిపాదించిన అంశాలలో ముఖ్యమైన వాటిని పరిశీలనార్థం మీముందు ఉంచడం జరుగుతోంది.

**వేతన స్కేలు నిర్ధారణ :**

ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (ILC) 15వ త్రైపాక్షిక సమావేశ సూచనలకనుగుణంగా, W.B. ఆక్రాయిడ్ సూచించిన సమీకృత ఆహారం కొరకు ఒక నెలకు అయ్యే ఖర్చును లెక్కించి వేతన నిర్ధారణ చేయవలసి యుంటుంది. ఆహార పదార్థాలు, నిత్యావసరాలు, బట్టలు మొ॥ వాటి రేట్లను లెక్కించి వేతన స్కేలు నిర్ధారించడం జరిగింది. వీటి ప్రకారం కనిష్ఠ వేతనం రూ.26,000/-లు, గరిష్ఠ వేతనం రూ.2,56,650/- ఉండాలి.



కె.ఎస్.ఎస్.ప్రసాద్
యుటియఫ్
రాష్ట్ర గౌరవాధ్యక్షులు

మాస్టర్ స్కేలు విధానం కొనసాగిస్తూనే గతంలో వలెనే 32 గ్రేడులు, 80 స్టేజీలుండేలా పే స్కేల్సు ఉండాలని సూచించడం జరిగింది. ఉద్యోగి కనీస వేతనాన్ని రూ. 26,000/-లుగా నిర్ణయించ దానికి 01.07.2018 నాటికి ఉండవలసిన డిఏ 30.392%తో బాటు 68% ఫిట్‌మెంట్ ఇవ్వాలి.

**మాస్టర్ స్కేలు :**

26000-800-28400-850-30950-900-33650-1000-36650-1100-39950-1200-43550-1350-47600-1500-52100-1650-57050-1800-62450-2000-68450-2200-75050-2400-82250-2600-90050-2800-98450-250-3050-107600-3300-117500-3550-128150-3800-139550-4100-151850-4400-165050-4700-179150-5000-194150-5300-210050-5650-232650-6000-256650 (80)

**ఉపాధ్యాయులకు సంబంధించిన స్కేళ్లు :**

| Category | Existing Scale | Proposed Scale |
|---|---|---|
| Category - III | 21230 - 63010 | 42350 - 139550 |
| Category - II | 28940 - 78910 | 58850 - 179150 |
| Category - I | 35120 - 87130 | 72850 - 199450 |

**గత పిఆర్‌సిలో జరిగిన అన్యాయాలను సవరించేందుకు సర్వీస్ ఆధారిత ఇంక్రిమెంట్లు ఇవ్వాలి :**

గడచిన పిఆర్‌సిలలో వేతన నిర్ధారణ చేసేటప్పుడు ఆనాటి నిబంధనల వల్ల ఉపాధ్యాయులు నష్టపోవలసివచ్చింది. 1986 డిఎస్‌సి ఉపాధ్యాయులు ఫిట్‌మెంట్ రౌండ్ ఆఫ్ చేయని కారణంగా 50 పైసలు తేడాతో ఒక స్టేజి నష్టపోవలసి వచ్చింది. 1996లో రిక్రూట్ అయిన ఉపాధ్యాయులు అప్రెంటీస్ సర్వీస్ కారణంగా ఒక ఇంక్రిమెంటు నష్టపోయారు. అలాగే 2001,2003 డిఎస్‌సిలలో నియామకం పొందినవారు కూడా తమ ఇంక్రిమెంట్లను వేతన స్థిరీకరణ సందర్భంగా కోల్పోయారు. ఈ విధంగా జరిగిన నష్టాన్ని సరిద్దాలంటే "10 సం॥ల సర్వీసు చేసిన వారికి ఒక ఇంక్రిమెంటు", "20 సం॥ల సర్వీసు చేసినవారికి 2 ఇంక్రిమెంట్లు" అదనం ఇవ్వాలి.

**అదనపు అర్హతల ఇంక్రిమెంట్లు కలిపివేయాలి :**

01.07.1986కు ముందు నియమితులైన వారికి డిగ్రీ, బిఇడి వంటి అదనపు అర్హతలకు ఇచ్చిన ఇంక్రిమెంట్లు ఆర్‌పిఎస్-1986 వేతన స్థిరీకరణ సందర్భంగా మూల వేతనంలో కలిపివేయడం జరిగింది. కాగా ప్రస్తుతం 1986,1989,1994 డిఎస్‌సిలలో నియమితులైన వారికి మాత్రమే అదనపు అర్హతల ఇంక్రిమెంట్లు ఉన్నందున వాటిని మంజూరు చేసిననాడే మూల వేతనంలో కలిపి వేతన స్థిరీకరణ తిరిగి చేయాలని కోరడం జరిగింది.

**ఇంక్రిమెంట్లు :**

ఇంక్రిమెంటు రేటు 3% నుండి వరకు 2.57%గా ఉండాలి. 5 స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు కొనసాగించాలి.

**ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ స్కీమ్ :**

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చే విధానం, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చే విధానంతో పోల్చినప్పుడు చాలా తక్కువగా అవకాశాలు ఉంటున్నవి. ముఖ్యంగా ఉపాధ్యాయులలో కొన్ని కేడర్లు తమ సర్వీస్ మొత్తంలో ఒకసారి కూడా ప్రమోషన్ పొందలేక పోతున్నారు. ఆర్ట్స్ / క్రాఫ్ట్ / డ్రాయింగ్ / పిఇటి వంటి వారు అదనపు అర్హతలు సంపాదించని కారణంగా ప్రమోషన్లు కోల్పోతు న్నారు. అంతేగాక కొందరి సర్వీస్ 15-20 సం॥లు కూడా ఉండని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో...

1. 6/12/18/24 సం॥ల స్కేళ్ల బదులుగా 5/10/15/20/25 స్కేళ్ళు ఇవ్వాలి. 5 సం॥లకు స్పెషల్ గ్రేడ్ స్కేలు, 10 సం॥లకు SPP-IA స్కేలు, 15 సం॥లకు SPP-I B స్కేలు, 20 సం॥లకు SPP-II A స్కేలు, 25 సం॥లకు SPP-II B స్కేలు ఇవ్వాలి.
2. డిపార్టుమెంట్ టెస్టులు పాసు కాకపోయినా 45 సం॥లు వయస్సు దాటినవారికి SPP-IA స్కేలు మంజూరు చేయడాన్ని కొనసాగించాలి.
3. 50 సం॥లు వయస్సు దాటిన వారికి కూడా డిపార్టుమెంట్ టెస్టులు పాస్ కాకపోయినా SPP-II స్కేలు మంజూరు చేయాలి. దీనికి ఆటంకంగా ఉన్న "Fully Qualified" అదే పదాన్ని తొలగించాలి.
4. సర్వీసు నిబంధనలలో మార్పు కారణంగా తదుపరి ప్రమోషన్‌కు నూతనంగా నిర్దేశించిన అర్హతలు సాధించలేని వారికి SAPP-I, SAPP-II స్కేళ్లు ఇవ్వాలి.
5. SPP-II స్కేలు తీసుకున్నవారికి ప్రమోషన్ వచ్చినప్పుడు ఎఫ్ఆర్-22 (బి) ప్రకారం వేతన స్థిరీకరణ చేయడంతోబాటు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌ను ప్రమోషన్ పోస్టులో కూడా కొనసాగించాలి.

**స్టెప్‌అప్ :**

ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ స్కీమ్ వల్ల గాని లేదా ప్రమోషన్ సందర్భంలో వేతన స్థిరీకరణ వల్లగాని జూనియర్-సీనియర్ వేతనంలో వ్యత్యాసం ఏర్పడితే స్టెప్‌అప్‌కు అనుమతి ఇవ్వడం జరిగింది. అయితే ఒకే కేటగిరి, ఒకే యూనిట్‌కు చెందిన వారి మధ్య మాత్రమే అనుమతిం

చడం వల్ల ఒకే డిఎస్‌సి ద్వారా నియమి తులైనప్పటికీ వేర్వేరు కేటగిరీలలో ప్రమోషన్ పొందడం వల్ల వేతన వ్యత్యాసాలు వస్తున్నాయి. దీనిని సవరించాలంటే ఒకే కేటగిరి, ఒకే యూనిట్ నిబంధనలను తొలగించాలి. నూతన పిఆర్‌సిలో కూడా స్టెప్అప్ కొనసాగించాలి.

**కరువు భత్యం :**

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ 01.07.2017, 01.01.2018 మరియు 01.07.2018 నాటి నుండి ఇవ్వవలసిన కరువు భత్యం వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి. దీనితోబాటు కేంద్ర ప్రభుత్వం 7వ సిపిసి ద్వారా కరువు భత్యాన్ని న్యూట్రలైజ్ చేసిందున పిఆర్‌సి తదుపరి కేంద్రం ప్రకటించే ప్రతీ సందర్భంలోనూ అంతే కరువు భత్యాన్ని రాష్ట్ర ఉద్యోగులకు కూడా జాప్యం లేకుండా మంజూరు చేయాలి.

**ఇంటి అద్దె అలవెన్సు :**

| | | |
|---|---|---|
| (i) గ్రేటర్ విశాఖ మరియు సిఆర్‌డిఏ పరిధిలోని ప్రాంతాలు | - | 30% |
| (ii) మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు | - | 25% |
| (iii) మున్సిపాలిటీలు, 35,000 జనాభా మించిన నగర పంచాయితీలు | - | 20% |
| (iv) గ్రామీణ ప్రాంతాలు | - | 15% |

మండల కేంద్రాలలో లేదా పనిచేస్తున్న పాఠశాలకు 10 కి.మీ. దూరంలో మకాము ఉంటున్న వారికి మరియు షెడ్యూలు ప్రాంతంలో పనిచేస్తున్న వారికి వేతనంలో 5% లేదా 3000/-లకు మించకుండా అదనపు హెచ్ఆర్ఏ చెల్లించాలి.

**లీవ్ ట్రావెలింగ్ కన్సెషన్ (LTC) :**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ 2 బ్లాక్ పీరియడ్లు (అనగా 8 సం॥లు)కు గాను మొదటి 3 పర్యాయాలు హోమ్‌టౌన్, 4వ పర్యాయం భారతదేశంలో ఏదైనా ఒక ప్రాంతానికి LTC అనుమతిస్తున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రాష్ట్ర పరిధి తగ్గి పోవడంతోబాటు పెక్కుమంది ఉద్యోగులకు హోమ్‌టౌన్ కనీసం 200-300 కి.మీ. కూడా ఉండని పరిస్థితి. ఈ నేపథ్యంలో హోమ్‌టౌన్‌కు బదులు రాష్ట్రంలో ఏదైనా ఒక ప్రాంతాన్ని సందర్శించేందుకు అనుమతించాలి.

**మొదటి 4 సం॥ల బ్లాకు పీరియడ్ :**

| | | |
|---|---|---|
| మొదటి 2 సం॥లు | - | హోమ్ టౌన్ / రాష్ట్రంలో ఏదైనా ఒక ప్రాంతం |
| తదుపరి 2 సం॥లు | - | హోమ్ టౌన్ / రాష్ట్రంలో ఏదైనా ఒక ప్రాంతం |

**రెండవ 2 సం॥ల బ్లాకు పీరియడ్ :**

| | | |
|---|---|---|
| మొదటి 2 సం॥లు | - | హోమ్ టౌన్ / రాష్ట్రంలో ఏదైనా ఒక ప్రాంతం |
| తదుపరి 2 సం॥లు | - | దేశంలో ఏదైనా ఒక ప్రాంతం |

**స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్సు :**

| | | |
|---|---|---|
| మండల కేంద్రాల్లో పనిచేసేవారికి | - | వేతనం 3% |
| మండల కేంద్రాల్లో పనిచేయని వారికి | - | వేతనంలో 3.5% |
| పర్వత ప్రాంతాల్లో పనిచేసే వారికి | - | వేతనంలో 4% |

**ఇతర అలవెన్సులు :**

1. ట్రాన్స్‌పోర్టు అలవెన్సు ఉద్యోగులతోబాటు ఉపాధ్యాయులకు కూడా ఇవ్వాలి. పట్టణ ప్రాంతాల్లో నివాసం వుంటూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులు / ఉపాధ్యాయులకు మూల వేతనంలో 3% లేదా రూ.3000/-లకు మించకుండా ట్రాన్స్‌పోర్టు అలవెన్సు ఇవ్వాలి.
2. మూలవేతనంలో 10% లేదా రూ.3000/-లకు మించకుండా కన్వేయన్స్ అలవెన్సు అంధులు, చెవిటి మరియు వికలాంగు లైన ఉద్యోగులకు చెల్లించాలి.
3. అంధులైన ఉపాధ్యాయులకు రీడర్ అలవెన్సుగా ఎస్‌జిటి మరియు తత్సమాన ఉపాధ్యాయులకు రూ.2000/-, స్కూల్ అసిస్టెంట్ మరియు తత్సమానులకు రూ.3000/- మరియు లెక్చరర్లు / గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు రూ.4000/-లు చొప్పున చెల్లించాలి.
4. 8 కి.మీ. పైబడి దూరం డెప్యుటేషన్‌పై వెళ్ళిన వారికి మండల పరిధిలో రూ.2000/-, ఇతర మండలాలకు వెళితే రూ. 4000/- చొప్పున డెప్యుటేషన్ అలవెన్సు చెల్లించాలి.
5. సిటీ కాంపెన్సేటరీ అలవెన్సు పరిధి 8 కి.మీ. నుండి 15 కి.మీ.కు పెంచాలి.

**మెడికల్ రీయింబర్స్‌మెంట్ :**

1. మొత్తం బిల్లులన్నీ ఎన్‌టిఆర్ వైద్యసేవ వెబ్‌సైట్‌లో నమోదు చేసేలాగున, బిల్లులు సమర్పించిన నెలరోజుల్లోనే బిల్లులు చెల్లింపులు జరిపేందుకు చర్య తీసుకోవాలి.
2. లక్ష రూపాయల వరకు జిల్లాస్థాయి అధికారులు, లక్ష రూపాయలు మించినప్పుడు డైరెక్టరేట్ మంజూరు చేసేలా నిబంధనలు మార్పుచేయాలి.
3. ఎయిడెడ్, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్సు, కెజిబివి టీచర్లకు ఇహెచ్ఎస్ పథకాన్ని వర్తింపజేయాలి.
4. 50 సం॥లు వయస్సు దాటిన వారికి, 50 సం॥లోపు వయస్సు కలిగి బిపి, షుగర్ వంటి వ్యాధులతో ట్రీట్‌మెంట్ పొందుతున్న వారికి రూ.500/-లు మెడికల్ అలవెన్స్ ప్రతీనెలా ఇవ్వాలి.

**పెన్షన్ మరియు ఇతర బెనిఫిట్లు :**

1. 01.09.2004కు ముందు 2002,2003 డిఎస్‌సిలు ప్రకటించగా డిఎస్‌సి 2002 వారికి మాత్రమే పాత పెన్షన్ విధానం కొనసాగిస్తున్నారు. డిఎస్‌సి 2003 ప్రక్రియ అంతా 01.09.2004కు ముందే పూర్తి అయినప్పటికీ నియామకాలు 2005లో జరిగినందున వారిని నూతన పెన్షన్ విధానంలోకి తీసుకువచ్చారు. ఇది తీవ్ర అన్యాయము. రాష్ట్రంలో 1,86,000 మందికి నూతన పెన్షన్ విధానం అమలు జరుగుతోంది. కొందరికి 2000-4000లోపు మాత్రమే పెన్షన్ వస్తుండగా, కుటుంబ పెన్షన్ రూ.1000/-లోపు మాత్రమే మంజూరు అవుతున్నది. కనుక నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి డిఎస్‌సి 2003 వారితోబాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులందరినీ పాత పెన్షన్ విధానంలోకి తీసుకు రావాలి.
2. పెన్షన్‌కు అర్హ్హదాయకమైన సర్వీసు 33 సం॥ల నుండి 25 సం॥లకు తగ్గించాలి. 25 సం॥లు సర్వీసు చేసినవారికి మూల వేతనంలో 50% సర్వీస్ పెన్షన్‌గా నిర్ణయించాలి.
3. 7 సం॥లు సర్వీసుతో మరణించిన వారి కుటుంబాలకు మూల వేతనంలో కనీసం 50%, 3 సం॥ల సర్వీస్ చేసిన వారికి 40% చొప్పున కుటుంబ పెన్షన్‌ను చెల్లించాలి. Enhanced Family Pension నే జీవితాంతం చెల్లించాలి.
4. డెత్-కం-రిటైర్‌మెంట్ గ్రాట్యుటీని రూ.20,00,000/-లకు పెంచాలి.

**(తరువాయి 12వ పేజీలో)**

# ప్రజాస్వామ్యం - కార్పొరేట్ రాజకీయాలు



కె.ఎస్.లక్ష్మణరావు
మాజీ శాసనమండలి సభ్యులు


ఆధునిక పెట్టుబడిదారీ విధానంతోపాటే ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతూ వచ్చింది. 1688 రక్తరహిత విప్లవం, 1789 ఫ్రెంచ్ విప్లవ నినాదాలు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం రాజకీయ ప్రజాస్వామ్యానికి పునాదులు వేశాయి. 1917 బోల్షివిక్ విప్లవం ఆర్థిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సమానత్వం ఆవశ్యకతను చాటి చెప్పింది. రెండో ప్రపంచ యుద్ధానంతరం విముక్తి పొందిన అనేక దేశాలు ప్రజాస్వామ్య వ్యవస్థను స్వీకరించాయి. రాజరికం, నియంతృత్వం, మిలటరీ నియంతృత్వాలకంటే బూర్జువా ప్రజా స్వామ్యం ఉత్తమంగా లాస్కి, బ్రైస్‌వంటి రాజనీతి శాస్త్రవేత్తలు భావించారు.

**భారత ప్రజాస్వామ్యం – రాజ్యాంగం :**

భారత రాజ్యాంగ పీఠికలో దేశాన్ని ప్రజాస్వామ్య రాజ్యంగా ప్రకటించారు. పౌరుడికి కొన్ని హక్కులు, స్వేచ్ఛలు కల్పించారు. 14వ నిబంధన ద్వారా 'చట్టం ముందు పౌరులందరూ సమానులే' అని పేర్కొన్నారు. 324వ నిబంధన ద్వారా జాతీయ ఎన్నికల కమీషన్ ఏర్పాటుచేసి ఐదేళ్లకొకసారి లోక్‌సభ, శాసనసభ, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి మొ॥ ఎన్నికలను నిర్వహించే ఏర్పాటు చేశారు. 326 నిబంధన ప్రకారం 18 యేళ్ళు నిండిన ప్రతి పౌరుడూ కుల, మత, వర్గ, లింగ భేదాలు లేకుండా ఓటు హక్కు కలిగి ఉంటాడు. ప్రతి పౌరుడు రాజ్యాంగం నిర్దేశించిన నిబంధనలకనుగుణంగా ఏ పదవికైనా పోటీచేసే హక్కు కలిగి ఉన్నాడు.

**తొలి మూడు దశాబ్దాలు భారత ప్రజాస్వామ్యం :**

1952లో తొలి లోక్‌సభ ఎన్నికల తరువాత దాదాపు మూడు దశాబ్దాల పాటు ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరు ఆశాజనకంగా వుంది. తొలి రెండు దశాబ్దాలు జాతీయోద్యమ విలువలతో, ఆదర్శాలతో కూడిన ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల తరపున ఎన్నికయ్యారు. ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ప్రజాసేవే ధ్యేయంగా పూర్తికాలపు పనిగా స్వీకరించారు. తొలి లోక్‌సభలో నెహ్రూ, సర్దార్ పటేల్, ఏకె గోపాలన్, పుచ్చలపల్లి సుందరయ్య, రామ్‌మనోహర్ లోహియా, డా॥ బి.ఆర్.అంబేద్కర్ వంటి నాయకులు ఉండేవారు. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో పుచ్చలపల్లి సుందరయ్య, తరిమెల నాగిరెడ్డి, తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న, వావిలాల గోపాల కృష్ణయ్య, గుంటూరు బాపనయ్య వంటివారు ప్రజా ప్రతి నిధులుగా ఎన్నికై ప్రజా సమస్య లపై తమ వాణిని వినిపించే వారు. కేరళ వంటి రాష్ట్రంలో 1957లో ప్రపంచంలోనే తొలి సారిగా ఎన్నికల ద్వారా కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. (బూర్జువా ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నవారు తమకు నచ్చని పనులు చేసే వారిని ఏమి చేస్తారో తెలియడానికి కేరళ ప్రభుత్వం రద్దు ఒక ఉదాహరణ) మొత్తంమీద చూస్తే తొలి రెండు దశాబ్దాల్లో ప్రజాసేవను పూర్తి స్థాయి వ్యాపకంగా కలిగి ఉన్నవారు, నిజాయితీగా ఉన్నవారు అన్ని పార్టీల్లో కొనసాగినట్లు అర్థమవుతోంది. టాటా, బిర్లా వంటి పారిశ్రామిక సంస్థలు రాజకీయ నిర్ణయాల్లో పరోక్షంగా జోక్యం చేసుకుంటూ తమకు అనుకూలమైన ప్రజా ప్రతినిధుల ద్వారా పనులు చేయించుకునేవారు.



**ఆర్థిక సంస్కరణలు – కార్పొరేట్ రాజకీయాలు :**

1991లో ప్రారంభమైన ఆర్థిక సంస్కరణలు కార్పొరేట్ వ్యాపార సంస్థల పెరుగుదలకు దోహదపడ్డాయి. సంస్కరణలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారాయి. పారిశ్రామిక రంగంతోపాటు విద్య, ఆరోగ్యం, మైనింగ్ మొ॥ పోటీలోనూ కార్పొరేట్ సంస్థల పాత్ర పెరిగింది. వ్యాపార, వినిమయ సంస్కృతులు పెరిగాయి. ప్రజా ప్రతినిధులు + కార్పొరేట్ + బ్యూరోక్రసీ = కార్పొరేట్ల ప్రయోజనాలుగా వ్యవస్థ మారింది. రాజకీయ వ్యవస్థలో కూడా ప్రధాన రాజకీయ పార్టీలు కార్పొరేట్లకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభమైంది. పారిశ్రామిక వేత్తలు ప్రత్యక్షంగా రాజకీయ రంగంలో ప్రవేశించి ప్రజా ప్రతినిధులుగా పోటీ చేస్తున్నారు. తటస్థుల పేరుతో రాజకీయ పార్టీలు శత కోటీశ్వరులకు టిక్కెట్లు ఇవ్వడం ప్రారంభమైంది. 2009లో 300మంది కోటీశ్వరులు లోక్‌సభకు ఎన్నికైతే 2014లో 435మంది ఎన్నికయ్యారు. కార్పొరేట్ శక్తుల ప్రమేయంతో దేశంలో కుంభకోణాలు పెరిగాయి. స్పెక్ట్రం,బొగ్గు కుంభకోణాలు, గనులు కుంభకోణం, శారదా చిట్ ఫండ్ కంపెనీ మొ॥ దీనిలో భాగమే. విలువలు, భారతీయ సంప్రదాయాల గురించి మాట్లాడే బిజెపి హయాంలో కర్నాటకలో గాలి జనార్ధనరెడ్డి, ఎడ్యూరప్ప కుంభ కోణాలు, మధ్యప్రదేశ్‌లో వ్యాపం, రాజస్థాన్ వసుంధరా రాజే సింధియా, సుష్మ స్వరాజ్ కుంభకోణాలన్నీ కార్పొరేట్ రాజకీయాల్లో భాగమే.

**ఆంధ్రప్రదేశ్ పరిణామాలు :**

ఆంధ్రప్రదేశ్‌లో 1999 నుండి చంద్రబాబు నాయుడు తటస్థుల పేరుతో కార్పొరేట్ అధితులకు సీట్లు ఇవ్వడం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినంత రాజకీయ కార్పొరేటీకరణ భారతదేశంలో మరే రాష్ట్రంలో జరగలేదు. ఈ రాష్ట్రంలో ఒక సాధారణ వ్యక్తి అనగా ఒక ఉపాధ్యాయుడుగాని, ఒక పూర్తికాల రాజకీయ కార్యకర్తగానీ


# సోమ్‌నాథ్ చటర్జీ కన్నుమూత



కమ్యూనిస్టు యోధుడు, ఉత్తమ విలువలు కల్గిన పార్లమెంటేరియన్, లోక్‌సభ మాజీ స్పీకర్ సోమ్‌నాథ్ చటర్జీ (89) ఆగస్టు 13న ఆరోగ్య సమస్యలతో తుదిశ్వాస విడిచారు. 2004 నుండి పదేళ్ళ కాలంపాటు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన సోమ్‌నాథ్ చటర్జీ 10 పర్యాయాలు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైనారు. ముక్కుసూటీగా వ్యవహరించే ఆయన సభ్యులతో "హెడ్ మాస్టర్"అని అభిమానంతో పిలిపించుకున్నారు. ప్రతిపక్ష నాయకునిగా పనిచేసిన ఆయన 1996లో ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారంతో గౌరవించ బడ్డారు. ప్రజలు ఆశించిన విధంగా పనిచేయని ప్రజాప్రతినిధులను వెనుకకు పిలిచే (రీకాల్) హక్కు ప్రజలకుండాలని, రాజకీయ నాయకులకు సైతం వయోపరిమితి ఉండాలని కుండబద్దలు కొట్టినట్లు చెప్పిన వ్యక్తి సోమ్‌నాథ్ చటర్జీ. యువతరం రాజకీయాలలోకి రావడానికి అవకాశాలు కల్పించాలని చెప్పారు.

అధికార లాంఛనాల గౌరవందనం అనంతరం సోమ్‌నాథ్ చటర్జీ పార్థివ దేహాన్ని కోల్‌కత్తాలోని యస్.యస్.కె.యస్. ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. సోమ్‌నాథ్ మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

# కోఫీ అన్నన్ కన్నుమూత



ఐక్యరాజ్య సమితి మాజీ సెక్రటరీ జనరల్, నోబెల్ శాంతి బహుమతి పురస్కార గ్రహీత కోఫీ అన్నన్ (80) ఆగస్టు 18న స్విట్జర్‌లాండ్‌లో కన్నుమూశారు. ఆఫ్రికా ఖండం నుంచి ఐరాసకు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మొట్టమొదటి నల్ల జాతీయుడు కోఫీ అన్నన్, జనవరి 1, 1997 నుంచి డిసెంబర్ 31, 2006 వరకూ పదేళ్ళపాటు ఆయన ఆ పదవిలో కొనసాగారు. 2001లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతి లభించింది.

ఘనాలోని కుమాసిలో జన్మించిన అన్నన్ అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించారు. ఐరాస ప్రధాన కార్యదర్శిగా ప్రపంచ శాంతికోసం కోఫీ అన్నన్ ఎంగానో కృషి చేశారు. సమగ్రాభివృద్ధి, మానవ హక్కుల కోసం ఆయన పాటు పడ్డారు. ఐరాస నుంచి తప్పుకొన్న తర్వాత కూడా కోఫీ అన్నన్ ఫౌండేషన్ చైర్మన్‌గా, నెల్సన్ మండేలా స్థాపించిన ది ఎల్డర్స్ గ్రూప్‌లో సభ్యుడిగా ప్రపంచ శాంతి కోసం తనవంతు కృషి చేశారు.

కోఫీ అన్నన్ మృతికి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

**ప్రజాస్వామ్యం - కార్పొరేట్ రాజకీయాలు**

ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేదు. ప్రధాన రాజకీయ పార్టీలు శాసనసభకు అయితే రూ.ఐదుకోట్లు, లోక్‌సభకు అయితే రూ.40కోట్లు ఖర్చుచేస్తావా? అని అడగటం కార్పొరేట్ రాజకీయాల దిగజారుడుకు నిదర్శనం. ప్రధానంగా రాజకీయ పార్టీలన్నీ కార్పొరేట్ అధిపతులను అభ్యర్థులుగా ఎంపిక చేయడం సర్వసాధారణమైంది. అశ్వనీదత్, నామా నాగేశ్వరరావు, సుజనా చౌదరి, గల్లా జయదేవ్, తోట చంద్రశేఖర్, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కావూరి సాంబశివ రావు, లగడపాటి రాజగోపాల్ ఇందుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే.

**కార్పొరేట్ రాజకీయాలు – నష్టాలు :**

1. సాధారణ వ్యక్తులు, పార్టీ కార్యకర్తలు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఉండదు.
2. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు నెరవేరుతాయి.
3. కార్మికుల, ఉద్యోగుల హక్కులు హరించబడతాయి.
4. అధినాయకుల నియంతృత్వ ధోరణులు పెరుగుతాయి.
5. ప్రజలకు ఎన్నికల్లో భారీగా డబ్బు పంపిణీ అలవాటు చేస్తున్నారు.

**నివారణలు :**

1. దామాషా పద్ధతి వంటి ఎన్నికల సంస్కరణలు ప్రవేశపెట్టాలి.
2. ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించి పార్టీ కార్యకర్తలుగా కొంత కాలం పనిచేసినవారికే టిక్కెట్లు ఇవ్వాలి.
3. ఎన్నికల్లో ధన ప్రభావాన్ని అరికట్టడానికి ఎన్నికల కమీషన్ చర్యలు చేపట్టాలి.
4. వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాన్ని బలోపేతం చేయాలి.



# ఉపాధ్యాయులం నిజం చెబుతున్నామా?

**భా**వితరం తయారయ్యేది తరగతిలోనే. వీరిని తయారు చేసే కర్మాగారం ఉపాధ్యాయుడే. విత్తనాన్ని మొక్కగా మార్చే భూమి సారవంతంగా వుంటేనే భవిష్యత్ మాను ఆరోగ్యంగా వుంటుంది. మరిన్ని ఫలాలను, పువ్వులను ఇస్తుంది. వస్తువుని తయారుచేసే యంత్రం నిరంతరం సామర్థ్యంతో వుంటేనే నాణ్యమైన వస్తువు తయారవుతుంది. భూమిలో పోషకాలు లేకుండా, యంత్రంలో సామర్థ్యం లేకుండా మొక్క, వస్తువులో నాణ్యత నైపుణ్యం సాధ్యం కాదు.

ఉపాధ్యాయులం సమాజంలో భాగం. సమాజంలోని కోట్లాది మంది శ్రామికులు నిరంతరం శ్రమ ద్వారా ఉత్పత్తి చేసిన వస్తువులను మన అవసరాలకు వినియోగించుకుంటున్నాం. శ్రమ చేసే వారి బిడ్డలు ప్రభుత్వ పాఠశాలలను, విద్యాధి కారులను, ఉపాధ్యాయులను బ్రతికిస్తున్నారు. ఇలా మనలను బ్రతికిస్తున్న వారి బతుకులు ఆనంద దాయకంగా మార్చడానికి ఉపాధ్యాయులం ఏమి చేయాలి. ప్రశ్నించేతత్వం, పోరాడేతత్వం, నిశితంగా పరిశీలించేతత్వం, వాస్తవాలను అర్థం చేసుకొనే తత్వం, నిజాలను తెలుసుకొనే తత్వం నేర్పాలి. ఇలా విద్యార్థుల కు "తత్వాలు" నేర్పాలంటే మనకు ఆ తత్వాలు అలవడి వుండాలి. లేదా నేర్చుకొనే ప్రయత్నం చేయాలి. "ఉపా ధ్యాయుడు నిరంతర విద్యార్థి" ఉపాధ్యాయులం ఖచ్చితంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి.




**N.వెంకటేశ్వర్లు**
**యుటియఫ్**
**రాష్ట్ర సహాధ్యక్షులు**


**డార్విన్ పరిణామ సిద్ధాంతం ప్రకారం**

పరిసరాలకనుగుణంగా శరీరనిర్మాణాన్ని, ఆహారపు అలవాట్లను మార్చుకోలేని జీవులు కాలగర్భంలో కలిసిపోతాయి. ఉపాధ్యాయుడు అనే జీవి మనుగడ సాధించాలంటే, మృత జీవిగా మిగలకుండా వుండాలంటే మొక్కను తయారుచేసే భూమిలో సారం వున్నట్లు, వస్తువుని తయారుచేసే యంత్రానికి సామర్థ్యం వున్నట్లే. విద్యార్థిని ఉత్తమపౌరుడుగా తయారుచేసే ఉపాధ్యా యుడికి తత్వాలు అలవడితేనే సాధ్యం. అన్ని తత్వాలు మనం అలవర్చుకోవాలి. అయితే ప్రస్తుతం నిజాన్ని చెప్పేతత్వాల గురించి చర్చిద్దాం.

భూమి గుండ్రంగా వుంది సూర్యుని కేంద్రంగా గ్రహాలు తిరుగుతున్నాయి అని నిరూపించిన కోపర్నికస్, గెలిలియో గురించి విద్యార్థులకు చెబుతున్నామా? పాఠం ఏదో యాదృచ్ఛికంగా చెప్పడం కాదు. ఈ సిద్ధాంతం నిరూపించడం కోసం శాస్త్రవేత్తలు చేసిన కృషి అప్పటికే అమలులోవున్న భూ కేంద్ర సిద్ధాంతాన్ని కాదని సూర్యకేంద్ర సిద్ధాంతమే వాస్తమని ఎదురొడ్డి ప్రాణత్యాగం చేసిన బ్రూనోగురించి చెప్పాలి. రాహువు, కేతువు గ్రహాలు కాదని, అభూత కల్పనలు అని, వందల సంవత్సరాలుగా గ్రహంగా పరిగణించబడిన ప్లూటో గ్రహలక్షణాలు లేవని, నవగ్రహాలు లేవు ఎనిమిది గ్రహాలే వున్నాయని చెప్పడంతోపాటు రాహువు కేతువు చుట్టూ అల్లిన అభూత కల్పనల డొల్లని విద్యార్థులకు వివరించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది.

కాకి అరిస్తే చుట్టాలొస్తారని, తలలు గుద్దుకొంటే కొమ్ములొస్తాయని, కాళ్ళు తొక్కితే అమ్మ కాళ్ళు వాస్తాయని ఇంకా ఇలాంటివి ఎన్నో అపనమ్మకాలను చీల్చిచెండాడి మూఢనమ్మకాలను వదిలించాల్సిన కర్తవ్యం ఉపాధ్యాయులది.

ఖగోళంలో జరిగే అద్భుతాలను నమ్మకాలను ఆపాదించి గ్రహణాల సమయంలో చంద్రుడు, సూర్యుడు విషాన్ని వెద జల్లుతారని, భూమి మీదవున్న మనుషులు బయట తిరగరాదని, గ్రహణం సమయంలో ఏది తిన్నా విషంగా మారుతుందని, గర్భందాల్చిన వారు గ్రహణం చూడకూడదని తప్పుడు భావనలు ప్రచారంలోవుంటే వాస్తవాలను విద్యార్థులకు చెప్పి గ్రహణాల సమయం లోనే ఖగోళ రహస్యాలను ఎందరో శాస్త్రవేత్తలు కను గొనడానికి కృషి చేసారని చెప్పాలికదా? సూర్యుడు, భూమి, చంద్రుడు ఒకే సరళరేఖ మీదకు వచ్చినప్పుడు నీడవల్ల ఏర్పడే దానికి గ్రహణం అంటారని, దీనికి ప్రత్యేకత ఏమీ లేదని చెప్పాలి.

కులం పేరుతో మనుషుల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేసే వ్యవస్థ భారత దేశంలోనే వున్నదని మరేదేశంలో ఈ కులవ్యవస్థ లేదని, ఇది స్వర్ణయుగంగా పిలవబడే గుప్తులకాలంలో ఏర్పడిందని, వృత్తులు ఘనీభవించి కులాలుగా రూపాంతరం చెందాయని, 5వేలపెద్ద కులాలు 56వేల ఉపకులాలు భారత దేశంలో ఏర్పడడానికి శ్రమ చేయకుండా యాజమాన్యపు హక్కును బలవంతంగా ఆపాదించు కొన్న ఒకానొక సోమరివర్గం ఈ దుర్మార్గపు కులవ్యవస్థను తీసుకు వచ్చిందనే కఠినవాస్తవాన్ని సందర్భోచితంగా చెప్పడంద్వారా కులప్రస్తావనలేని మరో ప్రపంచ సాధనవైపు, వాస్తవంవైపు విద్యార్థులకు చెప్పాలి.

ప్రకృతి, మనిషి, వేరుకాదని, ప్రకృతి అంతర్భాగంలో నుంచి మనిషి అనే జీవి ఉద్భవించిందని, నిటారుగ నిలబడడానికి మనిషి అనే జీవి ప్రకృతితో ఘర్షణ పడిందని, ఆ ఘర్షణ నుండి ఏర్పడిందనే వాస్తవాన్ని విద్యార్థులకు చెప్పాలి. డార్విన్ సిద్ధాంతం తప్పని చెప్పడం, విషబీజాలు నాటడం చాలా తేలిక. ఇలాంటి అశాస్త్రీయ భావ జాలాన్ని ప్రచారం చేసేవారిని గుర్తించి ఎందుకు ప్రజలకు వాస్తవాలు చేరనీయకుండా చేస్తున్నారో, ఎవరి ప్రయోజనం కోసం ఇలా మాట్లాడుతున్నారో లోతుగా విశ్లేషణ చేసి, శాస్త్రీయంగా నిరూపించ బడిన డార్విన్ సిద్ధాంతాన్ని విద్యార్థులకు మరింత చేరువుగా

తీసుకుపోవాలి. నిటారుగా నిలబడిన వారిని మనిషి అన్నామా? మనిషే నిటారుగా నిలబడినాడా?

"చరిత్రని తిరగరాస్తాం" గత చరిత్ర అంతా తప్పుల తడక ఆర్యులు అంటే పెద్దవారని, ఆర్యులు ఇక్కడివారేనని చెబుతూ గత చరిత్రకారులు పరిశోధనచేసి వ్రాసిన శాస్త్రీయ ఆధారాలను తోచిపుచ్చుతూ ఇది మా నమ్మకం, మా మనోభావాలను కించ పరుస్తున్నారు అని విపరీత గ్లోబల్ ప్రచారం చేస్తున్నారు. మధ్య ఆసియా ప్రాంతంనుండి బయలుదేరిన ఒక గుంపు కొన్నివందల సంవత్సరాలు ప్రయాణంచేసి క్రీ॥పూ॥ 1500 భారతదేశంలోకి ప్రవేశించారని, వీరు పశువులను మేపుకుంటూ, ప్రకృతిని ఆరాదిస్తూ పాడుకున్న పాటలను తరువాత కాలంలో గ్రంధస్థం చేసారని శాస్త్రీయ ఆదారాలతో చరిత్రకారులు నిరూపించారు. ఈ వాస్తవాలను విద్యార్థులకు చెప్పడంద్వారా చరిత్ర నమ్మకాల మీద, మనోభావాల మీద ఆధారపడదని, శాస్త్రీయ ఆధారాలకు అనుగుణంగా వుంటుందనే సత్యం తెలుస్తుంది.

బ్రిటీష్‌వారు భారతదేశానికి రాకపోయివుంటే రైలుమార్గం, రోడ్డుమార్గం, చదువుకోవడం లాంటి సౌకర్యాలు భారతీయులకు వుండేవికాదని కొద్దిమంది ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నారు. ఇది పాక్షికవాస్తవం బ్రిటీష్‌వారు భారతదేశ సంపదను వేగంగా తరలించడానికి రూపంలో భారతీయులుగా వున్నా ఆలోచనల్లో బ్రిటీష్ వారిగా వుండేటట్లు తయారుచేయడం, వారి దోపిడికి ప్రతి ఘటన లేకుండా చేసుకోవడం లక్ష్యంగా పనిచేసారనే వాస్తవాన్ని విద్యార్థులకు చెప్పాలి. విభజించు - పరిపాలించు అనే దుర్నీతిని అమలు చేసింది బ్రిటీష్‌వారు.

ఒకే భాష, ఒకే మతం అనే నినాదం నేడు ప్రచారంలోకి తెచ్చి వీరు భారతీయులుకాదు, మేమే భారతీయులం అని చెప్పి విషబీజాలను భారతీయ సమాజంలో నాటే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరు పరాయివారు? ఎలా నిర్థారించారు? ఎవరు నిర్ధారిస్తు న్నారు? స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఉద్యమంలో పాల్గొనని దేశ భక్తులు, అక్కడక్కడా పాల్గొన్నా కీలక సమయాల్లో బ్రిటీష్ వారికి లొంగిపోయిన వారు ఈ ప్రచారాన్ని చేస్తున్నారు. భిన్నత్వంలో ఏకత్వంవున్న గొప్పదేశం భారతదేశం. దండయాత్రల పేరుతో విదేశీయులు ఎంతమంది భారతదేశాన్ని పరిపాలించినా అందరూ భారతీయులలో విలీనం అయిపోయారు ((బిటీష్‌వారు తప్ప) ఎంతగా అంటే 56వేలు కులాలు, 6 మతాలు, 28 జాతులు వందలాది ప్రాంతాలు, వేరువేరు ఆహారపు అలవాట్లు, ఆచార వ్యవహారాలు వున్న ''మేం భారతీయులం-మేమంతా బంధువులం" అన్నంతగా ఇప్పుడు ఈ ఐక్యతను వీడదీయటంలో ఎవరి ప్రయోజనం వుందో, విద్యార్థులకు నిజం చెప్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద వుంది.

72 సం॥ల స్వాతంత్ర్య భారతావనిలో మనిషిని మనిషిగా చూడని అంటరానితనం ఇంకా కొనసాగుతుంది. అందరికీ అన్నం పెట్టే రైతు ఆత్మహత్య చేసుకొంటున్నాడు. చదువుకు తగ్గ కొలువు లేక విదేశాలలో కూలి వెతుక్కుంటూ వలస పోతున్నారు. ఇక్కడే జీవనం చేసేవారు రోజువారీ కూలి దొరక్క పస్తులతో బ్రతుకుని నెట్టు కొస్తున్నారు. మహిళలు రోజు లైంగిక వేధింపులకు గురి అవుతున్నారు. చట్టాలు ఎన్నివున్నా కలవారి చుట్టాలుగా మారాయి. ప్రజల సేవకులం అని అధికారంలోకి వచ్చి కార్పొరేట్ అనే ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. 76% సంపద 1%మంది కార్పొరేట్‌ల చేతుల్లో వుంది. పేదలకు ఇచ్చే సబ్సిడీ భారం అని చెప్పి కార్పొరేట్‌లకు లక్షలకోట్లు సబ్సిడీ ఇచ్చేస్తున్నారు.

రాజ్యాంగంలో రాసుకొన్న "సమసమాజం" పిచోళ్ళు వల్లించే పదంగా మార్చేసారు. శ్రమకు తగ్గ ఫలితం, సమాన పనికి సమాన వేతనం, కార్మికుల హక్కులను కాపాడటం, సమిష్టిగానే శ్రమద్వారానే వస్తువులు ఉత్పత్తి అవుతాయి, వస్తువు యొక్క విలువ ఆ వస్తువు తయారవ్వడానికి పట్టిన మానవశ్రమ కాలం మీద ఆధారపడి వుంటుంది అనే శాస్త్రీయ సిద్ధాంతాన్ని నేటి యువతరానికి తెలియనీయకుండా పాలకవర్గాలు జాగ్రత్త పడుతున్నాయి. సెల్‌ఫోన్, వాట్సాప్, ఫేస్‌బుక్, మీడియా మొత్తం వ్యక్తిత్వ వికాసం, వ్యక్తివాదం వైపు యువతను మళ్లించడంలో విజయం సాధించాయి. నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పే ఉపాధ్యాయులం ఈ వాస్తవాలను విద్యార్థులకు చెప్పాల్సిన బాధ్యత వుంది. కొద్ది కటువుగా అనిపించినా కొద్దిమంది ఉపాధ్యాయులు పాలకుల ప్రయోజనం చేకూర్చే భావజాలాన్నే ప్రచారం చేస్తూ నిజాలను చెప్పే ధైర్యం, చొరవ చూపలేకపోతున్నారు.

వాస్తవాలను అధ్యయనంచేద్దాం, లక్షలాది విద్యార్థులకు చెప్పగలిగే స్థానంలో మనం వున్నాం. చెప్పే ప్రతి అంశంలో నిజాలను చెబుదాం. ఎవరి నమ్మకాలు వారివి, ఎవరి ఆచారాలు వారివి, ఎవరి మనోభావాలు వారివి - ఇవన్నీ వ్యక్తిగతంగా ఇంటిస్థాయికే పరిమితం చేసేటట్లు విద్యార్థులకు చెబుదాం. జన జీవనంలో సమిష్టితత్వాన్ని అలవర్చుకోవాలని, ప్రస్తుతం మనం అనుభవిస్తున్న ప్రతి వస్తువూ సమిష్టిగానే తయారయ్యింది అనే వాస్తవాన్ని చెబుదాం.

**సెప్టెంబరు 5 ఉపాధ్యాయ దినోత్సవం విగ్రహాలకు పూల దండలు, ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం, ఉపాధ్యా యులు సమాజంలో ఉన్నతస్థానం పొందిన వారు అనే పొగడ్తలు. సహజంగానే ఉపాధ్యాయులం అల్ప సంతోషులం. ఉత్తమ పౌరులను తయారుచేయడం మాత్రమే మన లక్ష్యం కాకూడదు. ఉత్తమ సమాజాన్ని నిర్మించే నిజాన్ని నిర్భయంగా మాట్లాడే పౌరులను తయారుచేయడం కూడా మన లక్ష్యం కావాలి. ఉపాధ్యాయులం సామాజిక కార్యకర్తలను తయారు చేయాలంటే ముందుగా ఉపా ధ్యాయులు సామాజిక కార్యకర్తలుగా తయారు కావాలి.**

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండ టం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# టీచర్ల యాప్ యాతనలు...

అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారింది. పాఠశాలల్లో బోధనలో మునిగితేలాల్సిన ఉపాధ్యాయలోకం తరగతి గదుల్లో యాప్‌లతో కుస్తీ పడుతున్నారు. నాన్ టీచింగ్ ఉద్యోగులు చేయాల్సిన పనులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులే చేయాల్సి వస్తుంది. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులకు సకాలంలో పాఠాలు చెప్పలేక పోతున్నారు. ఉపాధ్యాయులపై సవాలక్ష విధుల భారాన్ని మోపి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాప్రమాణాలు ఉండాలంటే ఎలా సాధ్యపడుతుందని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

ఉపాధ్యాయలను బోధనేతర పనులకు వాడుకోరాదని విద్యాహక్కు చట్టం నిర్దేశించినా సమాచార సంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే క్రమంలో విద్యాశాఖ ఉపాధ్యాయులపై అత్యంత భారాన్ని ఉంచుతుంది. పైగా హడావిడి నిర్ణయాలు, ఆదేశాలు ఫలితంగా ఉపాధ్యాయలోకం ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ప్రభుత్వం నిర్దేశించే బోధనేతర కార్యక్రమాలు అమలుకు సంబంధించి రోజుకో యాప్ రూపొందించి..సమాచారాన్ని ఆప్‌లోడ్ చేయమనడం పరిపాటి. అది పాఠ్యపుస్తకాల సరఫరా కావచ్చు... విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ ...మొక్కలు నాటే కార్యక్రమం కావచ్చు. ప్రతిపనికి ఫోటో తీయడం, దాన్ని నిర్దేశిత యాప్‌కు అనుసంధానించడం, విద్యాశాఖ సి.ఎస్.సి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయమనడం సర్వ సాధారణంగా మారింది. విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రతిరోజూ ఏదో ఒక సమాచారం యాప్‌ద్వారా పంపాలని ఆదేశిస్తున్నారు. ఈ ఆదేశాలు ఆమలు చేయకుంటే ఎక్కడ ఇబ్బంది పడాల్సివస్తుందో అనే భయంతో తరగతి గదులు వదిలి నెట్ సిగ్నళ్ళకోసం ఉపాధ్యాయలు పరుగులు తీస్తున్నారు. ఈ అప్‌లోడ్ తంతుతోనే ఉపాధ్యాయులకు ఏడాదిలో సగం రోజులు సరిపోతుండగా, పిల్లలకు పాఠాలు పూర్తిస్థాయిలో బోధించలేని పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్న భోజన పధకాన్ని సంబంధించి రోజూ విద్యార్థుల వివరాలు అప్‌లోడ్ చేయాలి. మరుగుదొడ్ల నిర్వహణకు సంబంధించి రోజూ ఫోటో తీసి పంపించాల్సిందే. వీటితోపాటు జాతీయ, అంతర్జాతీయ దినోత్సవాల నిర్వహణ, ఇతరకార్యక్రమాల అమలు సమాచారాన్ని ఎప్పటికప్పుడు అమలు చేయాల్సిందే.



S.P. మనోహర్ కుమార్
అధ్యక్షులు, కృష్ణా జిల్లా

**పెరిగిన భారం:** బోధనకే పరిమితం కావల్సిన ఉపాధ్యాయులు పలురకాల సమాచారం పై దృష్టి సారించాల్సివస్తోంది. మధ్యాహ్న భోజనం అమలు పై ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల్లోపు అధికారుకులకు సదరు యాప్ ద్వారా సమాచారం పంపించాలి. విద్యార్థుల ఆధార్‌నెంబర్లను చైల్డ్ ఇన్‌ఫో ద్వారా నమోదుచేసి పంపించాలి. అన్ని తరగతుల విద్యార్థుల ఫార్మేటివ్ మరియు సమ్మేటివ్ పరీక్షల ఫలితాల మార్కుల యాప్‌లో నమోదు చేయాలి. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, గ్రీన్‌కోర్ కమిటీల వివరాలు, వనం- మనం వివరాలు మొక్కల జియోట్యాగింగ్‌లు అటవీశాఖ యాప్‌ద్వారా, పాఠ్యపుస్తకాల పంపిణీ వివరాలు విద్యార్థుల యాప్ మరియు ఉపాధ్యాయుల యాప్ ద్వారా ప్రతి విద్యార్థి ఫోటో తీసి ఆధార్ నెంబరుతో సహా యాప్‌లో అప్‌లోడ్ చేయాలి, యూనిఫాం అందించే ప్రతిసారి విద్యార్థి బయోమెట్రిక్ తీసుకోని ఫోటో అప్‌లోడ్ చేయాలి. బాలికల సైకిళ్ళపంపిణీని బడికొస్తా యాప్‌ద్వారా,పాఠశాల పరిశుభ్రతను స్వచ్ఛతా యాప్, స్వచ్ఛవిద్యాలయ్ యాప్ ద్వారా, ఉపాధ్యాయుల సెలవు దరఖాస్తు చేయాలంటే ఎపిటెల్స్ యాప్ ద్వారా, ఉపాధ్యాయుల హాజరు **'ఈ-హాజరు'** యాప్ ద్వారా.. ఇలా ఒకటేమిటి ఎన్నో అంశాలు యాప్‌ల ద్వారా పంపించాల్సి రావడంతో రోజురోజుకూ పనిభారం పెరిగి బోధన గాలి కొదిలేయాల్సిన పరిస్థితిని తెస్తుందీ ప్రభుత్వం.

వేసవి సెలవుల్లోనే విద్యాశాఖ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాల్సి ఉన్నా ఆ దిశగా విద్యాశాఖ వ్యవహరించలేదని తెలుస్తుంది. ఉదాహరణకు పాఠ్యపుస్తకాల ముద్రణకు అవసరమైన చర్యలు తగినంత ముందుగా తీసుకోకపోవడం. పాఠశాలలు తెరిచి మూడు నెలల అయినా నేటికి పూర్తిస్థాయిలో ఉచిత పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు అందనేలేదు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ సిగ్నల్స్ అందుబాటులోకి రాక ఉపాధ్యాయులు మండల కేంద్రాలకు తరచుగా వెళ్ళాల్సి వస్తుంది. దీంతో ఎంతో విలువైన సమయం వృధా కావడంతో పాటు సకాలంలో సిలబస్ పూర్తికావడంలేదు. స్మార్ట్‌ఫోన్లను ఉపయోగించడం రాని ఉపాధ్యాయలు నెట్‌సెంటర్లకు వెళ్లి సొంత డబ్బులతో అప్‌లోడ్ చేయాల్సి వస్తుంది.

ఈ ప్రభావం బోధనపై పడుతుందన్న అభిప్రాయంతో ఉపాధ్యాయులలో ఇసుమంతయినా భేదాభిప్రాయం లేదు. పాఠశాలలో బోధన, బోధనేతర కార్యకలాపాలపై స్పష్టత ఇచ్చి ఉపాధ్యాయుల్లో అవగాహన కల్పించేందుకు ముందస్తు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉన్నా ఆచరణశూన్యంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 'యూజర్ మాన్యువల్'ను విడుదలచేసి చేతులు దులుపుకుంటున్నారు. 'ఐ.టి' ఫలితాలు రాబట్టుకోవడాన్ని స్వాగతించాల్సిన పరిణామం అయినా అందుకు అనుసరిస్తున్న పద్ధతులు మాత్రం విమర్శల పాలవుతున్నాయి. ఉపాధ్యాయలోకం ప్రభుత్వ విధానాలను గర్హిస్తున్నది.

(6వ పేజీ తరువాయి )

5. కమ్యుటేషన్ పీరియడ్‌ను 15 సం॥ల నుండి 12 సం॥లకు కుదించాలి.
6. 70 సం॥లు వయస్సు దాటిన వారికి 20% నుండి 100 సం॥లు వయస్సు కలిగిన వారికి 100% అదనపు పెన్షన్ చెల్లించాలి.
7. వాలంటరీ రిటైర్మెంట్‌కు సర్వీసును 20 సం॥ల నుండి 15 సం॥లకు కుదించాలి. కొద్దిపాటి జబ్బులతో బాధపడుతూ దీర్ఘకాలిక వైద్యం చేయించుకుంటున్న వారికి కూడా వాలంటరీ రిటైర్మెంట్ పొందే అవకాశం కల్పించాలి.
8. అవుట్ పేషెంట్ ట్రీట్‌మెంట్‌ను కూడా హెల్త్‌కార్డులపై పెన్షనర్లకు అనుమతించాలి. ప్రతీ 6 నెలలకొకసారి మందులకు అయ్యే ఖర్చును చెల్లించాలి. ఇతర రాష్ట్రాలలో అత్యవసర పరిస్థితుల్లో వైద్యం చేయించుకుంటే మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు అనుమతించాలి.
9. పెన్షనర్లకు మూల పెన్షన్‌లో 8% లేదా 1000/–లలో ఎక్కువయిన దానిని మెడికల్ అలవెన్సుగా చెల్లించాలి.
10. మరణించిన పెన్షనర్, ఫ్యామిలీ పెన్షనర్ అంత్యక్రియకు ఒక నెల పెన్షన్ (లేదా) రూ.30,000/–లలో ఎక్కువ అయిన దానిని చెల్లించాలి.
11. కనీస పెన్షన్ రూ.13,000/–లుగా నిర్ణయించాలి. దానిపై డిఆర్ చెల్లించాలి.

**ఫైనాన్షియల్ అసిస్టెన్స్ :**

మాస్టర్ స్కేలులో కనీస వేతనంగా నిర్ణయించిన దానిని డిఆర్ తోబాటు ఫైనాన్షియల్ అసిస్టెన్సుగా చెల్లించాలి. పే, డిఏల మొత్తానికి 25రెట్లు డెత్ గ్రాట్యుటీగా చెల్లించాలి.

**అడ్వాన్సులు :**

ఉద్యోగులకు అనేక రకాల అడ్వాన్సులు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ కేటాయిస్తున్న బడ్జెట్ వల్ల సెక్రటేరియేట్ (లేదా) ప్రధాన కార్యాలయాల్లో పనిచేసే కొద్దిమందికి మాత్రమే అడ్వాన్సులు మంజూరవుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం కనీసం 50 కోట్ల రూపాయలతో రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటుచేసి ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ ఉపయోగపడేలా ఈ క్రింది విధంగా అడ్వాన్సులు మంజూరు చేయాలి.

| | | |
|---|---|---|
| 1. ఇల్లు కట్టుకొనుటకు / కట్టినది కొనుగోలు చేయుటకు | – | రూ. 15 నుండి 35 లక్షలు |
| 2. కారు కొనుగోలుకు | – | రూ. 10 లక్షలు |
| 3. మోటారుసైకిలు కొనుగోలుకు | – | రూ. 1.50 లక్షలు |
| 4. మోపెడ్ కొనుగోలుకు | – | రూ. 55,000 |
| 5. సైకిలు కొనుగోలుకు | – | రూ. 7,500 |
| 6. వివాహమునకు | – | రూ. 3 లక్షలు |
| 7. కంప్యూటర్ కొనుగోలు | – | రూ. 1 లక్ష |
| 8. ఎడ్యుకేషనల్ అడ్వాన్సు | – | రూ. 2 లక్షలు |

**పండుగ అడ్వాన్సు :**

| | | |
|---|---|---|
| క్లాస్ – IV ఉద్యోగులు | – | రూ. 15,000 |
| నాన్ గెజిటెడ్ ఉద్యోగులు | – | రూ. 25,000 |
| గెజిటెడ్ ఉద్యోగులు | – | రూ. 30,000 |

(స్కేళ్ళతో నిమిత్తం లేకుండా చెల్లించాలి)

**ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ :**

| | Upto 10th Class | Upto 12th Class |
|---|---|---|
| Tuition Fee | ₹ 3000/- | Full Reimbursement or ₹ 10000/- whichever is less |
| Cost of Books/Stationary | ₹ 1000/- | ₹ 2000/- |
| Uniform | ₹ 750/- per year | ₹ 1500/- per year |

**సెలవు నిబంధనలు :**

1. మహిళా ఉద్యోగులు / ఉపాధ్యాయులకు చైల్డ్‌కేర్ లీవు 60 రోజుల నుండి 2 సం॥లకు పెంపుదల చేయాలి. ఈ సౌకర్యాన్ని దత్తత తీసుకున్న పిల్లలకు, సరోగసీ విధానం ద్వారా బిడ్డలను పొందిన వారికి వర్తింపజేయాలి.
2. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వలెనే మహిళా ఉద్యోగులకు / ఉపాధ్యాయినులకు డెలివరీ కాలంకు 6 వారాల ముందు కాలం నుండే ప్రసూతి సెలవు వినియోగించుకునేందుకు అనుమతించాలి. ప్రసూతి సెలవు సరోగసీ విధానం ద్వారా బిడ్డలను పొందినవారికి బిడ్డ సంరక్షణార్ధం అనుమతించాలి. అట్లే పుట్టిన నాటి నుండి 1 సం॥లోపు వయస్సు కలిగిన బిడ్డలను చట్ట బద్ధంగా దత్తత తీసుకున్న వారికి కూడా అనుమతించాలి.
3. పితృత్వ సెలవును దత్తత / సరోగసీ ద్వారా బిడ్డలను పొందిన పురుష ఉద్యోగులు / ఉపాధ్యాయులకు కూడా 6 నెలలలోపు వినియోగించుకునేందుకు అనుమతించాలి.
4. సంవత్సరంలో 300 రోజులు పనిచేయుచున్న ఉద్యోగులకు 30 రోజుల సంపాదిత సెలవు మంజూరు చేస్తుండగా, వేసవి సెలవులు వినియోగించుకుంటున్నారన్న నెపంతో 220 రోజులు పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 6 రోజులు మాత్రమే నమోదు చేస్తున్నారు. ఇది తీవ్ర అసంబద్ధం. కాబట్టి ఉపా ధ్యాయులకు ప్రతీ సంవత్సరం కనీసం 20 రోజులు సంపాదిత సెలవు నమోదు చేయాలి.
5. ఉద్యోగులకు సర్వీసుకాలంలో కమ్యూటెడ్ సెలవును 240 రోజుల నుండి 300 రోజుల వరకు వినియోగించుకునేందుకు అనుమతించాలి. అట్లే ఎటువంటి వైద్య ధృవపత్రం లేకుండా అర్ధజీతపు సెలవును 180 రోజులు కమ్యూటెడ్ లీవుగా వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలి.
6. హిస్టోరెక్టమీ ఆపరేషన్‌కు జీతముతో కూడిన సెలవును 45 రోజుల నుండి 60 రోజులకు పెంపుదలచేయాలి.
7. సంపాదిత సెలవుతో నిమిత్తం లేకుండా 300 రోజుల అర్ధ జీతపు సెలవును నగదుగా మార్చుకునేందుకు అనుమతించాలి.
8. వికలాంగులైన ఉద్యోగులకు వారి పరికరాలు బాగు చేయించుకునే నిమిత్తం 7 రోజుల ప్రత్యేక సెలవు మంజూరు చేయాలి.

**మిత్రులారా!**

వివిధ కేడర్లు, ప్రాంతాల నుండి వచ్చిన సూచనల మేరకు 7వ కేంద్ర వేతన సంఘం, 10వ పే రివిజన్ కమీషన్ సిఫార్సులు దృష్టిలోయుంచుకొని ప్రతిపాదనలు తయారుచేసి మన సంఘం తరపున ప్రతిపాదించి సమర్పించడం జరిగింది. పిఆర్‌సితో సంబంధం లేని వాటిని ప్రభుత్వానికి నేరుగా ప్రతిపాదించి పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుంది. గత పిఆర్‌సిల అమలులో జరిగిన తీవ్ర జాప్యంవల్ల ఉద్యోగులు లక్షలాది రూపాయల అరియర్లు నష్టపోవాల్సి వచ్చింది. కనుక రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి నివేదికను డిసెంబర్ నెలాఖరి నాటికే రప్పించి అమలు చేయాలి. అంతవరకు ఉద్యోగులకు 34% ఇంటరియమ్ రిలీఫ్ ప్రకటించాలని యుటియఫ్ డిమాండ్ చేస్తుంది.

# ప్రజా విశ్వాసం పొందని అరాచక ఆర్థిక విధానాలు స్పష్టం చేసిన RBI సర్వే



**కె.నాగమల్లేశ్వరరావు**
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

అమెరికా, చైనా దేశాల ఆర్థిక వ్యవస్థల తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ అతి పెద్దదిగా చెప్పబడుతుంది. ఇది వాస్తవం కూడా. భవిష్యత్తు భారత దేశానిదే. ప్రపంచంలో అత్యధిక శాతం యువతను కలిగి ఉండడం దానికి ఒక ప్రధాన కారణం. అందువల్ల రాబోయే సంవత్సరాలలో అమెరికా, చైనాలను కూడా అధిగమించి భారత్ రికార్డు సృష్టించబోతుంది అని మీడియాలో వార్తలు చూసిన ప్రతిసారీ సగటు భారతీయుడు ఉప్పొంగటం కూడా మనం చూడవచ్చు.

ఇక వాస్తవంలోకి వెళితే భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) 2018 మే నెలలో "వినియోగదారుల విశ్వాస సర్వే" (CCS) పేరిట ఒక అధ్యయనం చేసింది. దాని ఫలితాలు ఆగస్టు 1, 2018న విడుదల చేయబడ్డాయి. వాటిని చూస్తే గడిచిన నాలుగు సం॥ కాలంలో, రాబోయే సం॥ కాలంలో వివిధ అంశాలపై ప్రజావిశ్వాసం పూర్తిగా దిగజారినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. గౌరవ ప్రధాన మంత్రి, ఇతర ప్రభుత్వ అధినేతల మాటల్లోని డొల్లతనాన్ని స్పష్టంగా చెబుతున్నాయి. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతే అప్పటి భారత ప్రధాని భారత్‌కు అటువంటి పరిస్థితి ఎప్పటికీ రాదు, ఎందుకంటే భారత ఆర్థిక మూలాలు చాలా బలంగా ఉన్నాయి. ప్రభుత్వరంగం బలంగా ఉందన్నారు. మాటలు బాగా చెప్పిన మన్మోహన్ సింగ్ అనుసరించిన విధానాలన్నీ ప్రభుత్వ వ్యవస్థను నిర్వీర్యం చేసేవే. తర్వాత వచ్చిన ఎన్‌డిఏ ప్రభుత్వం తెగబడి భారత మూలాలను దుంపనాశనం చేసే పని చేశారు. పెద్దనోట్ల రద్దు, ప్రణాళికా సంఘం రద్దు, జిఎస్‌టి, యుజిసి రద్దు లాంటివన్నీ కలిసి మొత్తం భారత ఆర్థిక వ్యవస్థనే రద్దుచేసే స్థితికి చేరుకున్నాయి. ఎగుమతులు దారుణంగా పడిపోయి, దిగుమతులు భారం పెరిగి పోయి, విదేశీ నిల్వలు క్రమంగా తగ్గిపోతూ, చమురు ధరలు ఆకాశాన్నంటుతూ, రూపాయిని దివాలాతీయించాయి. ద్రవ్యోల్బణం లెక్కలు ఎవ్వరికీ అర్థంకాకుండా ఉన్నాయి.

ఇలాంటి గొప్పగా చెప్పుకునే నేపథ్యం కలిగిన ప్రస్తుత పరిస్థితుల్లో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలో 6 ప్రముఖ మెట్రోపాలిటిన్ నగరాల్లో "వినియోగ విశ్వసనీయ సర్వే"ను నిర్వహించింది. న్యూఢిల్లీ, బెంగళూరు, ముంబాయి, హైదరాబాద్, కోల్‌కత్తా, చెన్నై వాటిలో ఉన్నాయి. ఈ ఆరు నగరాలు భారత ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటివి. ఇక్కడి ప్రజా నాడినిబట్టి మొత్తం దేశాన్ని అంచనా వేయ వచ్చు. ఎందుకంటే మొత్తం ఉత్పత్తి, వ్యాపార, ఉద్యోగ అవకాశాలకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి ఇవే కేంద్రాలుగా ఉన్నాయి. అక్కడ వివిధ అంశాలపై ప్రజా విశ్వాసాన్ని పట్టిక రూపంలో...

**పట్టిక-1**

**ఒక సంవత్సర కాలపు పరిస్థితి పోలిక**

| ప్రధాన అంశాలు | సం॥ క్రితం డిసెంబర్-2017 | ప్రస్తుతం మార్చి 2018 | మార్పు |
|---|---|---|---|
| ఆర్థిక స్థితి | -0.6 | -8.2 | ↓ |
| ఆదాయం | 1.1 | -1.6 | ↓ |
| వ్యయం | 82.1 | 81.7 | ↓ |
| ఉపాధి | -11.0 | -13.3 | ↓ |
| ధరల స్థాయి | -86.9 | -83.1 | ↑ |
| వినియోగదారుల విశ్వాస సూచి | 96.9 | 95.1 | ↓ |

**(ఆధారం : ఆర్‌బిఐ)**

పై పట్టిక ఆధారంగా వినియోగదారుల విశ్వాసం 2017 డిసెంబర్ నుంచి తగ్గుతూ వస్తున్న విషయాన్ని ఆర్‌బిఐ సర్వే స్పష్టం చేస్తుంది. ఉద్యోగ కల్పనలాంటి మరిన్ని రంగాల్లో ఈ నిరాశజనక మైన పరిస్థితిని చూడవచ్చు. ఆర్‌బిఐ వినియోగదారుల విశ్వాస పరీక్ష సర్వే రెండు భాగాలుగా ఉంటుంది. 1) ప్రస్తుత పరిస్థితుల సూచీ (2) భవిష్యత్తు అంచనాల సూచీ.

**దిగజారిన అంచనాలు :**

ఆర్థిక వ్యవస్థ మీద ప్రజా విశ్వాసం, అంచనాలు దారుణంగా పడిపోయాయి.

**పట్టిక-2**

**సాధారణ ఆర్థిక పరిస్థితిపై అవగాహన – అంచనా (శాతంలో స్పందన)**

| సర్వే కాలం | ప్రస్తుత స్థితి | | | | ఒక సం॥ తరువాత అంచనా | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | వృద్ధి చెందింది | అలాగే ఉంది | దిగ జారింది | వికర స్థితి | అభివృద్ధి చెంద తుంది | అలాగే వుంటుంది | మరింత దిగజారు తుంది | నికర స్థితి |
| జూన్-2014 | 25.5 | 34.6 | 39.9 | -14.4 | 56.7 | 25.6 | 17.6 | 39.1 |
| మే-2018 | 31.9 | 20.1 | 48.0 | -16.1 | 49.5 | 22.7 | 27.8 | 21.7 |

**(ఆధారం : ఆర్‌బిఐ)**

ఆర్థిక వ్యవస్థ చాలావేగంగా పడిపోతుంది అని 27.8%మంది అంచనా వేస్తున్నారు.

## పట్టిక-3

### దిగజారిన ఉపాధి పరిస్థితి

| కాలం | ప్రస్తుత స్థితి | | | | ఒక సం॥ తరువాత అంచనా | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | అవృద్ధి చెందింది | అలాగే ఉంది | దిగ జారింది | వికర స్థితి | అభివృద్ధి చెందు తుంది | అలాగే వుంటుంది | మరింత దిగజారు తుంది | నికర స్పందన |
| జూన్-2014 | 30.8 | 39.0 | 30.2 | 0.6 | 65.1 | 24.8 | 10.1 | 54.9 |
| మే-2018 | 31.5 | 24.4 | 44.1 | -12.6 | 49.5 | 25.5 | 25.0 | 24.5 |

(ఆధారం : ఆర్‌బిఐ)

మన్‌కిబాత్‌లతో అచ్చేదిన్ తెస్తామంటూ, వ్యాపారం చేయడం మరింత సులభతరం చేస్తూ, వ్యాపారులకు స్వర్గధామంగా మారిన ఇండియాలో వాగ్దానంచేసిన సంవత్సరమునకు 2 కోట్ల ఉద్యోగాలు, స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లడబ్బు ద్వారా వచ్చిన డబ్బును ప్రతి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్న హామీలు ఒక్కటికూడా నెరవేరలేదు, భవిష్యత్తులో కూడా నెరవేరే అవకాశమేలేదని "వినియోగదారుల విశ్వాస సర్వే" ద్వారా ప్రజలు కుండబద్దలు కొట్టారు.

**నిరాశాజనకమైన ఆదాయాల పెరుగుదల :** ఆదాయంలో పెరుగుదల దిగజారినట్లు వినియోగదారులు స్పష్టం చేస్తున్నారు.

## పట్టిక-4

(స్పందన శాతంలో)

### ఆదాయంలో ప్రస్తుత స్థితి మరియు భవిష్యత్తు అంచనా

| సర్వే కాలం | ప్రస్తుత స్థితి | | | | రాబోయే సం॥ కాలానికి అంచనా | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | అవృద్ధి చెందింది | అలాగే ఉంది | దిగ జారింది | వికర స్థితి | అభివృద్ధి చెందు తుంది | అలాగే వుంటుంది | మరింత దిగజారు తుంది | నికర స్థితి |
| జూన్-2014 | 39.1 | 46.7 | 14.3 | 24.8 | 63.9 | 30.8 | 5.2 | 58.1 |
| మే-2018 | 27.2 | 48.9 | 23.9 | 33 | 50.8 | 38.9 | 10.3 | 40.6 |

(ఆధారం : ఆర్‌బిఐ)

**ద్రవ్యోల్బణంపై అవగాహన :** ఇప్పటికి అధికంగా ఉన్న ద్రవ్యోల్బణం.

## పట్టిక-5

(శాతంలో)

### ధరల స్థాయి (ద్రవ్యోల్బణం)పై ప్రస్తుత స్థితి భవిష్యత్తు అంచనాలు

| సర్వే కాలం | ప్రస్తుత స్థితి | | | | రాబోయే సం॥ కాలానికి అంచనా | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | అవృద్ధి చెందింది | అలాగే ఉంది | దిగ జారింది | వికర స్థితి | అభివృద్ధి చెందు తుంది | అలాగే వుంటుంది | మరింత దిగజారు తుంది | నికర స్పందన |
| జూన్-2014 | 87.1 | 11.1 | 1.8 | -85.4 | 84.0 | 14.5 | 1.5 | -82.4 |
| మే-2018 | 79.2 | 13.5 | 7.3 | -71.9 | 78.0 | 16.5 | 5.5 | -72.5 |

అత్యధిక శాతం మంది ప్రజలు ద్రవ్యోల్బణం రాబోయే సంవత్సర కాలంలో మరింత పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. ఇవన్నీ ప్రభుత్వంపై కోల్పోయిన విశ్వాసానికి గుర్తు.

ఆర్థిక వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించే బ్యాంకులు, ఇన్సూరెన్స్ రంగం మోడీ పాలనాకాలంలో మరింత దివాలా తీయడం చూస్తు న్నాం. "దొంగలకే మంచి రోజులు" అన్నట్లు విజయ్‌మాల్యాలు, నీరవ్ మోడీల సంఖ్య పెరిగిపోతుంది. చాలా గొప్పగా చెప్పుకున్న ప్రపంచీకరణ భారతదేశాన్ని అంతే గొప్పగా దివాలా తీయించింది. ఇప్పటికైనా ఈ దివాలాకోరు నయా ఉదారవాద విధానాలు అమలు చేయడం మాని, ప్రజా సంక్షేమ విధానాలు అమలు చేయకపోతే 'భవిష్యత్తులేని భారతదేశం' తయారవుతుంది. ❂

# కేరళకు సాయం

కనీవినీ ఎరుగని రీతిలో కేరళ రాష్ట్రం వరద భీభత్సంతో వణికిపోయింది. భారీ వర్షాలతో ప్రాజెక్టులు తెగిపోయి జల వలయంలో చిక్కుకున్నవి. లక్షలాదిమంది నిరాశ్రయులైనారు. వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. ఊర్లకు ఊర్లే మునిగి పోయాయి. అత్యంత హృదయ విదారకమైన పరిస్థితిని ఎదుర్కొంటున్న కేరళ ప్రజలకు మనవంతు సహకారం అందించాలి. యుటియఫ్ ఇచ్చిన పిలుపుమేరకు ఉపాధ్యాయులు స్వచ్ఛందం స్పందించారు. కొందరు నేరుగా కేరళ సిఎం రిలీఫ్ ఫండ్‌కు వ్యక్తిగత విరాళంగా పంపారు. జిల్లా శాఖల ద్వారా రాష్ట్రానికి చేరిన వివరాలు ప్రకారం 11 జిల్లాల నుండి రూ. 17,26,613/-లు పంపడం జరిగింది. సామాజిక స్పృహతో వెంటనే స్పందించిన వారందరికి అభినందనలు.

| | | | |
|---|---|---|---|
| శ్రీకాకుళం | - | రూ. | 12,000 |
| విజయనగరం | - | రూ. | 90,000 |
| విశాఖపట్నం | - | రూ. | 89,003 |
| తూర్పుగోదావరి | - | రూ. | 5,00,000 |
| పశ్చిమగోదావరి | - | రూ. | 50,000 |
| క్రిష్ణా | - | రూ. | 1,00,000 |
| గుంటూరు | - | రూ. | 1,05,060 |
| చిత్తూరు | - | రూ. | 52,000 |
| కడప | - | రూ. | 1,35,453 |
| కర్నూలు | - | రూ. | 2,37,000 |
| అనంతపురం | - | రూ. | 31,000 |

## కవిత ఒత్తుకుంది కంటనీరు ఎత్తుకుంది ఎర్రజెండా

– మిరియాల కళాధర్, గుంటూరు

సాంప్రదాయ భావాల
గుప్పిట్లో నుంచి
చైతన్య శిఖరాల
ప్రచండ రవి కిరణమై
కొంగు నడుముకి చుట్టి
ఉపాధ్యాయ సోదరి
పోరుబాట పట్టింది
లాఠీలను ఎదిరించి
చెరశాలను వణికించి
కలెక్టరేట్ గుండెపై
అరుణ పతాకమై ఎగిరింది
ముద్దు బిడ్డ
పోరాటం చూసి
'ఉద్యమం' గర్వంతో
ఓ ఆనంద భాష్పం రాలుస్తూ
మునుముందుకు
సాగి పొమ్మని దీవిస్తూంది

# సామాజిక రుగ్మతలపై, మహిళా వ్యతిరేక విధానాలపై పోరాడండి




# నేషనల్ విమెన్ టీచర్స్ ఫోరం రాష్ట్ర సదస్సు డిమాండ్

ఆగష్టు 22న గుంటూరులో వైన్ డీలర్స్ కల్యాణ మండపంలో 250మంది మహిళా నాయకత్వం, కార్యకర్తలతో రాష్ట్ర సదస్సు జరిగింది.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. పద్మావతి ఆహ్వానం పలికిన ఈ సదస్సుకు రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి అధ్యక్షత వహించారు. సదస్సును ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ సమాజంలో నేటికీ మహిళల సామాజిక హోదాలో ఎటువంటి మార్పులు రాలేదని, రాజకీయంగా, ఆర్థికంగా పాలకుల విధానాలు మహిళ స్థానాన్ని దిగజారుస్తున్నాయని అన్నారు. విద్యారంగంలో పనిచేస్తున్న టీచర్లు సామాజిక రుగ్మతలపై పోరాడాలని పిలుపు నిచ్చారు.



సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన రిటైర్ట్ ప్రొ॥ జయశ్రీ మాట్లాడుతూ మహిళలకు అనేక చట్టాలను తెచ్చుకున్నా, రక్షణ కల్పించడంలో బలహీనతలు ఉన్నాయన్నారు. వైవాహిక సంబంధాలు, ఆస్థి హక్కుకు సంబంధించి వివరించారు. ప్రస్తుత సమాజంలో ప్రశ్నించే హక్కును హరింపచేస్తున్నారని, మతతత్వం పేరుతో విద్యా లయాలను విషవలయం చేస్తున్నారని వీటి పట్ల టీచర్లుగా ప్రశ్నిం చాలని, ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.



ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారి మాట్లాడుతూ బాలికల విద్యను బలోపేతం చేయడానికి, విద్యారంగంలో వస్తున్న సంస్కరణలను తిప్పికొట్టడానికి విమెన్ ఫోరంను చైతన్యం చేయాలన్నారు.

మరోవక్త టిఎస్ యుటియఫ్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు, విమెన్ టీచర్స్ ఫోరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిహెచ్. దుర్గాభవాని మాట్లాడుతూ అన్ని స్థాయిల్లో మహిళలను దూరంగా ఉంచుతున్నారని, ప్రస్తుత పాలకులు మరల మను వాదాన్ని తీసుకొచ్చి స్వంత ఆలోచనలు లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మార్పుకోసం సామాజిక ఉద్యమాలు నిర్మించాలన్నారు.



యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ సంఘ చైతన్యాన్ని పెంచుకుని, మహిళలంతా మంచి మార్పుకోసం ఉద్యమించాలన్నారు. సిపిఎస్ రద్దుకోసం జరిగే పోరాటాలు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగినుల సమస్యలను మన ఫోరంలో చేర్చి భవిష్యత్ పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన పాఠశాలల నుండే మార్పుకు శ్రీకారం చుట్టాలన్నారు.



యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి భవిష్యత్ కర్తవ్యాలను ప్రతిపాదించారు.

1. జిల్లాస్థాయి మహిళా సదస్సులు డిసెంబరులోగా జరపాలి.
2. శానిటరీ నాప్‌కిన్స్ కోసం బడ్జెట్‌లో కేటాయించిన బడ్జెట్‌ను వాటికోసమే ఖర్చుచేయాలని విపతిపత్రం జిల్లాల కలెక్టర్లకు ఆగస్టు 29,30 తేదీలలో ఇవ్వాలని,
3. క్రియాశీలకంగా పనిచేయాలి, సంఘ పిలుపులన్నింటిలో భాగస్వామ్యం కావాలి.
4. స్టడీసర్కిల్స్ నిర్వహించాలి. శిక్షణా తరగతులను నిర్వహించాలి.



మరో రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి విద్యారంగ సమస్యలు, 33% మహిళా రిజర్వేషన్ బిల్లు, ఆడ పిల్లలు, మహిళలపై లైంగిక వేధింపులు అరికట్టాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, సామాజిక భద్రతను కల్పించాలని, శానిటరీ నాప్‌కిన్స్‌ను ఉచితంగా సరఫరా చేయాలని తీర్మానాలను సదస్సులో ప్రతిపాదిం చారు.


ప్రతిపాదనలపై జిల్లాలవారీ చర్చలలో పాల్గొన్నారు. ధనలక్ష్మి (శ్రీకాకుళం), రాధాభవానీ (విజయనగరం), సరోజిని (తూ॥గో॥), సుభాషిణి (ప॥గో॥), లీల (కృష్ణా), ఆదిలక్ష్మి (గుంటూరు), ఉమా మహేశ్వరి (ప్రకాశం), నిర్మల (చిత్తూరు), నాగమణి (కర్నూలు), సరళ (అనంతపురం) ప్రతిపాదనలపై, భవిష్యత్ కర్తవ్యాలపై మాట్లాడారు.

అనంతరం నేషనల్ విమెన్ టీచర్స్ ఫోరం రాష్ట్ర కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షులు బి.శ్రీదేవి, ప్రధానకార్యదర్శి కె.విజయగౌరి, కోశాధికారి సిహెచ్.పద్మావతి, ఉపాధ్యక్షులు ఎం.వాగ్దేవి, వి.కనక దుర్గ, పి.లీల, సుభాషిణి, కార్యదర్శులు ధనలక్ష్మి, నాగమణి, ఉమా మహేశ్వరి, కె.మాధవి, దేవేంద్రమ్మలతోపాటు 13 జిల్లాల మహిళా సబ్ కమిటీ కన్వీనర్లను కార్యవర్గంలో కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# పోరాట యోధుడు జార్జి విక్టర్

ఉపాధ్యాయుడుగా ఆయన పాఠశాలకు వెళ్లి చదువు చెప్పడం వరకే పరిమితం కాలేదు. ఉపాధ్యాయుల సమస్యలు తనవిగా భావించి ఆయా స్థాయిల్లో అనేక బాధ్యతలు నిర్వర్తించి వాటి పరిష్కారానికి విశేషక ృషి చేశారు. యుటిఎఫ్ నేతగా సమరశీల పోరాటాల్లో పాల్గొన్నారు. మూడు దశాబ్దాలపాటు తూర్పుగోదావరి జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పనిచేసిన ఆయన 2007లో శాసనమండలి పునద్దరణ జరిగిన తరువాత తొలి ఎన్నికల్లో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారు. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రాజమహేంద్రవరం కెనాల్‌రోడ్డు నాలుగులైన్ల రోడ్డుగా మార్చాలని, గిరిజన విద్యారంగ సమస్యలపైన, ప్రజా సమస్యలపైన శాసనమండలిలో చర్చకు పెట్టారు. ఎంఎల్‌సి కోటా కింద వచ్చిన నిదులను ఉభయగోదావరి జిల్లాల్లో అనేక కార్యక్రమాలకు, ప్రధానంగా పాఠశాలల అవసరాలకు కేటాయించిన యోధుడాయన.

మాజీ ఎమ్మెల్సీ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు కచ్చా జార్జి విక్టర్ (67) ఆగస్టు 31వ తేదీ ఉదయం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని సాయి ఆసుపత్రిలో అనారోగ్యంతో మరణించారు. ఆయన భార్య లిల్లీ మార్గరేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలుగా ఇటీవలే ఉద్యోగ విరమణ చేశారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఎం.ఎ., ఎంఇడి., పూర్తి చేసిన జార్జి విక్టర్ తాను చదివిన ప్రాథమిక పాఠశాలలోనే ఉపాధ్యాయ వృత్తిలో చేరి వెదురుపాక, బిక్కవోలు, అనపర్తి, ద్వారపూడిలో ఎస్.జి.టి., స్కూల్ అసిస్టెంట్‌గా పని చేశారు.



1977లో ఉపాధ్యాయ వ ృత్తిలో చేరిన ఆయన యుటిఎఫ్ సీనియర్ నాయకులు గారా చిట్టిబాబు, ఎం.భరతుడు సహచర్యంలో, వారి మార్గ దర్శకత్వంతో 1977లోనే యుటిఎఫ్‌లో చేరారు. 1980లో వెదురుపాక సెంటరుశాఖ సెక్రటరీకి జరిగిన పోటీలో సెంటరు సెక్రటరీగా ఎన్నికయ్యారు. తదుపరి రాయవరం సమితి యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగాను, 1987లో మండలాలు ఏర్పడిన తర్వాత అనపర్తి మండలశాఖ అధ్యక్షునిగాను, 1990 నుంచి జిల్లా కార్యదర్శిగాను కొనసాగుతూ 2002 మార్చి నుంచి జిల్లా శాఖ అధ్యక్షునిగా తర్వాత ప్రధాన కార్యదర్శిగా 2007 వరకు బాధ్యతలు నిర్వహించారు. గారా చిట్టిబాబు పై కమిటీలకు వెళ్లిన సందర్భంలో సెంటరు, సమితి, జిల్లా శాఖలకు జార్జి విక్టర్ ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు.

1974 ఆగస్టు 10న ఏర్పడిన యుటిఎఫ్‌కు తూర్పుగోదావరి జిల్లా శాఖ ఉద్యమం బలమైనది. 1974లో మూడు వేల సభ్యత్వంతో ప్రారంభమైన యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లాలో పోటీ సంఘాల పోటీనెదుర్కొని నేటికి రాష్ట్ర ఉద్యమంలో 14,500 సభ్యత్వంతో మొదటిస్థానంలో ఉంది. యుటిఎఫ్ పెద్దసంఘంగా ఎదగడంలో జార్జివిక్టర్ ఎనదగిన పాత్ర పోషించారు. తూర్పుగోదావరి జిల్లాలో వి.సూర్యనారాయణరాజు నాయకత్వంలో లెక్కలేనన్ని సమరశీల పోరాటాలలో ఆయన పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర ఉద్యమంలో జరిగిన అనేక పోరాటాల్లో జార్జివిక్టర్ ప్రత్యక్షపాత్రధారిగా ఉన్నారు.



**ఐ.వెంకటేశ్వరరావు**
**యుటియఫ్ పూర్వ**
**రాష్ట్ర అధ్యక్షులు**

2000లో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరిగిన రాష్ట్ర రజతోత్సవ మహాసభలకు రూ.40 లక్షల నిధి సేకరించి, 15 వేల మందితో ఆ సభలను జయప్రదం చేయడంలో జార్జివిక్టర్ క ృషి ఎనదగినది. యుటిఎఫ్ ఉద్యమ ప్రస్థానంలో సుమారుగా మూడు దశాబ్దాలకు పైగా నాయకత్వ స్థానాల్లో ఉండిన కష్టజీవి విక్టర్. వ్యక్తిగతంగానూ యుటిఎఫ్ ఆశయం మేరకు పనిచేసిన చోటల్లా మంచి ఉపాధ్యాయునిగా ఆయనకు గుర్తింపు ఉంది. యుటిఎఫ్ ఉద్యమంలో అనేక ప్రజా సంఘాలకు తనవంతు సహకారం అందిస్తూ వచ్చారు. నేను 2002 మార్చి నుంచి 2003 వరకు రెండు దఫాలుగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా అటూ ఇటూ మారి విక్టర్‌తో పనిచేశాను. యుటిఎఫ్ సమిష్టి పనివిధానం, క్రమశిక్షణకు కట్టుబడి ఉండిన జార్జి విక్టర్ వ్యక్తిగతంగానూ ఎంతో సౌమ్యుడిగా గుర్తింపు ఉంది.

**ఎమ్మెల్సీగా...**

2007లో శాసన మండలి పునరుద్ధరణ తర్వాత తొలి ఎన్నికల్లో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుని ఎంఎల్‌సిగా పోటీచేయాలన్న యుటిఎఫ్, ఇతర ప్రజా సంఘాల విజ్ఞప్తిని మన్నించి రెండేళ్ల సర్వీసును స్వచ్ఛందంగా వదిలేశారు. ఆ పోటీలో 12,372 మెజార్టీతో విజయం సాధించి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు యుటిఎఫ్ తరపున తొలి ఎంఎల్‌సిగా ఎన్నిక కావడం గొప్ప విజయంగా చెప్పుకోవాలి. 2007లో జరిగిన ఎన్నికల్లో ఎంఎల్‌సిగా గెలిచిన ఆయన ఆనాడు యుటిఎఫ్ బలపర్చి గెలిపించిన ఏడు మందితో ఏర్పడిన పిడిఎఫ్ (ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్)కు విప్‌గా వ్యవహరించారు. చుక్కా రామయ్య, డి.రామిరెడ్డి, డాక్టర్ కె.నాగేశ్వర్, కె.ఎస్. లక్ష్మణరావు, వి.బాలసుబ్రహ్మణ్యం, ఎం.వి.ఎస్.శర్మ వంటి ఉద్యమ నేపథ్యం కలిగిన వారి సహచర్యంతో ఎంఎల్‌సిగా అనుభవం గడించారు. శాసనమండలి సభ్యునిగా ఆరేళ్ల కాలం ప్రజాసమస్యలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మండలిలో తనగళం వినిపించారు. పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు పలికారు. అనేక ప్రాతినిధ్యాల ద్వారా ఉపాధ్యాయుల, ప్రజాసమస్యలను పరిష్కరించారు. ఎంఎల్‌సిగా విద్యపై కాషాయికరణకు వ్యతిరేకంగా, జూనియర్ కాలేజీల ఎత్తివేతకు వ్యతిరేకంగా, పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలని, కాకినాడ–రాజమహేంద్రవరం కెనాల్ రోడ్ నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలని, గిరిజన విద్యారంగ సమస్యలపైన, ప్రజా సమస్యలపై, ఉపాధ్యాయుల, ఇతర ప్రజాసంఘాలకు సంబంధించిన అనేక సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించి శాసనమండలిలో చర్చకు పెట్టారు. ఎంఎల్‌సి కోటాగా వచ్చిన నిధులను తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు కేటాయించడం జరిగింది. ఈ నిధుల్లో ఎక్కువ భాగం పాఠశాలల అవసరాలకు కేటాయింపులు చేశారు. ఉపా ధ్యాయునిగా, ఉద్యమకారుడిగా, ఎంఎల్‌సిగా జార్జి విక్టర్ జీవితం చిరస్మరణీయం.

# క్విట్ సిపిఎస్ విజయవాడలో భారీ ర్యాలీ - బహిరంగ సభ

'క్విట్ సిపిఎస్' నినాదంతో ఫ్యాప్టో ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుకోసం జులై 30వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాలో 3 జాతాలు జరిగాయి. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం, అనంతపురం జిల్లా లేపాక్షి, చిత్తూరు జిల్లా కుప్పం నుండి ప్రారంభమైన జాతాలు 12 రోజులపాటు 13 జిల్లాల్లో పర్యటించాయి. బాణాసంచాలు, హారతులు, పూల జల్లులతో స్వాగతం పలికారు. అడుగడుగునా ఉపాధ్యాయుల ఆదరణతో, వందలాదిమంది వెంటరాగా బైక్ ర్యాలీలు, కాగడాల ర్యాలీలు, పట్టణ కేంద్రాల్లో ర్యాలీలు, సభలు జరిగాయి. పెద్ద సంఖ్యలో సిపిఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మహిళా ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు చేయాలి, పాత పెన్షన్ పునరుద్ధరించాలి. సిపిఎస్ రద్దు చేస్తారా? గద్దె దిగుతారా? అంటూ నినాదాలతో జాతాలు హోరెత్తాయి.



జాతాలు ముగింపు సందర్భంగా ఆగస్టు 11వ తేదీన విజయవాడలో భారీ ర్యాలీ, బహిరంగ సభ జరిగాయి.

రాష్ట్రం నలుమూలల నుండి విజయవాడ రైల్వే స్టేషన్ వద్దకు చేరుకున్న ఉపాధ్యాయులు ఫ్యాప్టో జెండాలు చేతబట్టి విజయవాడ నగర వీధుల్లో కదంతొక్కారు. 10వేలమందిపైగా పాల్గొన్న ర్యాలీ రైల్వేస్టేషన్ నుండి ఎర్ర సముద్రంలా కదిలి అలంకార్ సెంటర్ మీదుగా జింఖానా గ్రౌండ్స్‌కి చేరుకుంది.

ఒకవైపు అననుకూలమైన వాతావరణం వర్షంతో తడిసి ముద్దయిన గ్రౌండ్‌లో పరిస్థితిని లెక్కచేయక ఉపాధ్యాయులు బహి రంగ సభను ఆద్యంతం విజయవంతం చేశారు.

ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రధాన వక్తగా హాజరైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పోరాట కమిటీ జాతీయ కార్యదర్శి వి.నాగేశ్వరరావు మాట్లాడారు. పెట్టుబడి దారులు కార్పొరేట్‌ల కొమ్ముకాసేందుకు పాలకులు ఉద్యోగులకు పెన్షన్ తీసివేశారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ దోబూచులాడు తున్నాయని, ఉద్యోగుల సొమ్ము షేర్ మార్కెట్‌లో పెట్టడం ఎవరికి ఉపయోగం అని ప్రశ్నించారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు శాపంగా మారిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతోనే సిపిఎస్ తెచ్చిన పార్టీల అంతు చూడాలని అన్నారు.

సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ 2013లో కాంగ్రెస్, బిజెపి కలిసి పిఎఫ్ఆర్‌డిఎ చట్టం ద్వారా దేశంలో కోట్లాదిమంది ఉద్యోగుల జీవితాలకు భద్రత లేకుండా చేశాయని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఎన్ఎస్‌డిఎల్‌కు చెల్లించే సొమ్ము నిలిపివేయాలని, కేంద్రం పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు.

నాలుగేళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయడం కేంద్రం చేతిలో ఉందంటూ తప్పుకుంటోందని, కేంద్రం రాష్ట్రం మీద చెబుతుందని, పాలకులు తమ బాధ్యత నుండి తప్పు కుంటున్నదన్నారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గులకు ఏ పెన్షన్ విధానం అమలు చేయాలో నిర్ణయిం చుకోవాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలదేనని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించకుంటే సిపిఎస్ అమలు చేసిన రోజు సెప్టెంబర్ 1వ తేదీన జిల్లా కలెక్టరేట్‌ల ముట్టడి చేపడతామని స్పష్టం చేశారు.

ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులు కూడా పెన్షన్ ఇచ్చారని స్వతంత్ర భారత దేశంలో పాలకులు పెన్షన్ తీసేశారని విమర్శించారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, రాము సూర్యారావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిలతోపాటు ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్, ఏపి ఎన్‌జిఓ సంఘ రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్‌బాబు, ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి మరియు ఫ్యాప్టో సభ్య సంఘాల రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.



## లక్షమంది సామూహిక సెలవులు

# "సెప్టెంబర్ 1" కలెక్టరేట్‌ల ముట్టడి - స్థంభించిన పాలన

రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం అమలు చేసిన రోజైన "సెప్టెంబర్ 1"వ తేదీన ఫ్యాప్టో పిలుపు మేరకు "మాస్ క్యాజువల్ సెలవు"లు పెట్టి కలెక్టర్ కార్యాలయాల ముట్టడి జరిగింది.

ఉదయం 8:30 గంటల నుండి ఉపాధ్యాయులు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట బైఠాయించారు. ఉపాధ్యాయుల ముట్టడితో కలెక్టర్ కార్యాలయాల్లో పరిపాలన స్థంభించింది. ప్రతి జిల్లాలో వేలాదిమంది ఉపాధ్యాయులు ముట్టడిలో పాల్గొనడంతో కలెక్టరేట్ ప్రాంగణంతో పాటు ప్రధాన రహదార్లలో ట్రాఫిక్‌కి అంతరాయం కలిగింది. తూర్పుగోదావరి జిల్లా నాలుగు వైపుల ఉన్న గేట్లను ఉపాధ్యాయులు ఆక్రమించారు. పశ్చిమగోదావరి జిల్లాలో పోలీసులు బారికేడ్లు అడ్డుగా పెట్టినా ఆ బారికేడ్లు దాటుకుని కలెక్టరేట్‌లోకి వెళ్ళడం జరిగింది. శ్రీకాకుళం, విశాఖ జిల్లాలో ఉదయం నుండే బస్సుల్లో తనిఖీలు చేసి ఉపాధ్యాయులను అరెస్టు చేశారు. ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ట్రాఫిక్ జామ్‌కావడంతో ఉపాధ్యాయులను అరెస్టులు చేశారు. కర్నూలు, పశ్చిమగోదావరి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో అరెస్టులు చేయలేక నిలిచిపోయారు.

సుమారు లక్షమంది 'మాస్ క్యాజువల్ సెలవు' పెట్టి పికెటింగ్‌లలో పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయినులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఉద్యమ స్ఫూర్తిని పెంచింది.

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం నెల్లూరులో, యండపల్లి శ్రీనివాసులురెడ్డి చిత్తూరులో, బొడ్డు నాగేశ్వరరావు మచిలీపట్నంలో, రాము సూర్యారావు తూర్పుగోదావరిలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి అనంతపురంలో పాల్గొన్నారు.

ఫ్యాప్టో పిలుపుమేరకు ఉవ్వెత్తున కదిలిన ఉపాధ్యాయుల పోరాట స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోయేలా కలెక్టరేట్‌ల ముట్టడి విజయవంతం అయింది. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ పశ్చిమగోదావరి జిల్లాలో పాల్గొన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు గుంటూరు జిల్లాలో పికెటింగ్‌లో పాల్గొని అరెస్టు అయినారు.

రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు తూర్పుగోదావరి జిల్లాలో పాల్గొన్నారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి విజయనగరంలో, కోశాధికారి శ్రీనివాసరావు ప్రకాశంలో, రాష్ట్ర కార్యదర్శులు గొంటి గిరిధర్ శ్రీకాకుళంలో, డి.రాము విశాఖలో, ఏ.కృష్ణసుందర రావు మచిలీ పట్నంలో, బి.శ్రీదేవి నెల్లూరులో, బి.లక్ష్మిరాజా కడపలో, కె.సురేష్ కుమార్ కర్నూలులో, మహమ్మద్ జిలాన్ అనంతపురంలో పాల్గొన్నారు.

సుమారు 60వేలమంది పాల్గొన్న ముట్టడిలో అన్ని జిల్లాల్లో ఏపి ఎన్‌జిఓల సంఘం జిల్లా నాయకత్వం, ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం పాల్గొన్నారు.

పోలీసులు అరెస్టులకు వెనకడుగు వేయకుండా అందరూ చివర దాకా పాల్గొని పోరాట స్ఫూర్తిని చూపిన ఉపాధ్యాయులందరికి అభినందనలు.

### రాజకీయ అజెండాలోకి సిపిఎస్

ఫ్యాప్టో ఆందోళనలతో సిపిఎస్ రద్దు అన్ని రాజకీయ పార్టీల అజెండాలోకి చేరింది. ఇప్పటికే వామపక్షాలు ఆగస్టు 19న రాష్ట్ర సదస్సు జరిపి సిపిఎస్ రద్దు చేస్తాం, మీ పోరాటాలకు మద్ధతుగా ఉంటామని ప్రకటించారు. ప్రధాన ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువీరారెడ్డి సిపిఎస్ చట్టం తెచ్చింది మేమే అయినా ఇప్పుడు రద్దు చేస్తామని ప్రకటించారు.

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారి మ్యానిఫెస్టోలో ప్రధాన అంశంగా సిపిఎస్ రద్దు చేర్చి ప్రకటన చేశారు.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి తెలంగాణలో సిపిఎస్ రద్దు కావాలని డిమాండ్ చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వారి అభిప్రాయం స్పష్టం చేయాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సిపిఎస్ పట్ల తమ వైఖరి ప్రకటించాల్సి ఉంది.

ఫ్యాప్టో పోరాటాలు సిపిఎస్‌ను రాజకీయ అజెండాలోకి తెచ్చాయి. సిపిఎస్ సమస్య రాబోయే ఎన్నికలను ప్రభావితం చేయబోతుంది.



# విక్టర్ ఆశయాలను సాధిస్తాం
## సంస్మరణ సభలో ప్రతినబూనిన యుటియఫ్

2019 సం॥లో జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపే జార్జి విక్టర్‌కు ఇచ్చే ఘనమైన నివాళి అని ఉభయగోదావరి టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. సెప్టెంబర్ 3న కాకినాడ అంబేద్కర్ భవన్‌లో యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు డి.వి.రాఘవులు అధ్యక్షతన దివంగతనేత, మాజీ శాసనమండలి సభ్యులు కచ్చా జార్జి విక్టర్ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు.

కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ దొడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడు సంవత్సరాల సర్వీసును వదులుకుని ఎమ్మెల్సీగా పోటీ చేయడమనేది, వారి త్యాగాలకే ప్రతీక అన్నారు.

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ జార్జి విక్టర్ శాసనమండలిలో అనేక ప్రజా సమస్యలపై తన గొంతు విన్పించారన్నారు.

యుటియఫ్ పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు, మాజీ జెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జార్జి విక్టర్‌తో కలిసి 3 సం॥లు జిల్లా ఉద్యమాన్ని నడిపామని గుర్తు చేసుకున్నారు. విక్టర్ సామ్యుడని, ఉపాధ్యాయ సమస్యల సాధనకై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి అని అన్నారు. బయట జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ విక్టర్ మరణం యుటియఫ్ ఉద్యమానికి తీరని లోటు అన్నారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎనిమిదిమంది శాసనమండలి ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ గ్రూప్‌కు విప్‌గా పనిచేశారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసు మాట్లాడుతూ అణగారిన వర్గంలో పుట్టిన విక్టర్ ఎమ్మెల్సీ స్థాయికి ఎదగడం వెనుక ఆయన కృషి, పట్టుదల ఉందన్నారు. సిఐటియు జిల్లా నాయకులు బాబ్జీ మాట్లాడుతూ విక్టర్ మృతి ఉపాధ్యాయ ఉద్యమానికే కాక ఇతర ప్రజా సంఘాలకి కూడా తీరని లోటు అని అన్నారు. ప్రజాశక్తి మేనేజర్ ఎస్.ప్రకాష్ మాట్లాడుతూ విక్టర్ చిరునవ్వులో పలకరించే విధానం అందరిని ఆకట్టుకుందన్నారు.

ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ విక్టర్ మరణం కుటుంబ సభ్యుడ్ని కోల్పోయినట్లుగా ఉందన్నారు. యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ఇరువురు కలిసి మండపేటలో పనిచేసిన రోజులు గుర్తు తెచ్చుకున్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ ఒక సామాన్య ఉపాధ్యాయుడు చట్ట సభలకు ఎన్నికై రాజకీయాలకు కొత్త భాష్యం చెప్పారన్నారు. యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు మాట్లాడుతూ విక్టర్, తానూ కలసి మూడు సంవత్సరాలు గా జిల్లా ఉద్యమాన్ని నడపామన్నారు.

సీనియర్ యుటియఫ్ ఉద్యమ నాయకులు గారా చిట్టిబాబు మాట్లాడుతూ తాను, విక్టర్ ఒకే ప్రాంతం నుండి రావడం తన సహచర్యంతో విక్టర్ ఆ స్థాయికి ఎదగడం గర్వపడుతున్నానన్నారు. మరొక ఉద్యమ సీనియర్ నాయకులు పి.పుల్లయ్య మాట్లాడుతూ విక్టర్ తన ఉద్యమ జీవితంలో విలువలకు కట్టుబడి పనిచేశారన్నారు.

మాజీ కార్పొరేటర్ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దిగ్గజాలను ఎదిరించి బ్రహ్మండమైన విజయాన్ని అందు కున్న ఘనుడని అన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత అసహన ధోరణలకు వ్యతిరేకంగా పోరాడడమే విక్టర్‌కు ఘనమైన నివాళి అన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు పి.జయకర్, విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఏ.ఆర్.కె. ప్రసాద్, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ, తూ॥గో॥ యుటియఫ్ జిల్లా బాధ్యులు జోగాఅప్పారావు, చక్రమ్మ, ఎం. విజయ గౌరి, పి.వెంకటేశ్వరరావు, ఎస్.జ్యోతిబసు, ఎన్. విశ్వనాథ్, ఎం.ఆర్.సి. మోహన్, షరీఫ్, చలపతి, రమణమూర్తి, కె.వి.వి.నగేష్, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, ఎస్.సరోజిని దేవి, యు.వి. సత్యన్నారాయణ, ఎస్.వీరబాబు, కె.వి.ప్రసాద్‌బాబు, సిహెచ్.వి.రమణ మరియు జార్జి విక్టర్ సోదరులు కె.వెంకటరత్నం వివిధ ప్రజాసంఘాల నాయకులు, ఎం.రాజశేఖర్, కె.నాగు, పి.వీర బాబు, రాణా, యుటియఫ్ ఉద్యమ సీనియర్ నాయకులు, పి.వి.రాఘవులు, పి. జానకీరాం, పి.కృష్ణం రాజు, ఆర్.వీరాస్వామి, డి.సదానందమూర్తి, యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సత్యన్నారాయణ, బి.శ్రీనివాస్, ఇద్రమణి, వి.వి.నరసారెడ్డి, పి.వి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ☯

# ఆటల్ బిహారి వాజ్‌పేయి అస్తమయం

భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి (93) ఆగస్టు 16న తుదిశ్వాస విడిచారు. వాజ్‌పేయి దేశ ప్రధానిగా 3 సార్లు బాధ్యతలు నిర్వహించినారు. మొదటిసారి 13 రోజులకే పదవీని కోల్పోయారు. రెండవసారి 1998లో 13 నెలలపాటు పదవీలో వున్నారు. మూడవసారి 1999 నుండి 2004 వరకు పూర్తికాలం ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు.



వాజ్‌పేయి గొప్పవక్త సాహితీవేత్త, కవి, మంచి పాత్రికేయుడు కూడా. ఆకట్టునేట్లు చతురోక్తులతో ప్రసంగించడంలో ఆయనకు ఆయనే సాటి. ఆయన హుందాతనం ప్రత్యర్థులను సైతం ఆకట్టుకు నేదిగా ఉండేది. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే ఆత్మ స్థైర్యం వాజ్‌పేయి సొత్తు. ఆయన విమర్శలు, ప్రశంసలు నిర్మాణా త్మకంగా ఉండేవి. 1971 పాకిస్తాన్‌తో యుద్ధ సందర్భంలో ఇందిరా గాంధీని అపర దుర్గగా ప్రశంసించినారు. 1974లో జరిపిన ఫోక్రాన్ అణు పరీక్షల్ని సైతం ప్రశంసించిన ఆయన 1975లో ఇందిరా గాంధీ దేశంలో ఎమెర్జెన్సీ విధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో జరిగిన పోరాటంలో కీలకంగా పాల్గొన్నారు. అద్వానీ 1990లో రథయాత్రను చేపట్టే సందర్భంలో దేశంలో విద్వేష వాతావరణానికి కారకమయ్యే ఆ యాత్రను విరమించుకోవాలని అభ్యర్థించారు. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు విధ్వంస ఘటనను ఆయన తీవ్రంగా నిరసించారు. తన జీవితంలో అది అత్యంత విషాదకరమైన రోజు అని వ్యాఖ్యానించారు. "బాబ్రీ మసీదు కూల్చివేత దురదృష్టకర ఘటన. జరుగకూడని ఆ ఘటనను నివారంచడానికి మేం ప్రయత్నించాం. కానీ సఫలం కాలేక పోయామన్నారు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే సందర్భాలలో ప్రతిపక్షా లను సంప్రదించే వారు వాజ్ పేయి. "ఇరాక్‌పై దాడి సమయంలో సంకీర్ణ దళాలలో చేరాలా వద్దా? అనే సందిగ్ధత పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయగా వామ పక్షాలు అమెరికా నేతృత్వంలోని సంకీర్ణదళాలతో చేరడాన్ని వ్యతి రేకించాయి. దీంతో వెంటనే సంకీర్ణ సేనలో భారత్ లేదంటూ పార్లమెంట్‌లో తీర్మానం చేశారు.

2002లో గుజరాత్‌లో జరిగిన గోద్రా అల్లర్ల విషయంలో మోదీని తప్పుపట్టిన ఆయన కనీసం మోదీ రాజీనామా చేస్తాననైనా చెప్పాలి" అని అభిప్రాయపడ్డట్లు అధ్వాణీ తన ఆత్మకథలో ప్రస్తావించారు. 10 సార్లు పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన ఆయన రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1977లో మొరార్జీ దేశాయ్ మంత్రి వర్గంలో విదేశాంగ మంత్రిగా పనిచేశారు. 2015లో కేంద్ర ప్రభుత్వం వాజ్‌పేయికి దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న అవార్డు అందజేసింది. వాజ్‌పేయి మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

# మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి మృతి



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి అనారోగ్యంతో (94) ఆగస్టు 7న చెన్నైలో మరణించారు. జులై 24 నుంచి ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కరుణానిధి అసలు పేరు దక్షిణామూర్తి. హేతువాద ద్రావిడ నాయకులు మతపరమైన పేర్లను త్యజించిన సందర్భంగా ఆయన తన పేరును కూడ కరుణానిధిగా మార్చుకున్నారు. పదమూడుసార్లు శాసన సభ్యునిగా గెలిచిన కరుణానిధి 5 సార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. చిన్ననాటి నుండే సాహిత్యం, నాటక రంగం అంటే అత్యంత ఆసక్తి చూపేవాడు. 8వ తరగతి వరకు మాత్రమే చదువుకున్న కరుణానిధి మూఢ విశ్వా సాలకు వ్యతిరేకంగా ప్రజలకు ప్రపంచ అవగాహన కల్పించేందుకు నాటికలు వేసేవారు. నాటికలు, కథానికలు పుస్తకాలు రాసేవారు. 14 ఏళ్ళ వయస్సులో కరుణానిధి హిందూ వ్యతిరేకోద్యమంలో పాల్గొన్నారు. సమాఖ్య స్ఫూర్తికి గండికోట్టే కేంద్ర వైఖరిని, ఎమెర్జెన్సీని వ్యతిరేకించారు. సినిమా రంగంతో కరుణానిధికి అనుబంధం వున్నది. తెలుగు, తమిళ చిత్రాలకు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు రాసేవారు. కరుణానిధి మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ:**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: **ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : **నేను బిఏ (ఎంపిఇ); బిఇడి (లెక్కలు, ఇంగ్లీషు) మెథడాలజీ అర్హత కలిగి వున్నాను. బిఈడిలో అదనపు మెథడాలజి తెలుగు లేదా సోషల్ చేస్తే పదోన్నతికి పరిగణిస్తారా?**

**- మాగంటి జగదీష్, ప॥గో॥**

**జవాబు** : విద్యాశాఖ మెమో నం.434204/సర్వీసెస్-2/ఎ1/ 2016; తేది.20.08.2018 ప్రకారం 3వ మెథడాలజి పదోన్నతికి పరిగణించ బడుతుంది.

ప్రశ్న : **ప్రత్యేక వ్యాధులకు ఇచ్చే అర్ధజీతపు సెలవు 6 నెలలు ఒకేసారి వాడుకోవాలా? విడతలుగా వాడుకోవచ్చా? వేతనం ఎప్పుడు చెల్లిస్తారు?**

**- గోవిందరెడ్డి**

**జవాబు** : ఒకేసారి వాడుకోవాలని లేదు. సర్వీస్ మొత్తం మీద 180 రోజులు వాడుకోవాలి.

ప్రశ్న : **వేసవి సెలవులలో ఓపెన్ స్కూల్ విధులకు ఇ.ఎల్. ప్రత్యేక జిఓ అవసరమా?**

**- డి.వీరేంద్ర, రామభద్రపురం**

**జవాబు** : అసవరం లేదు. జజిఓ నం.35 విద్య; తేది.16.01. 1981 ప్రకారం జమ చేయవచ్చును.

ప్రశ్న : **ఒకేసారి ప్రమోషన్ వచ్చిన సందర్భంలో సీనియార్టీని ఎలా నిర్ణయిస్తారు?**

**- ఎం.జె.సత్యానంద్, కోరుకొండ**

**జవాబు** : ఫీడర్ కేటగిరిలో సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ పోస్టులో సీనియార్టీ నిర్ణయించబడుతుంది.

ప్రశ్న : **ఆగస్టు 15, జనవరి 26 ఉపాధ్యాయులు హాజరు పట్టిలో సంతకం చేయాలి, బయోమెట్రిక్ వేయాలి అంటున్నారు. సరియైనదేనా?**

**- ఎం.ఇ.కృపావరం, కట్టమూరు, తూ॥గో॥**

**జవాబు** : అవసరం లేదు. ఆ రెండు రోజులు సెలవు దినాలు కాబట్టి సంతకం చేయాల్సిన అవసరం లేదు. అయితే పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు హాజరుకావాలి.

ప్రశ్న : **నేను ఓడి పై బిఇడి చేస్తున్నాను. ఒకేసారి దూరవిద్యలో ఎం.ఏ.కూడా చేయవచ్చునా?**

**- ఎస్.కృష్ణ, పశ్చిమగోదావరి**

**జవాబు** : యుజిసి నిబంధనలు అందుకు అనుమతించడం లేదు.

ప్రశ్న : **నా ఇంక్రిమెంట్ డిసెంబరు. నేను 17.12.2017 నుండి మెటర్నిటి సెలవు పెట్టాను. ఎస్.టి.ఓ.గారు మెటర్నిటి లీవు కాలానికి ఇంక్రిమెంట్ రాదని అంటున్నారు. వాస్తమేనా?**

**- జి.నాగజ్యోతి, కె.వి.బి.పురం**

**జవాబు** : సెలవు జీతంగా సెలవు ముందు రోజు ఉన్న జీతాన్ని చెల్లించాలి. మీరు డిసెంబరు 17 నుండి సెలవులో వున్నందున డిసెంబర్ 1న మంజూరు చేయవలసిన ఇంక్రిమెంట్ విషయంలో అభ్యంతరం ఉండదు. సెలవు ముందు రోజు మీకు ఇంక్రిమెంట్‌తో కలిపిన జీతం ఉంటుంది. కాబట్టి సెలవు కాలంలో ఏ ఇబ్బంది ఉండదు.

ప్రశ్న : **ఎయిడెడ్ పాఠశాలలో నేరుగా ఎస్.ఏ.గా నియమించ బడినాను. హెచ్ఎం అకౌంట్ టెస్ట్ పాస్‌కాలేదు. SAPP-II స్కేలుకు అర్హత ఉంటుందా?**

**- వి.హెచ్.సి.ప్రసాద్, శ్రీకాళహస్తి**

**జవాబు** : ఎయిడెడ్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా నేరుగా నియామకం పొందిన మీకు 24 సం॥ల స్కేలు అంటే హెచ్ఎం కన్నా పై పోస్టు. ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులకు అటువంటి పోస్టు లేనందువలన, సి & డిఎస్‌సి ఉత్తర్వులు ఆర్‌సి నం.63/బి2-2/2011; తేది. 08.03.2011 ప్రకారం అర్హతలతో సంబంధం లేకుండా SAPP-II స్కేలు మంజూరు చేయాలి.

ప్రశ్న : **స్టెప్‌అప్ చేసే సందర్భంలో ఫీడర్ కేటగిరి సీనియార్టీ పరిగణనలోకి తీసుకోవాలా? అవసరం లేదా?**

**- కె.వెంకటేశ్వరరావు, విస్సన్నపేట**

**జవాబు** : ఫీడర్ క్యాటగిరి సీనియార్టీని తప్పనిసరిగా పరిగణన లోకి తీసుకోవాలి.

ప్రశ్న : **ఒక ఉద్యోగి భార్య చనిపోతే మరలా వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ఉద్యోగి మరణించినారు. రెండవ భార్యకి కాకుండా మొదటి భార్య కుమారుడికి కారుణ్య నియామకం ఇవ్వవచ్చా?**

**- జి.సుభాషిణి, చిత్తూరు**

**జవాబు** : రెండవ వివాహం చట్టబద్ధం కాబట్టి ఆమెకే కారుణ్య నియామకం ఇస్తారు. ఆమె ఉద్యోగానికి అంగీకరించక పోతే కుమారుడి నియామకం పరిశీలించబడుతుంది.

## సకాలంలో వార్తలు పంపడి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు

**శ్రీకాకుళం జిల్లా**

**రాజాంలో**



శ్రీకాకుళం జిల్లా రాజాంలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహన రావు పతాకావిష్కరణ చేశారు. అవినీతి అక్రమాలపై నిరంతరం పోరాటం చేస్తున్నది యుటియఫ్ మాత్రమే అన్నారు. యుటియఫ్ 1974లో ఆవిర్భవించి అన్ని మేనేజ్ మెంట్లను అన్ని కేడర్లను ఐక్యం చేసి ఉపాధ్యాయులను ఉద్యమ స్వరూపం మార్చి వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారెళ్ల కృష్ణమూర్తి పాలవలస సురేష్‌కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డి.భాస్కరరావు, కార్యకర్తలు రజాన నీలయ్య, వేగిరెడ్డి, శివరాంనాయుడు, బి.రామ నాయుడు, ఎం.శ్రీనివాసరావు, జి.చంద్రశేఖరనాయుడు, జి.రమేష్, కె.తిరుపతి రావు, ఎం.రమేష్, జె.ఎస్.రాజు, వి.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

**బొబ్బిలిలో**




యుటియఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బొబ్బిలి యుటియఫ్ కార్యాలయం వద్ద సంఘం జెండాను యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యయనం-అధ్యాపనం-సామాజిక స్పృహ లక్ష్యంగా యుటియఫ్ పనిచేస్తుందని, విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం చేస్తుందని అన్నారు. ఉద్యోగుల సామాజిక భద్రతకు ముప్పు తెచ్చిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేవరకు పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అవలంబించడం సరికాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు వి.ప్రసన్న కుమార్, పి.మధు, వై.స్వామినాయుడు, బొబ్బిలి పట్టణ మండల రామభద్రపురం మండల నాయకులు పి.సత్యన్నారాయణ, రాధాకృష్ణ ఎ.పకీరునాయుడు, కేశవరావు, ప్రసాద్ నాయుడు, గొల్లయ్య, రమేష్, వెంకటనాయుడు, అనంతరావు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**గరివిడిలో**



ఆగస్టు 10న గరివిడి ఎంఆర్‌సి దగ్గర యుటియఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం.కృష్ణారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.బంగారాజు, మహిళా ప్రతినిధి టి.సంధ్య యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.రాజశేఖర్, యం.రఘునాధరాజు, ఆర్.నాగేశ్వరరావు, జి.లక్ష్మణ, కె.రమణ, ఎన్.త్రినాథ్, కె.రామచంద్ర రావు, జి.ఆర్.కె.యస్.రాజు, బి.తవితిరాజు, పి.ప్రకాష్, ఏ.కనకేశ్వర రావు, ఏ.సత్యనారాయణ, యం.వరప్రసాద్, డి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**జామిలో**



జామి మండలంలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల యుటియఫ్ అధ్యక్షులు బి.చంద్రరావు అధ్యక్షతన, మండల గౌరవాధ్యక్షులు ఆళ్ల రాము జెండావిష్కరణ గావించారు. జిల్లా కార్యదర్శి జెవివి ఈశ్వరరావు, మండల ప్రధానకార్యదర్శి సిహెచ్.తిరుపతినాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కోల్లా సూర్యనారాయణ, మిడతాన తాతమునాయుడులు సంఘం కార్యక్రమంలో ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎం.వి.ఎస్.ఎన్.దేవి, కె.ఇందుమతి, కె.మురళి, ఏ.జనార్ధన, వి.వాసుదేవరావు, టి.రామకృష్ణ, పి.రామ లింగేశ్వరరావు, పి.అప్పలరాజు, పి.శంకర్రావు, ఆర్.ఏర్నాయుడు తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**సీతానగరంలో**

యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సీతా నగరం మండల శాఖ ఆధ్వర్యాన ఆగస్టు 10న జరిగింది. ఈ కార్యక్రమంలో

యుటియఫ్ సీనియర్ నాయకులు ఆర్.ప్రసాద్ రావు, ఆర్.పి.దేవవాని, కె.ఎస్.అప్పరావు, కె.త్రిమూర్తులు హాజరయ్యి ఉపాధ్యాయ సంక్షేమంతోపాటు సామాజిక స్పృహ కలిగిన సంఘంగా గత 44 ఏళ్ల యుటియఫ్ పోరాట పటిమను వివరించి అందరిలో చైతన్యస్ఫూర్తిని కలిగించారు.

ఈ కార్యక్రమంలో మండలశాఖ గౌరవాధ్యక్షులు బి.భాస్కర్ రావు, అధ్యక్షుడు ఆర్.పాపారావు, ప్రధానకార్యదర్శి కె.నాగేశ్వరరావు, కోశాధికారి కె.రామకృష్ణ, జిల్లా కౌన్సిలర్ ఎస్.త్రిమూర్తులు, కార్యకర్తలు ఎం.తాతాజి, ఎం.రాజు, ఎం.రఘు, ఆర్.ప్రసాద్, పొసయ్య, పి.సత్తిబాబు, జి.ఎల్.సత్యనారాయణ, వి.ఏ.కొండ తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణా జిల్లా

**ఏ.కొండూరులో**



యుటియఫ్ ఏ.కొండూరు మండల శాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కంభంపాడునందు ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు జి.ఇస్సాక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటియఫ్ ఆశయాలను సాధించుటకుగాను అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.సూర్య, జి.ఇస్సాక్, ఎల్.చంటి, పి.రమేష్, పి.గోపి, బి.శ్రీరాములు, బి.రాము, సిహెచ్. కృష్ణారావు, ఎం.రామారావు, బి.రమేష్, బి.కృష్ణకుమారి, డి.జ్యోతి, వి.తేజస్విని, వి.శ్రీలక్ష్మి, పి.రాజవరలక్ష్మి, ఎ.రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

## ఉపాధ్యాయ ఉద్యమ మార్గదర్శి యుటియఫ్ ఘనంగా 45వ ఆవిర్భావ దినోత్సవం



యుటియఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బ్రాడీపేటలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. యుటియఫ్ సీనియర్ నాయకులు, సంఘాన్ని జిల్లా నలుమూలలా విస్తరింప చేయడంలో కీలకపాత్ర పోషించిన ఎం.ఏ.కె.దత్తు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దత్తు మాట్లాడుతూ యుటియఫ్ అన్ని ప్రాంతాలు, అన్ని కేడర్లను కలుపుకొని ఐక్య ఉద్యమాలను నిర్మించడమే కాక, అన్ని యాజమాన్యాలవారిని ఒకే తాటిపైకి తీసుకురావడం చేసిందని, ఒకవైపు సర్వీస్ సమస్యలు మరోవైపు అకడమిక్‌గా వస్తున్న మార్పులను అధ్యయనం చేసి శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయించేటందుకు కృషి చేస్తున్నారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 45 సం॥ల ఉపాధ్యాయ ఉద్యమ ప్రస్థానంలో యుటియఫ్ తనదంటూ ఒక ప్రత్యేకత కలిగి ఉందని, ఉద్యమాల ద్వారా వినాశకర విధానాలను తిప్పికొట్టడంలో ముందు పీఠిన ఉంటుందని, ప్రస్తుతం కూడా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేయాలనే డిమాండ్‌తో ఉమ్మడి ఉద్యమం ద్వారా పోరాటం చేస్తుందని చెప్పారు.

ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులను ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని సమస్యల పరిష్కారంలో పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంత రావు, గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

**తెనాలిలో**



యుటియఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవం తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో ఆగష్టు 10న నిర్వహించడం జరిగింది. ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974లో చారిత్రక అవసరంగా యుటియఫ్ ఏర్పడిందన్నారు. నేడు రాష్ట్రంలో అగ్రగామి సంఘంగా ఎదగడంలో ఎందరో కార్యకర్తల త్యాగాలు ఉన్నాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహమ్మద్ గయాసుద్దౌలా, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కేదార్‌నాథ్, పిఎల్‌జి సూర్య ప్రకాశ రావు, అహ్మద్ హుస్సేన్, స్మిత్, ఏసుబాబు, ఇస్మాయిల్, సందీప్, అమరభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**మాచర్లలో**



యుటియఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవం ఆగష్టు 10న సందర్భంగా స్థానిక యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి షేక్ గాలిబ్ సాహెబ్ యుటియఫ్ పతాకాన్ని ఎగురవేశారు. 1974 ఆగష్టు 10వ తేదీన ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌గా అవతరించిందని, స్వర్గీయ నాయకులు చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డిల త్యాగా

లను, ఉద్యమంలో వారు సాధించిన ఉపాధ్యాయుల త్యాగాలను హక్కులను జిల్లా కార్యదర్శి షేక్ గాలిబ్ సాహెబ్ గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌వీఎస్ నాగరాజు మాచర్ల అధ్యక్షుడు పల్లా రామారావు, కార్యదర్శి ఎ.నాసర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు డి.ఏడుకొండలు, కె.కేశవరెడ్డి, సిపిఎస్ కార్యదర్శి నాగేష్ నాయక్, జె.వి.కె.ఎస్.ప్రసాదు, సీనియర్ నాయకుల జి.కిరీటిరెడ్డి, వి.జె.ఫ్రాంక్లిన్, వై.వి.ఎస్.ప్రసాదు, వి.కోటేశ్వరరావు, పోలా మల్లిఖార్జున రావు, కె.చోక్లా నాయక్, వెల్దుర్తి శాఖ అధ్యక్షుడు కె.శ్రీనునాయక్, ప్రధానకార్యదర్శి కె.కోటేశ్వరరావు, నాయకులు ఖాదర్‌వలి, పి.రామ కృష్ణ, ఆర్.ప్రసాదు, బి.వి.శ్రీనివాసరావు, గురువారావు, రామ కోటేశ్వర రావు, పి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**తుళ్లూరులో**



తుళ్లూరు మండలం బాపూజీ పాఠశాలలో యు.టి.ఎఫ్. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమం జరిగినది. మండల మహిళా కార్యదర్శి పి.లాకుమాదేవి పతాకావిష్కరణ చేసారు.

అనంతరం జిల్లా ఆడిట్ కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యకర్తలే చెన్నుపాటి ఆశయాలకు నిజమైన వారసులన్నారు. అప్పారి.వెంకటస్వామి, దాచురి.రామిరెడ్డి నుండి నేటితరం నాయకుల వరకు క్రమశిక్షణ, నిబద్ధతలతో ఫెడరేషన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నా రన్నారు. సమస్యల పరిష్కారంలో అవినీతికి తావులేని పోరాటాలతో అగ్రపథంలో సాగుతోందన్నారు. ఐక్య ఉద్యమాలలు నిర్మించ డంలోనూ, నడిపించడంలోనూ ముందున్నామన్నారు. ఫెడరేషన్ భావజాలాన్ని మరింతగా కార్యకర్తలు అవగాహనా చేసికోవలసి ఉందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి షేక్.బాజీ మండలంలో మరింత బాధ్యతతో పనిచేయాలన్నారు. మండల అధ్యక్షులు అడివి.శ్రీనివాసరావు పని విధానంతో మండలంలో మరో సంఘం లేకుండా చేయగలిగామని ఈ ఒరవడిని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో డి.రమేష్, ఆర్.జగదీష్, మెహర్ బాబా తదితరులు పాల్గొన్నారు.ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు స్వీట్లు పంచారు.

**చిత్తూరు జిల్లా**

**పలమనేరులో**

ఉపాధ్యాయ పెన్నిధి, ఉద్యమాల సారధి యుటియఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా పలమనేరు డివిజన్ నిర్వహించింది. ఈ సందర్భంగా స్థానిక యుటియఫ్ కార్యాలయం వద్ద ఆ సంఘం జెండాను యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సోమ చంద్రారెడ్డి ఎగురవేశారు. నాయకులు మాట్లాడుతూ 1974లో యుటియఫ్ హక్కులు–బాధ్యతలు రెండు నేత్రాలుగా అధ్యయనం– అధ్యాపనం –సామాజికస్పృహ సూత్రాలుగా ఆవిర్భవించిందన్నారు. కేడర్లు, మేనేజ్‌మెంట్లు తేడాలు లేకుండా విశాల ఉపాధ్యాయ ఉద్య మాన్ని నిర్మించిందన్నారు.



ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి. రమణ, జిల్లా కార్యదర్శి సిపి ప్రకాష్, డివిజన్ నాయకులు పి.సుధాకర రెడ్డి, గురుమూర్తి, నాగభూషణం, పురుషోత్తం, మండల నాయకులు దయానందుడు, అంజప్ప, వేమచంద్రారెడ్డి, షణ్ముగం, ధర్మేంద్ర, పి.సి.బాబు, యుగంధర్, సాంబిరెడ్డి, ప్రసన్నకుమార్, సుబ్రమణ్యం, భాస్కర్, రమేష్, మురళి, పాపయ్య, విజయకుమార్, గోవిందస్వామి, కృష్ణమూర్తి, నాలుగు మండలాల ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### ఉపాధ్యాయ ఉద్యమాల సారధి



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ యుటియఫ్ గత 45 సం॥లుగా ఉపాధ్యాయ రంగంలో అపరిష్కృతంగా వున్న ఎన్నో సమస్యలను పరిష్కరించుటలో ముందుండి ఉద్యమాల సారధిగా ఘనతకెక్కిందని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఉపాధ్యాయ సమస్యలేకాక విద్యారంగ సమస్యల పరిష్కా రంలో కూడ కీలకపాత్ర వహించడం జరిగిందని అధ్యయనం– అధ్యాపనం–సామాజికస్పృహ అన్ని ఆశయాలతో, సమాజ మార్పులో కూడ యుటియఫ్ తనవంతు కృషి చేస్తోందని తెలిపారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ యుటియఫ్ నిజాయితీ, నిబద్ధతగల సంఘంగా రూపొందించుటలో చెన్నుపాటి లక్ష్మయ్య, మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డి లాంటి దార్శనికుల పాత్ర అద్భుతమైనది తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పాళెం మహేష్‌బాబు, మస్తానయ్య, సి.వి.రమణ, పెండ్లిమర్రి మండల నాయకులు నాగేశ్వర రావు, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటం



ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి యుటియఫ్ నిరంతరం పోరాడుతుందని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో యుటియఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ పతాకాన్ని జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు ఎం.పంపాపతి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి, మత, కుల, ప్రాంతీయ భాషా బేధం లేని, దోపిడిరహిత సామ్యవాద దేశంగా అభివృద్ధి చెందాలనేది యుటియఫ్ ఆశయం అని అన్నారు. విద్యా రంగంలో ఉపాధ్యాయులే దేశ నిర్మాతలు కనుక వారి సంక్షేమం కొరకు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నిరంతరం యుటియఫ్ కృషి చేస్తుందన్నారు. రాఘవేంద్ర, ఎన్.నాగమణి మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న ఒక చారిత్రక అవసరంగా యుటియఫ్ ఏర్పడిందన్నారు.

యుటియఫ్ చేస్తున్న పోరాటాలను ముందుకు తీసుకెళ్ళడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవపాల్, భాస్కర్, భాగ్యరాజు, ఫకృద్దీన్, శంకరయ్య, తాయప్ప, శ్రీనివాసులు, మాదన్న, విజయభాస్కర్, కె.నాగరాజు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్యాపిలిలో**



కర్నూలు జిల్లా ప్యాపిలి మండలంలో యుటియఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్యాపిలి మండలంలోని హుస్సేనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆగస్టు 10న సీనియర్ యుటియఫ్ నాయకులు పురుషోత్తం నాయుడు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఒక చారిత్రక అవసరంగా అన్ని కేడర్ల ఉపాధ్యాయులను ఒక్కటి చేయడానికి యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డిల సారధ్యంలో 1974 ఆగస్టు 10న యుటియఫ్‌గా ఆవిర్భవించిందని తెలిపారు. యుటియఫ్ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి, చిన్నపరెడ్డి, లతీఫ్, ప్రధానోపాధ్యాయులు అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

**సంజామల :** మండలంలోని లింగందిన్నె గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆగస్టు 10న ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ మండల అధ్యక్షులు సి.కిరణ్‌కుమార్ సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి వాటి పరిష్కారానికి యుటియఫ్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు నబిరసూల్, వెంకటయ్య, ప్రసాద్, అనీల్, విజయ్, వెంకటేశ్వర్లు, ఖలీల్ పాల్గొన్నారు.

**బనగానపల్లె :** పట్టణంలోని యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. యుటియఫ్ మండల అధ్యక్షులు ప్రతాప్, జిల్లా కార్యదర్శి సత్యప్రకాష్ మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నది అన్నారు. యుటియఫ్ ఆర్థిక కార్యదర్శి అనీఫ్‌సాహెబ్, నాయకులు విజయకుమార్, దస్తగిరి, ఖాదర్‌భాష, రంగన్న, మద్దిలేటి, సన్నన్న, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

**ఉరవకొండలో**



యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం ఉరవకొండ నందు ఉరవకొండ జోన్ నాయకులు యుటియఫ్ 45వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ ఉరవకొండ మండల గౌరవాధ్యక్షులు రాజశేఖర్ యుటియఫ్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి మాట్లాడుతూ యుటియఫ్ వ్యవస్థాపకులు అప్పారి వెంకట స్వామి, దాచూరి రామిరెడ్డిల ఆశయాలను కొనసాగిస్తూ హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా పనిచేయాలని, హక్కులు సాధించు కోవడంలో యుటియఫ్ రాజీలేని పోరాటాలు చేసిందని, అవినీతికి వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మూడు మండలాల నాయకులు శేఖర్, సంజీవ, రఘు, బండయ్య, నాగరాజు, దస్తగిరి, నర్సింహులు, లక్ష్మీ నారాయణ, ఆంజనేయులు, జయరాములు, చంద్రశేఖర్, శ్రీనివాసులు, సుభాకర, ఉమాపతి, సురేష్‌మోహన్, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

# ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవాలు

గుంటూరు జిల్లా

### సీనియర్ల త్యాగాల స్ఫూర్తితో విద్యారంగాన్ని కాపాడుకోవాలి



విద్యారంగం రాష్ట్ర ఉమ్మడి జాబితాలనుంచి క్రమంగా కేంద్రీకరణ వైపుగా, కేంద్రం పెత్తనంలోకి వెళ్ళుతుందని, దీనిని కాపాడుకోవడం కోసం సీనియర్ నాయకుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని వెళ్ళాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి తెలిపారు. ఆగస్టు 12న ఎస్‌టిఎఫ్‌ఐ 18వ వ్యవస్థాపక దినోత్సవాన్ని యుటియఫ్ కార్యాలయంలో నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పద్మావతి ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ జాతీయస్థాయిలో విద్యారంగం లో వస్తున్న మార్పులు, సవాళ్ళు ఎదుర్కోనడానికి 2000 సం॥లో జాతీయస్థాయిలో ఎస్‌టిఎస్‌ఐ ఏర్పడిందని తెలిపారు. విద్యా ప్రైవేటీకరణలో భాగంగా యుజిసిని రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తుందని తెలిపారు. సిపిఎస్ రద్దుకోసం జాతీయస్థాయిలో ఎస్‌టిఎఫ్‌ఐ పక్షాన అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించుట జరిగిందని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ విద్య సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గిస్తుందని, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న విధానాలు విద్యా ప్రైవేటీకరణవైపుగా వెళ్తున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంత రావు, జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎం.డి.షకీలా బేగం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రాజశేఖర్ మరియు ప్రతాప్‌రెడ్డి, ఎస్‌ఎం ఈసా, జాబ్‌బాబు, కోటేశ్వర రావు, శంకరసింగ్, చెన్నకేశవ రావుతోపాటుగా వివిధ శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

**తెనాలి :** ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఆగస్టు 12న ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎస్‌టిఎఫ్‌ఐ ప్రధాన భూమిక పోషిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహమ్మద్ గయాసుద్దౌలా, అహ్మద్‌హుస్సేన్, పి.ఎల్.జి.సూర్యప్రకాశరావు, సందీప్, బాల సుబ్రహ్మణ్యం, అమరభాస్కర్, ఇస్మాయిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా

### ఘనంగా ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

**గిద్దలూరు పట్టణం :** నగర పంచాయితీలోని యుటియఫ్ కార్యాలయంలో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆగస్టు 12న ఘనంగా నిర్వహించారు. ఎస్‌టిఎఫ్‌ఐ జెండాను యుటియఫ్ సీనియర్ నాయకుడు జి.రవీంద్ర నాథ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం లో ఎస్‌టిఎఫ్‌ఐ ముందంజలో ఉంటుందన్నారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి పాలుగుళ్ల రమణారెడ్డి, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.వేమయ్య, జి.శాయన్న, పి.వి.శివారెడ్డి, పి.ఖాశీంఖాన్, టి.వి.కృష్ణయ్య, సభ్యులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా

### పిఎఫ్ఆర్‌డిఏ బిల్లును రద్దు చేయాలి




**పలమనేరు :** యుటియఫ్ డివిజన్ కార్యాలయం వద్ద స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ) 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్న సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సోమచంద్రరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణలు మాట్లాడుతూ "సుదీర్ఘకాలం సర్వీసు చేసి, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల, ఉపాధ్యాయులకు పెన్షన్ లేదనడం సరికాదన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని, భిక్షకాదని సాక్షాత్తూ సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందన్నారు. ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని జిల్లా కార్యదర్శి సి.పి.ప్రకాష్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు క్రిష్ణమూర్తి, పి.సి.బాబు, విజయ్‌కుమార్, పాపయ్య, నాగభూషణం, సుబ్రమణ్యం, గౌస్ భాషా, షణ్ముగం, రామ్మోహన్, శ్రీనివాసులు, ప్రసన్నకుమార్‌లు పాల్గొన్నారు.

కడప జిల్లా

### స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఆగస్టు 12న ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా ఎస్‌టిఎఫ్‌ఐ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్త ఉపాధ్యాయ ఉద్య

మం నిర్మించడానికి యుటియఫ్ ప్రధాన పాత్ర పోషించిందన్నారు. 2000లో ఎస్‌టిఎఫ్‌ఐ ఏర్పడిందన్నారు. ఆనాడు 12 రాష్ట్రాలలోని ఉపాధ్యాయ సంఘాలు సభ్యులుగా వున్నారు. అందులో యుటియఫ్ సభ్య సంఘంగా ఉందన్నారు.



జిల్లా ప్రధానకార్యదర్శి యస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్‌ఐ దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న సంస్కరణలపై చర్చించి ప్రభుత్వరంగంలోనే విద్య ఉండాలని, విద్యను కార్పొరేటీకరణ చేయరాదని, బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు పెంచాలని పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కె.గంగన్న, జిల్లాకార్యదర్శులు పి.మహేష్‌బాబు, వై.మస్తానయ్య, సి.వి.రమణ, పెండ్లిమర్రి మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుజత్‌కుమార్, నాగేశ్వరరావు, యం.బాబు, కడప మండల నాయకులు హరినాథ్‌బాబు, పెండ్లిమర్రి నాయకులు జి.వి.సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### ఘనంగా ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం



స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ) 18వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు జె.యల్లప్ప, ఎన్.నాగమణి, ఎస్.దావీదు, బి.రాఘవేంద్ర మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాలలోని 29 ఉపాధ్యాయ సంఘాలు అనుబంధంగా కలిగిన అతిపెద్ద ఆలిండియా ఉపాధ్యాయ సంఘం ఎస్‌టిఎఫ్‌ఐ అని, ఆంధ్రప్రదేశ్‌లో యుటియఫ్ అనుబంధ సంఘమన్నారు.

ఈ సమావేశంలో శంకరయ్య, రఫీక్, చంద్రశేఖర్, తాయప్ప, పరమేష్, రామాంజి, ప్రకాష్, సంపత్, రాజశేఖర్, శాంతారాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

**డోన్‌లో**




కర్నూలు జిల్లా డోను పట్టణంలో యుటియఫ్ డోను మరియు ప్యాపిలి మండలాల యుటియఫ్ కార్యకర్తలు ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ అవసరం గురించి రామిరెడ్డి గారి సేవల గురించి తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ బాబు, లక్ష్మయ్య, ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కనకరాజు, ఖలీల్, రమేష్, జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, ప్రధానకార్యదర్శి నరసింహారెడ్డి, చిన్నపరెడ్డి, రాఘవేంద్ర, ప్రసాదులు పాల్గొన్నారు.

## యుటియఫ్ తాలూకా ఆఫీసు ప్రారంభం



**కోవెలకుంట్ల :** కర్నూలు జిల్లా కోవెలకుంట్లలో ఆగస్టు 5న యుటియఫ్ తాలూకా కార్యాలయంను యుటియఫ్ పూర్వ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు మరియు రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి వారికి వృత్తిపరమైన అన్ని రకాల సర్వీసులు అందించాలని తెలిపారు. అనంతరం మండల నాయకులు బాబాఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వుండే ఒకే ఒక యూనియన్ యుటియఫ్ అని తెలిపారు. సిపిఎస్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్, మండల నాయకులు వెంకటయ్య, నబిరసూల్, కిరణ్, అనిల్, విజయ్ మరియు జిల్లా ఆఫీసు బేరర్‌లు పాల్గొన్నారు.

# కేరళ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

**విజయనగరం జిల్లా**

### కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరించిన యుటియఫ్ నాయకత్వం




యుటియఫ్–ఎస్‌టిఎఫ్ఐ పిలుపుమేరకు జిల్లాలో 34 మండల శాఖలు, 4 మున్సిపాల్టీలలో కేరళ వరద బాధితులకు విరాళాలు విస్తృతంగా సేకరించారు. యుటియఫ్ నాయకత్వం వెంటనే స్పందించి కేరళ సిఎం రిలీఫ్‌ఫండ్ అకౌంట్‌కు జమచేశారు. పాఠశాల స్థాయిలో టీచర్లు స్పందించారు. రామభద్రపురం, బొబ్బిలి ప్రాంతాల లో పట్టణంలో ప్రజలవద్దకు విరాళాల కోసం 2 రోజుల పాటు యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జిల్లా కార్యదర్శులు వి.ప్రసన్నకుమార్, పి.మధు, సుధనరావు, వై.స్వామినాయుడు, నాయకులు పి.సత్యన్నారాయణ, పకీరు నాయుడు, రాధాకృష్ణ, రమేష్, మురళి, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

### కేరళ ప్రజలకు అండగా "మేము" సైతం అంటూ" సారిపల్లి ఉన్నత పాఠశాల



**సారిపల్లి :** వరద బీభత్సానికి తల్లడిల్లిన కేరళ ప్రజలకు మేము సైతం అంటూ సారిపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రూ.28,853/- నిధిని సమీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థి సంఘ నాయకులు కారెపు గణేష్, యద్లపల్లి హర్షవర్ధన్, బోనుమహంతి, జోత్స్న, తోరోతు, గణేష్, పూతిక అనూష్ మరియు అన్ని క్లాసుల లీడర్లు, టీం లీడర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు డి.రాము పర్యవేక్షణలో స్టాఫ్ సెక్రటరీ యుఎస్ఎన్ రాజు మరియు ఈ.అక్కునాయుడు, కె.అన్నారావు, జి. పరమేశ్వరరావు, ఎన్.సతీష్‌కుమార్, డి.శ్రీనివాసరావు, ఎన్.అనూ రాధ, సిహెచ్.స్వప్న, కె.నాగమణి, రికార్డ్ అసిస్టెంట్ కె.సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### కేరళ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



కేరళ వరద బాధితులకు సహాయార్థం జిల్లాల్లో యుటియఫ్ ఆగస్టు 21న విరాళాల సేకరించారు. యుటియఫ్ హక్కులు, బాధ్యతలకే పరిమితంగాకుండా సామాజికస్పృహతో పని చేస్తుంది. అందుకనే వరద బాధితులకు తమవంతు సహాయం చేయాలని ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరణకు పూనుకొన్నదని రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ తెలిపారు. కేరళ రాష్ట్రం వరదల్లో చిక్కుకుపోయి అపారమైన నష్టం జరిగినది. తోటి మానవులమైన మనం చేతనైనంత సహాయం చేసి వారిని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుందని తెలిపారు. రూ.33,602/–లు విరాళంగా సేకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి యస్.వి.సుబ్బరాజు, గౌరవాధ్యక్షుడు పి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, సి.వి.రమణ, మస్తానయ్య, మండల నాయకులు నాగేశ్వరరావు, బాబు, వీరనారాయణ, సునీల్, శివకుమార్‌రాజు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు. పెండ్లిమర్రి మండలం హవల్దార్‌పేట ఉపాధ్యాయులు, విద్యార్థులు రూ.4500/–లు విరాళాలు సేకరించారు. టి.గ్లోరిజసింత, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

### కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ




**ఎమ్మిగనూరు :** కేరళ రాష్ట్రంలో వరద బాధితులను మానవతావాదులు ముందుకొచ్చి ఆదుకోవాలని యుటియఫ్ నాయకులు జె.యల్లప్ప, ఎన్.నాగమణి, బి.రాఘవేంద్ర పిలుపునిచ్చారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో వరద బాధితులు సహాయార్థం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యల్లప్ప మాట్లాడుతూ వరదల వల్ల 400మందికిపైగా మృతి చెందగా,

సుమారు 7 లక్షలమంది నిరాశ్రయులైనారన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా పరిగణించి కేరళ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో నల్లారెడ్డి, భాస్కర్, కౌలన్న, వేణుగోపాల్, హనీఫ్, పెద్దారెడ్డి, ప్రసాద్, నాగరాజు, రామదాసు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

**విరాళాల సేకరణ**




**ప్యాపిలి :** ప్రకృతి విలాయతాండవం సంభవించి సర్వస్వం పోగుట్టుకున్న కేరళ రాష్ట్ర ప్రజలను ఆదుకోవడానికి, కేరళ వరద బాధితుల సహాయార్థం యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమం మొదటగా ప్యాపిలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభమైంది.

అనంతరం ప్యాపిలి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు ఆర్థిక సహాయం చేశారు. తర్వాత ప్రధానోపాధ్యాయురాలు చంద్ర లీలమ్మ, జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, ప్రధానకార్యదర్శి నరసింహారెడ్డి, ఆర్థిక కార్యదర్శి చిన్నపరెడ్డి, లక్ష్మినాయక్, అధ్యక్షులు రఘునాయక్, శాంతికుమార్, శాంతిప్రియ, ప్రశాంతి, లక్ష్మిదేవి, విశాలాక్షి, శాహిదా భాను, లక్ష్మిదేవి మొదలగు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ప్యాపిలి పట్టణంలో అన్ని పాఠశాలల్లో మరియు ప్రతి ఇంటికీ వెళ్ళి గ్రామ ప్రజలతో మాట్లాడి ఆర్థిక తోడ్పాటు గురించి తెలియజేశారు.

## సదస్సులు - సమావేశాలు

### కడప జిల్లా

**డిఇఓ ఆదేశాలను ఖాతరు చేయని ఎంఇఓలు**

కడప జిల్లా యుటియఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖాధికారి ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా కొంతమంది ఎంఇఓలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు. డిఇఓ ఉపాధ్యాయులను ఎవరినీ ఎంఆర్‌సి లలో వుంచరాదని, జీతాల బిల్లులు, ఇతరత్ర పనులకు ఉప యోగించకోరాదంటూ ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యం మేరకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయిన ఎంఇఓలు ఆ ఆదేశాలను పాటించకపోవడం వెనుక మర్మమేమిటని ప్రశ్నించారు.

డిఇఓ ఆదేశాలు పాటించక పోతే ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని తెలియజేశారు. అలాగే వివిధ కార్యక్రమాలకు అంటూ ఉపాధ్యాయుల దగ్గర నుండి వసూలు కార్యక్రమాలు ఆపకపోతే భవిష్యత్తులో ఉధృతమైన పోరాటాలు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.విజయకుమార్, గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, కోశాధికారి బి.హరిప్రసాద్, జిల్లా కార్యదర్శులు చెంగల్‌రాజు, సి.వి.రమణ, చెరుకూరి శ్రీనివాసులు, శశిధర్‌కుమార్, జాబీర్, మస్తానయ్య, జి.శ్రీనివాసులు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయాలి**

జిల్లా యుటియఫ్ కార్యాలయంలో జరిగిన ఆఫీసు బేరర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు యం.విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఇప్పటికీ ఏకరూప దస్తులు, పాఠ్యపుస్తకాలు ఇంకా పూర్తిగా సరఫరా చేయ లేదన్నారు. విద్యా సంవత్సరం మొదలై మూడు నెలలు ముగుస్తున్నా ఉపాధ్యాయుల కొరత తీర్చలేదన్నారు. ఉపాధ్యాయులకు సంబంధిత సర్వీస్ సాధించడంలో విఫలమైందన్నారు. దీని ఫలితంగా ఉన్నత పాఠశాలల్లో అనేక విషయ నిపుణుల పోస్టులు కొరతగా వుండి విద్యాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. నెలవారీ ప్రమోషన్లు జరిపి పోస్టులు భర్తీ చేయమని పదేపదే ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, కోశాధికారి బి.హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ కె.గంగన్న, జిల్లా కార్యదర్శులు మస్తానయ్య, సి.వి.రమణ, మహేష్‌బాబు, ప్రేమకుమార్, శ్రీనివాసులు, శ్రీనివాసులు, చెంగల్ రాజు, సహాధ్యక్షులు డి.క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎస్ రద్దు - పాతపెన్షన్ పునరుద్ధరణకై రాష్ట్ర సదస్సు**

కడప జిల్లా కార్యాలయంలో ఆగష్టు 15 జరిగిన ప్రాంతీయ సమావేశంలో 2004 తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు తీవ్ర ఆందోళనలో వున్నారని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ అన్నారు. ఉద్యోగ పదవీ అనంతరం ప్రశాంత జీవితంలో ప్రభుత్వాలు కల్లోలం సృష్టించాయన్నారు. ప్రాంతీయ పార్టీలు తమవంతు సహకారం అందించాయన్నారు. పెన్షన్ ఫండ్‌ను షేర్ మార్కెట్ జూదంలో ఒడ్డారన్నారు.

2013లో అధికారంలో వున్న కాంగ్రెసు, ప్రతిపక్షంలోని బిజెపి కుమ్మకై పిఎఫ్‌ఆర్‌డిఏ బిల్లును లోకసభ ఆమోదించింది. వామపక్ష పార్టీలు తప్ప అన్ని పార్టీలు ఏకమై బిల్లును పాస్ చేశారు. రాజకీయ పార్టీలు ఈ విధానంపై తమ వైఖరిని తెలియజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి యస్.వి.సుబ్బ రాజు, రాష్ట్ర కౌన్సిలర్ కె.గంగన్న, జిల్లా కార్యదర్శులు పి.మహేష్ బాబు, సి.వి.రమణ, మండల నాయకులు మురళి, జి.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో సన్నాహక సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

### సిపిఎస్ రద్దే లక్ష్యం



సిపిఎస్ రద్దు ఏకైక లక్ష్యంగా సమష్టి కృషి చేద్దామని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ పిలుపునిచ్చారు. ఆగస్టు 23న శ్రీకాకుళంలో ఫ్యాప్టో, ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘంల సమావేశం ఫ్యాప్టో జిల్లా కో-చైర్మన్ కొప్పల భానుమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా షేక్ సాబ్జీ మాట్లాడుతూ.... దుర్మార్గమైన సిపిఎస్ రద్దుకోసం సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా మాస్ క్యాజువల్ లీవ్ పెట్టి వేలాదిమందితో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చారు. ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని అన్ని విద్యాలయాలు కార్యాలయాలు సందర్శించి ఉద్యోగులను, ఉపాధ్యాయులను సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఫ్యాప్టో నాయకులు శెట్టి రాజశేఖర్, డి.సరస్వతి, ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ రెడ్డి మోహనరావు, పేడాడ ప్రభాకరరావు, కొమ్ము అప్పల రాజు, ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.భాస్కర రావు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్.రవీంద్ర, ఎం.వి. రమణ, కె.పద్మావతి, వి.సత్యనారాయణ, చిన్న కృష్ణం నాయుడు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దుపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి

**కొత్తూరు :** సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి దందు ప్రకాశ రావు, మండలశాఖ ప్రధానకార్యదర్శి బర్రి పురుషోత్తం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే కులమట వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. సిపిఎస్ రద్దు కోరుతూ పిఎఫ్ఆర్‌డిఏ చట్టం నుంచి రాష్ట్ర ప్రభుత్వం బయటకు రావాలని, అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నిర్వాసిత ప్రాంత పాఠశాలల్లో కనీస సదుపాయాలు కల్పించాలని కోరారు. సిపిఎస్ రద్దుపై ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని ఎంపి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు జి.మాధవ రావు, బి.చిన్నారావు, దార రాజు తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



**భీమవరం :** సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1వ తేదీన ఏలూరులో జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఫ్యాప్టో డివిజన్ కమిటీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చింది. ఫ్యాప్టో డివిజన్ కమిటీ సమావేశం యుటియఫ్ కార్యాలయంలో డివిజన్ ఫ్యాప్టో చైర్మన్ సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి.గోపీమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన ఉపాధ్యాయులందరూ సామూహికంగా సెలవులు పెట్టి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు జి.ప్రకాశం, యుటియఫ్ నాయకులు శ్రీనివాసరావు, యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామ రాజు, జిల్లా కార్యదర్శి ఎం.ఐ.విజయకుమార్, ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, మండల నాయకులు జి.అబ్రహాం, జి.సుధాకర్, టి.వెంకటేశ్వరరావు, ఏ.రామశేషుబాబు, వై.బాలస్వామి, బి.వెంకటేశ్వర్లు, కె.శ్రీరామకృష్ణప్రసాద్, కె.చంద్రరావు, పి.వి.ఆర్.ఎస్.ఎస్. సూర్యనారాయణ, జి.సూర్య సత్యనారాయణ, పి.సీతారామ్, కె. సత్యనారాయణ, సిపిఎస్ డివిజన్ కన్వీనర్ టి.సురేష్‌లు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### సిపిఎస్ రద్దుకోరుతూ కలెక్టరేట్ ముట్టడి



**నూజివీడు :** లక్షలాదిమంది ఉపాధ్యాయుల, ఉద్యోగుల జీవిత భద్రతను కాలరాస్తున్న సిపిఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తున్నట్లు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.కృష్ణసుందరరావు అన్నారు. ఫ్యాప్టో-ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ పిలుపును ఇచ్చామని, దీనిలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయా

లన్నారు. నూజివీడులో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. సన్నాహక సమావేశంలో సుందరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల భద్రత విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. సెప్టెంబర్ 1న ఉపాధ్యాయు లందరూ 'మాస్ క్యాజువల్' లీవు పెట్టి ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

ఈ కార్యక్రమంలో నూజివీడు మండలాధ్యక్షుడు సాకా రవి, జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు, ఫ్యాప్టో స్టేట్ కౌన్సిలర్ జె.రంగా రావు, నూజివీడు మండలాధ్యక్షుడు శేఖర్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, యుటియఫ్ జిల్లా మహిళా కో-కన్వీనర్ బత్తుల అనూరాధ, సీనియర్ నాయకులు పి.జగదీశ్వరరావు, బీడీ సమర్పణరావు, పిళ్లా జోజప్ప తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ముట్టడి



సిపిఎస్ విధానం రద్దుచేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి తెలిపారు. ఆగస్టు 21న ఎస్‌టియు జిల్లా కార్యాలయంలో ఫ్యాప్టో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎం.హనుమంతరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాబురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కొరకు అనేక దశలవారీ పోరాట కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తు న్నాయని తెలిపారు. ఫ్యాప్టో పక్షాన సిపిఎస్ రద్దుకోసం 12 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జాతాలు నిర్వహించుట జరిగిందని, ఆగస్టు 11న విజయవాడలో బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించుట జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టి సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే పికెటింగ్‌కు అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలిపారు.

జెఏసి సెక్రటరీ జనరల్ సిహెచ్.జోసెఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే పికెటింగ్ కార్యక్రమానికి గుంటూరు జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

జిల్లా ఫ్యాప్టో చైర్మన్ మరియు సెక్రటరీ జనరల్ ఎం.హనుమంత రావు, వి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాజిక భద్రతతో ముడిపడిన పాత పెన్షన్ పునరుద్ధరణ కొరకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టి పాల్గొనాలని, పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఫ్యాప్టో కోశాధికారి జి.శౌరిరాయలు, జిల్లా ఫ్యాప్టో కో-చైర్మన్స్ బసవ లింగారావు, ఎం.వి.ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కె.నాగమల్లేశ్వరరావు, ఎస్.రామచంద్రయ్య, కె.నరసింహా రావు, కోశాధికారి పి.సాంబయ్య, కార్యదర్శులు ఎం.సుబ్రహ్మణ్యం, వీరాజంనేయులు, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

**మంగళగిరి :**



ఆగష్టు 25వ తేదీ మంగళగిరి పెన్షనర్స్ హోమ్ నందు జరిగిన డివిజన్ సన్నాహక సమావేశంలో ఫ్యాప్టో గుంటూరు జిల్లా చైర్మన్ మరియు యు.టి.ఎఫ్.జిల్లా ప్రధాన కార్యదర్శి యం.హనుమంతరావు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమాన్ని విస్మరించాయన్నారు, లక్షల కోట్లు కార్పొరేట్లకు కట్టబెడుతూ రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉందంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నదన్నారు. సమరశీల పోరాటాల ద్వారానే మన హక్కులను సాధించుకోగల మన్నారు. సిపిఎస్ రద్దు కొరకు సెప్టెంబర్ 1 న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన డివిజన్ కన్వీనర్ కె. రవిచంద్రశేఖర్ మాట్లాడుతూ మంగళగిరి డివిజన్ లో ఉన్న కార్యకర్తలందరు వారి మండలాలలో కాంప్లెక్స్ ల వారీగా ప్రతి పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో సెలవు పెట్టించి ముట్టడికి సన్నద్ధం చేయాలన్నారు. సిపిఎస్ రద్దు కొరకు సెప్టెంబర్ 1 న జరిగే కలెక్టరేట్ ముట్టడి గోడపత్రికను అవిష్కరించారు. కార్యక్రమంలో యు.టి.ఎఫ్.జిల్లా సహాధ్యక్షురాలు శ్రీమతి.ఆదిలక్ష్మి, యం.సతీష్, శివనాగేశ్వరరావు, అడవి.శ్రీనివాసరావు,షేక్.బాజీ, కోటిరెడ్డి, పేర్రాజు,దాస్,కిషోర్, రాజు, జగదీష్,శివరామక ృష్ణ, మరియు ఫ్యాప్టో లోని ఇతర సంఘ నాయకులూ పాల్గొన్నారు.

**తుళ్లూరు :**



సి.పి.ఎస్.రద్దు చేస్తారా ప్రతిపక్షంలో కూర్చుంటారో ప్రభుత్వాలు తేల్చుకోవాలని యు.టి.ఎఫ్.జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్ అన్నారు. తుళ్లూరు మండలంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాజకీయంగా తెచ్చిన సి.పి.ఎస్.విధానం రాజకీయంగానే రద్దు కావాలన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గాలకు శాపంగా పరిణమించిన నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు.సమావేశానికి అధ్యక్షత వహించిన అడివి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ సామూహిక సెలువు పెట్టి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ముట్టడి గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో షేక్.బాజీ, వై.మెహర్ బాబా, డి.రమేష్, లాకుమాదేవి, ఉదయశ్రీ, పుణ్యవతి, నాగజ్యోతి, బి.రాజు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా

## సామూహిక సెలవు - కలెక్టరేట్ ముట్టడి



సన్నాహక సమావేశాన్ని ఫ్యాప్టో చైర్మన్ మరియు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు అధ్యక్షతన ఆగస్టు 23న జరిగింది. ఫ్యాప్టో సన్నాహక సమావేశాలు వివిధ ప్రాంతాలలో నిర్వహించాలని, ఉపాధ్యాయులచే మాస్‌క్యాజువల్ లీవు పెట్టించాలని, కలెక్టరేట్ ముట్టడిలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని నిర్ణయించడం జరిగింది.

చిత్తూరు జిల్లా

## కలెక్టరేట్ ముట్టడికి తరలిరండి




సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయడానికి జిల్లాలో పెద్దఎత్తున ఉపాధ్యాయులు తరలిరావాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లా కేంద్రంలోని యుటియఫ్ కార్యాలయంలో ఫ్యాప్టో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా చైర్మన్ పోతంశెట్టి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్‌ల ముట్టడికి ఫ్యాప్టో మరియు ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘంలు సంయుక్తగా పిలుపునిచ్చాయని అన్నారు. ఫ్యాప్టో కో-చైర్మన్ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న ఛలో పార్లమెంట్, అక్టోబర్ 23న ఛలో రాజ్‌భవన్, నవంబర్ 15న జాతీయ సార్వత్రిక సమ్మెను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ జి.వి.రమణ, నాయకులు ఎన్.గుణ శేఖర్‌రెడ్డి, ఎస్.కె.సమీర్, కె.ముత్యాలరెడ్డి, వి.లోకేష్‌బాబు, జి.రాధా కృష్ణ, ఎం.సోమశేఖర్ నాయుడు, రవి, పురుషోత్తం, రమేష్ నాయుడు, ఎస్‌పి భాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లా

## సెప్టెంబర్ 1న ఫ్యాప్టో కలెక్టరేట్ ముట్టడి



కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుకోసం సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయటానికి డిసిఇబి హాల్‌లో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫ్యాప్టో నాయకుడు బి. లక్ష్మిరాజ మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సిపిఎస్ అమలు చేసి ఉద్యోగులకు చీకటి రోజుగా, అందుకే ఆ రోజే జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ ఫ్యాప్టో కార్యక్రమంలో నాయకులు ఎస్.వి.సుబ్బరాజు, కె.బాలగంగి రెడ్డి, జి.గురవయ్య, బి.శివారెడ్డి, నరసింహారెడ్డి, సిపిఎస్ కన్వీనర్ టి.మురళీ, ఏపిసిపిఎస్ యుఎస్ అధ్యక్షుడు పి.మహేష్‌బాబు, ప్రభాకర్, ప్రసాద్‌రెడ్డి, సిపిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సిపిఎస్ కో-కన్వీనర్లు నాగేశ్వరరావు, కేశవ, సలావుల్లా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న ఫ్యాప్టో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



ఫ్యాప్టో-ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు సెప్టెంబర్ 1వ తేదీన "సామూహిక సెలవు పెట్టి" కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేయాలని కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాలు మద్ధతు తెలియజేయాలని కోరారు. సిపిఎస్ రద్దుపై కేంద్ర, రాష్ట్రంలోని అధికార పార్టీలు వారి వైఖరిని స్పష్టం చేయాలన్నారు.

కర్నూలు జిల్లా

## సెప్టెంబర్ 1న కలెక్టరేట్‌ల ముట్టడి జయప్రదం చేయండి

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో

దశలవారీ పోరాటాలలో భాగంగా సెప్టెంబర్ 1న జరిగే కలెక్టరేట్ ముట్టడికి ఉపాధ్యాయులందరూ 'మాస్ క్యాజువల్ లీవు' పెట్టి హాజరై జయప్రదం చేయాలని యుటియఫ్ నాయకులు జె.యల్లప్ప, ఎన్. నాగమణి, బి.రాఘవేంద్ర, ఎస్.దావీదు పిలుపునిచ్చారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో కలెక్టరేట్ ముట్టడి కరపత్రాలను విడుదల చేశారు.



ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు సిపిఎస్ రద్దుపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్లారెడ్డి, ప్రసాద్, కౌలన్న, రాజు, సుధాకర్, పాపయ్య, పెద్దారెడ్డి, లక్ష్మన్న, రంగన్న, నాగేశ్వర రావు, రామమోహన్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### పింఛన్ భిక్ష కాదు... ఉద్యోగుల హక్కు...



**గుంతకల్లు :** ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న సిపిఎస్ విధానంతో ఉద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, పింఛన్ భిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు అని ఫ్యాప్టో కో-చైర్మన్, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య అన్నారు. ఆగస్టు 26న స్థానిక సర్వేపల్లి రాధాక్రిష్ణ మున్సిపల్ హైస్కూల్‌నందు ఉపాధ్యాయుల సమావేశం యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.శ్రీనివాస్‌లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఫ్యాప్టో కో-చైర్మన్ రమణయ్య హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేయాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ముట్టడిని చేపట్టామన్నారు. ఈ సమావేశంలో ఫ్యాప్టో నేతలు ఎస్.రామాంజి నేయులు, పి.బాషా, హనుమంతు, మోహన్, చౌడప్ప, రామాంజి నేయులు, రవిప్రసాద్, యల్లన్న, రాఘవేంద్ర, ప్రతాప్, రాజ్‌కుమార్, కల్పన, అనురాధ, నాయకులు రామచంద్రుడు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### సెప్టెంబర్ 5న సిపిఎస్ రద్దుకు ఛలో ఢిల్లీ



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో సెప్టెంబర్ 3న జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సెప్టెంబర్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం జయ ప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని రద్దుచేసి ఉద్యోగులు, ఉపాధ్యా యులకు సిపిఎస్ శాపవిముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, కె.గంగన్న, ఇబ్రహీం, లక్ష్మినారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### మోడల్ స్కూల్ హాస్టల్స్‌కు పిజిటిలను వార్డన్లుగా నియమించరాదు



మోడల్ స్కూల్స్‌కు అనుబంధంగా వున్న హాస్టల్స్‌కు వార్డన్‌లుగా పిజిటిలను నియమించరాదని యుటియఫ్, ఏపిఎంఎస్‌టిఎఫ్ ఆధ్వర్యం లో ఆగస్టు 8న జిల్లా విద్యాశాఖాధికారికి హాస్టల్స్ ప్రారంభించడము మంచిదే. అయినప్పటికి వార్డన్లుగా రెగ్యులర్ పిజిటిలను నియమించడం వల్ల విద్యాబోధన కుంటుపడుతుందని, అలాగే వార్డెన్లుగా చార్జ్ తీసుకొని వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామనడం అన్యాయమని, గత సంవత్సరం కూడా దీన్ని వ్యతిరేకించామని, ఈ సంవత్సరం కూడా దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అలాగే మోడల్ స్కూల్స్ ఏడి కొన్ని పాఠశాలల్లో తరుచుగా విజిట్స్ చేస్తూ, మహిళా ఉపాధ్యాయినీల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నారని, అతని ప్రవర్తన మార్చుకొమ్మని తెలిపాలని డిఇఓ తెలిపారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, ఏపి ఎంఎస్‌టిఎఫ్ ప్రధానకార్యదర్శి రమేష్ కుమార్‌లు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యులరైజేషన్, మెడికల్, మెటర్నీటీ బిల్లులు చెల్లింపు, పిఆర్‌సి బకాయిల చెల్లింపు, వివరాలు ఎస్ఆర్‌లో నమోదు, రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జీతాల బిల్లులు ప్రతినెలా 28వ తారీఖులోపు హెడ్ ఆఫీస్‌కు పంపాలని, పాఠ్య పుస్తకాలు అన్ని టైటిల్స్ సరఫరా చేయాలని డిఇఓని కోరడమైనది. అన్ని సమస్యలను పరిష్కరిస్తానని డిఇఓ హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు జిల్లా అధ్యక్షులు నరసింహులు, కోశాధికారి ప్రతాప్‌రెడ్డి, ఆడిట్ మెంబర్ గాయత్రి, స్టేట్ కౌన్సిలర్ రాణా ప్రతాప్ మరియు 15మంది మహిళా ఉపాధ్యాయినీలు హాజరుకావడం జరిగింది.

# సెప్టెంబర్ 1 కలెక్టరేట్‌ల ముట్టడి

### శ్రీకాకుళం జిల్లా

**సిపిఎస్ రద్దు చేస్తారా? గద్దె దిగుతారా?**

ఫ్యాప్టో–ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో వేలాదిమంది మాస్ క్యాజువల్ లీవ్స్ పెట్టి పాఠశాలలు మూసివేసి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాప్టో ఉద్యమానికి భయపడి ముందస్తుగా మండలాల్లో ఉపాధ్యాయులను అరెస్టు చేయడంతోబాటు శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి వస్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేశారు. అయినప్పటికి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకొని శ్రీకాకుళం నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారు.

సిపిఎస్‌ను రద్దుచేస్తారా? గద్దె దిగుతారా? అణచివేతతో ఉద్యమాలను ఆపలేరని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోయే ఎన్నికలలో ఉపాధ్యాయుల, ఉద్యోగుల సత్తా ఏమిటో చూపుతామని ఉపాధ్యాయులు నినదించారు.

జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు గొంటి గిరిధర్, ఎం.వాగ్దేవి, ఫ్యాప్టో నేతలు సరస్వతి, సన్నశెట్టి రాజశేఖర్‌లు అరెస్టు అయ్యారు.

జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ చలపతిరావు, సెక్రటరీ జనరల్ రెడ్డి మోహన రావు ఆధ్వర్యంలో జరిగిన పికెటింగ్‌నకు ఏపి ఎన్జీవో జెఏసి నాయకులు హనుమంతు సాయిరాం సంఘీభావం ప్రకటించారు.

పికెటింగ్ కార్యక్రమంలో పాల్గొని అరెస్టు అయినవారిలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, ఫ్యాప్టో నాయకులు కె.పద్మావతి, కొప్పల భానుమూర్తి, కె.అప్పలరాజు, పి.కృష్ణారావు, ఎస్.వి.రమణ, వి.సత్యన్నారాయణ, పేడాడ దాలి నాయుడు, ఎం.వి.రమణ, అచ్చుతరావు, కె.పాపారావు, మల్లేశ్వర రావు, ఏ.రామారావు, గోవిందరాజు, మురళీబాబు, ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.భాస్కరరావు, రాష్ట్ర నాయకులు పి.మురళి, పూర్ణచంద్రరావు, అనిల్ కుమార్, బమ్మిడి శ్రీరామమూర్తి, పి.అప్పారావు, బి.ధనలక్ష్మి, బి.చిట్టిబాబు, కె.రామలక్ష్మి, ఎల్.బాబు రావు, జి.సురేష్, అన్నాజీ, సూర్యప్రకాష్, చినబాబు, చంద్రరావు, డి.ప్రకాశరావు, గౌరినాయుడు, కృష్ణయ్య, వైకుంఠరావు, సూర్య నారాయణ, సుశీల, పి.లక్ష్మణరావు, కామేశ్వరరావు, హెచ్.వి. సత్య న్నారాయణ, నవీన్, పాపినాయుడు, రవికుమార్, బాలాజీరావు, శారద తదితరులు ఉన్నారు.

### విజయనగరం జిల్లా

**సిపిఎస్ విధానం రద్దుకు గర్జించిన ఉపాధ్యాయులు**

విజయనగరం జిల్లాలో సెప్టెంబర్ 1న జరిగిన కలెక్టరు కార్యాలయం ముట్టడి అత్యంత జయప్రదంగా జరిగింది. జిల్లా నలు మూలలనుండి ఉదయం 8:30 గంటలకే ఉపాధ్యాయుల, ఉద్యోగులు చేరుకుని బైఠాయించారు. జిల్లా కలెక్టరు కార్యాలయానికి గల 2 ప్రధాన గేట్లు, ఒక మినీ గేట్ల ముందు వేల సంఖ్యలో బైఠాయించారు. వాహనాల్లో, రైళ్లలో చేరుకుని నినాదాలతో దద్దరిల్లింది. జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ కె.శేషగిరి, సెక్రటరీ జనరల్ ఈశ్వరరావుల ఆధ్వర్యంలో మాస్ క్యాజులవల్ సెలవు పెట్టించడం, కలెక్టరు కార్యాలయానికి తరలించడంలో యుటియఫ్ శ్రేణులు అలుపెరగని శ్రమ చేశారు. దాదాపు 5వేలపై చిలుకు ఉపాధ్యాయులు, ఉద్యోగులతో ముట్టడి జరిగింది. ముట్టడి జయప్రదానికి చేసే కృషిని శేషగిరి కార్యక్రమంలో వివరించారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పొట్టకొట్టే సిపిఎస్ విధానం రద్దయ్యేంతవరకు పోరాటం ఉధృతం చేస్తామని, సెప్టెంబర్ 6 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి రద్దుకు తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సిపిఎస్ విధానం రద్దుకోసం మొదటి నుండి పార్లమెంట్ లోపల, బయట అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని, ప్రత్యక్ష పోరాటాలు మద్దతుగా చేపడతామని సిపిఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని సూర్య నారాయణ ముట్టడినుద్దేశించి మాట్లాడారు. ఏఐటియుసి నాయకులు వి.కృష్ణంరాజు పోరాటానికి మద్దతు పలికారు.

ఈ పోరాటానికి సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని ఏపి ఎన్‌జిఓలు జిల్లా ప్రధానకార్యదర్శి రమణమూర్తి, కమర్షియల్ టాక్స్ ఎంప్లాయీస్ నాయకులు సురేష్, ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు యుగంధర్, బహుజన్ టీచర్ల సంఘం నాయకులు శ్రీనివాస్, ఉద్యోగ సంఘ నాయకులు పలువురు పాల్గొన్నారు.

జిల్లాలో గుమ్మలక్ష్మీ పురం, కురుపాం మండలాల నుండి బయలు దేరిన ఉపాధ్యాయులను మార్గమధ్యలోనే పోలీసులు అడ్డుకున్నా, అవాంతరాలను చేదించుకుని ఉత్సాహంతో పాల్గొన్నారు.

జిల్లాలో 6700మంది ఉపాధ్యాయులు మాస్ క్యాజువల్ లీవులు పెట్టారు. మహిళా ఉపాధ్యాయులు 1000కిపైగా పాల్గొన్నారు. ఒకపూట పరిపాలన పూర్తిగా స్తంభించిపోయింది. ప్రధాన నాయకత్వాన్ని, మహిళా టీచర్లను, శ్రేణులను పోలీస్ స్టేషన్లకు తరలించారు. పోలీస్ స్టేషన్లలో పోరాటం కొనసాగించారు.

ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు శ్యామ్, బుకారి బాబు, గోవింద నాయుడు, శ్రీనివాసరావు, అమర్‌నాథ్, సన్యాసిరాజు, వెంకట నాయుడు, జె.సి.రాజులతోపాటు యుటియఫ్ జిల్లా నాయకులు ఎ. శివవర్మ, కష్ణారావు, ఎస్.మురళీమోహన్, జి.నిర్మల, రమేష్ పట్నాయక్, ఎన్.శ్రీరాములు, టి.రమేష్, సత్యశ్రీనివాస్, ఎం.అప్పల నాయుడు, వై.స్వామినాయుడు, పి.శ్రీను, పి.మధు సూధనరావు, వి.ప్రసన్నకుమార్, పి.లక్ష్మణ, బి.విజయ్‌కుమార్, నాగరాజు, రాధా భవానీలు పాల్గొన్నారు.

### విశాఖపట్నం జిల్లా

## కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక (ఫ్యాప్టో) ఆధ్వర్యాన సెప్టెంబర్ 1న చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఉదయం 9:30 గంటలకే ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ రోడ్డు గుండా వచ్చి కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు సిద్ధపడ్డారు. దీనికి పోలీసులు అనుమతించలేదు. కొంతసేపు పోలీసులతో ఫ్యాప్టో నేతలు వాగ్యుద్ధానికి దిగారు. అయినా పోలీసులు అనుమతి ఇవ్వకుండా ఫ్యాప్టో నేతలను అరెస్టుచేసి అప్పటికే సిద్ధం చేసిన వాహనాల్లో పోలీసు స్టేషన్లకు తరలించారు. అరకు ప్రాంతం నుంచి ముందు రోజు రాత్రి నగరానికి వచ్చిన గిరిజన ప్రాంత ఉపాధ్యాయులు కలెక్టరేట్ ప్రవేశ మార్గం వద్దకు చేరుకుని లోపలికి వెళ్లే ప్రయత్నం చేయగా వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. కలెక్టరేట్ చుట్టు పక్కల ఉన్న అన్ని మార్గాల్లో మోహరించిన పోలీసులు పికెటింగ్‌కు తరలి వస్తున్న ఉపాధ్యాయులను ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. కొందరు ఉపాధ్యాయుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు.

మహిళా పోలీసులను అధికంగా వినియోగించారు. ఉదయం 11.30 గంటల వరకు కలెక్టరేట్‌కు వస్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేస్తూనే ఉన్నారు. కలెక్టరేట్ మార్గంలోనూ, జిల్లా పరిషత్ మార్గంలో నూ నడిచి వచ్చే ప్రతి వ్యక్తిని ప్రశ్నిస్తూ, వారు ఉపాధ్యాయుడు అని చెప్పటమే తడవుగా బలవంతంగా చేతులు పట్టుకుని తమ వెంట లాక్కుని వెళ్లి అరెస్టులు సాగించారు. జిల్లా వ్యాపితంగా సుమారు 4వేలమంది ఉపాధ్యాయులు సామూహికంగా సెలవులు పెట్టి కలెక్టరేట్ ముట్టడికి సిద్ధపడ్డారు.

అరెస్టు అయిన వారిలో జిల్లా ఫ్యాప్టో ప్రధానకార్యదర్శి కె.కె.జాజులు, చైర్మన్ వెంకటపతిరాజు ఉన్నారు. వీరితోపాటు ఫ్యాప్టో జిల్లా నాయకులు వై.ఆర్.కె.ప్రసాద్, టి.త్రినాథ్, మధు, ధర్మేంద్ర రెడ్డి, జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.పి.నాయుడు, లలిత, ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.వెంకటపతిరాజు, యుటియఫ్ ప్రధానకార్యదర్శి కె.కె.జాజులు మాట్లాడు రాష్ట్రంలో సిపిఎస్ అమలు దినమైన సెప్టెంబర్ 1ని చీకటి దినంగా భావిస్తున్నట్లు చెప్పారు. సిపిఎస్‌ను రద్దుచేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, లేకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఫ్యాప్టో చేపట్టిన ముట్టడి కార్యక్రమానికి ఏపిజెఏసి మద్దతు తెలిపింది.

### తూర్పుగోదావరి జిల్లా

## సిపిఎస్ రద్దు కోరుతూ కలెక్టరేట్ ముట్టడి

ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో), ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ముట్టడి కార్యక్రమం విజయవంత మైంది. జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన సిపిఎస్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనకు జెఏసి నాయకులు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఉదయం 8 గంటలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులు మధ్యాహ్నం 1 గంట వరకూ ముట్టడిలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలంతా శాసన మండలి వెల్‌లోకి వెళ్లి సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఫ్యాప్టో పోరాటానికి తన సంపూర్ణ మద్దతును తెలిపారు. భవిష్యత్‌లో ఉద్యోగులు చేపట్టే పోరాటాల్లో తాము కూడా పాల్గొంటామని చెప్పారు.

జెఏసి పూర్వ సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు, ఫ్యాప్టో చైర్మన్ డి.వి.రాఘవులు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకూ ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తక్షణం సిపిఎస్‌ను రద్దు చేయాలని పార్లమెంట్‌లోనే తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. 14 యేళ్లుగా సిపిఎస్ రద్దు కోసం పోరాటం చేస్తుండగా ప్రభుత్వాలు పట్టించుకోవడం దారుణ మన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆలిండియా సంఘం పిలుపు మేరకు సెప్టెంబర్ 5న 'ఛలో పార్లమెంట్' కార్యక్రమం నిర్వహిం చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే అక్టోబర్ 23న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామన్నారు. నవంబర్ 15న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెచేసి తమ ఆందోళన తీవ్రతను చూపుతా మన్నారు. అలాగే డిసెంబర్ 31లోపు సిపిఎస్ రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేసి ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేస్తూ ఏపి అసెంబ్లీలో తీర్మానం చేయకపోతే పెద్దఎత్తున ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తాము అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేస్తామని కొన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే హామీలు ఇస్తున్నారన్నారు. అయితే అధికారంలో ఉన్న పార్టీలు కూడా తమ విధానాలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్. ప్రసాద్, జెఏసి చైర్మన్ బూరిగ ఆశీర్వాదం, యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, ఫ్యాప్టో కార్యదర్శి దొరబాబు, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ ముట్టడి సందర్భంగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కామేశ్వరరావు, ఫ్యాప్టో చైర్మన్ డి.వి.రాఘవులు సహా మరో నలుగురిని కాకినాడ రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేసి అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.

### పశ్చిమగోదావరి జిల్లా

## గురువుల కన్నెర్ర

రాష్ట్రంలో సిపిఎస్‌ను అమలు చేస్తూ తీసుకువచ్చిన జిఓలు 653, 654, 655ను రద్దుచేసి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తారా... లేక గద్దెదిగుతారా అంటూ సెప్టెంబర్ 1న ఫ్యాప్టో, ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడిలో ఉపాధ్యాయులు కదంతొక్కారు. ఎన్నడూ లేనివిధంగా జిల్లాలో పనిచేస్తున్న 14వేలమంది ఉపాధ్యాయుల్లో 9,200మంది

ఉపాధ్యాయులు సెలవు పెట్టి ఆందోళనలో పాల్గొనడంతో పోలీసులు సైతం కంగుతిన్నారు. ఉపాధ్యాయులను ఏలూరు చేరకుండా నిలువరించాలని ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ పాచికపారలేదు. ఉదయం 10 గంటలకు వివిధ మార్గాల్లో కలెక్టరేట్‌కు చేరుకున్న వేలాదిమంది ఉపాధ్యాయులు మూడు వైపులుగా ఉన్నదారుల నుంచి నినాదాలు చేసుకుంటూ కలెక్టరేట్‌లోకి చొచ్చుకొచ్చారు. ఉద్యమకారులను లోనికి రాకుండా పోలీసులు ఏర్పాటుచేసిన భారికేడ్‌లను సైతం లెక్కచేయకుండా ఉద్యోగులు జెండాలను చేతబట్టి కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా ఉపాధ్యాయులను అడ్డుకునేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. గేట్లు ఎక్కి మరీ లోపలికి దూకి లోపల గేటుకు వేసిన గడియ తీయడంతో వేలాదిమంది కలెక్టరేట్ లోపలికి దూసుకువచ్చారు. ఉపాధ్యాయుల నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణమంతా దద్దరిల్లింది. మహిళా ఉపాధ్యాయులు సైతం వేలసంఖ్యలో పాల్గొనడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ దేశంలో 56 లక్షలమంది, రాష్ట్రంలో 1,86,000మంది సిపిఎస్ స్కీమ్‌లో ఉన్నారన్నారు. ఈ స్కీమ్ ద్వారా ఉద్యోగి వేతనంలో 10% మినహాయించి, దాన్ని షేర్‌మార్కెట్లో పెట్టుబడిగా పెడుతున్నారన్నారు. ప్రజల సొమ్మును ప్రభుత్వ భాగస్వామ్యంగా మరో 10% షేర్‌మార్కెట్‌లో జమచేస్తారన్నారు. ఈ క్రమంలో మన రాష్ట్రానికి సంబంధించి రూ.14వేలకోట్లు షేర్ మార్కెట్‌లో ఉన్నాయన్నారు. ఇప్పుడు సిపిఎస్ విధానాన్ని రద్దుచేస్తే ఈ డబ్బు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమవుతుందన్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ గత 14 సంవత్సరాలుగా తాము సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పోరాటాలు చేస్తున్నామన్నారు.

ఇటీవల తమ పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని, అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రకటించాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం సిపిఎస్ విధానానికి అనుకూలమైతే ఇచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టాలని, ఎవరైతే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసేందుకు అసెంబ్లీలో ఓట్లు వేస్తారో వారికే వచ్చే ఎన్నికల్లో తాము మద్దతిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 5వ తేదీన ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం అప్పటికీ స్పందించకపోతే నవంబర్ 15వ తేదీన సమ్మెకు దిగుతా మని హెచ్చరించారు.

ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.గోపీమూర్తి, సెక్రటరీ బి.ఎ.సాల్మన్‌రాజు, కో–చైర్మన్ జి.కృష్ణ, నారాయణ, కె.నరహరి, ట్రెజరర్ జి.వెంకటేశ్వరరావు, కార్యదర్శులు ధర్మరాజు, రాజబాబు, రాజేంద్రప్రసాద్, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్, ఫ్యాప్టో నాయకులు ఎల్.సాయిశ్రీనివాస్, సిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు వీరవల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులంతా మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తారా... గద్దెదిగుతారా అంటూ ప్రభుత్వానికి అల్టిమేటం జారీచేశారు.

కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో, సిపిఎస్ ఉద్యోగ సంఘం నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడికి సిపిఎంతో పాటు జిల్లా జెఎసి, సిఐటియు, ఐఎఫ్‌టియు మద్దతు తెలిపాయి.

**కృష్ణా జిల్లా**

## సిపిఎస్‌ను రద్దు చేస్తారా? గద్దె దిగుతారా?

సిపిఎస్ అంతం ఉద్యోగుల పంతం.. సిపిఎస్ రద్దు చేస్తారా.. దిగిపోతారా.. సిపిఎస్ రద్దు చేసిన వాళ్లకే వచ్చే ఎన్నికల్లో మద్దతు తెలుపుతాం.. అంటూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో వేలాది మంది ఉపాధ్యాయులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఉదయం 9 గంటలకే ఉద్యోగులు పెద్దఎత్తున కలెక్టరేట్‌కు చేరుకొని కలెక్టరేట్ ఉద్యోగులను లోపలికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ముట్టడిని అడ్డుకోవడానికి పెద్దఎత్తున పోలీసు బలగాలు మోహరిం చాయి. అయినా ఉద్యోగులు వెనుకంజ వేయకుండా కదం తొక్కారు. దీంతో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావుతో పాటు యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.పి.మనోహర కుమార్, కె.ఎ.ఉమామహేశ్వర రావుతో పాటు ముట్టడికి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన సిఐటియు తూర్పు కృష్ణా ప్రధాన కార్యదర్శి వై.నరసింహారావు, పట్టణ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యంతో పాటు ఫ్యాప్టో కన్వీనర్ కొమ్ము ప్రసాద్, నాయకులు ఆర్.వరుణ్ కుమార్, శరత్‌చంద్రతో పాటు వందలాది మంది ఉపాధ్యాయులను అరెస్టు చేసి చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా ముట్టడికి సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1.86 లక్షల మంది ఉద్యోగులు సిపిఎస్ ఉచ్చులో ఇరుక్కుపోయారన్నారు. ఇందులో పోలీసులు 29 వేల మంది ఉన్నారని గుర్తుచేశారు. సిపిఎస్ రద్దు చేసేంత వరకు జరిగే పోరాటాలకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పూర్తి మద్దతు ఉంటుంద న్నారు. సెప్టెంబర్ 1వ తేదీనే సిపిఎస్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారని అందువల్లే ఈ రోజును చీకటిరోజుగా అభివర్ణిస్తున్నామన్నారు. సిపిఎస్ విధానం దుర్మార్గమైన చర్య అని దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. సిపిఎస్ రద్దుకు ఈ నెల 6 నుండి జరిగే శాసనమండలిలో ప్రతిరోజూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఆందోళన తెలియజేస్తారన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణ సుందర రావు మాట్లాడుతూ సిపిఎస్ అంతమయ్యేవరకు పోరాటం చేస్తామని, రాబోయే రోజులలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. ఫ్యాప్టో కన్వీనర్ కొమ్ము ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానం రద్దయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, ఫ్యాప్టో నాయకులు కె.ఎ.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా అనేక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఫలాలు ఒక్కొక్కటి తీసేస్తూ నేటి పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రపంచబ్యాంకు విధానాలు, కార్పొరేట్ పద్ధతులు నేటి ఉద్యోగులకు శాపంగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యోగ జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.పి.మనోహర కుమార్ మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగుల హక్కు అని, పోరాడి సాధించుకున్న పెన్షన్‌ను తొలగించడం దారుణమన్నారు. పదవీ

విరమణ అనంతరం పెన్షన్ ఉండాలనే సుప్రీంకోర్టు తీర్పును పాలకులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. 2004 తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంత జీవితాన్ని అనుభవించే ఉద్యోగుల జీవితాల్లో కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు కల్లోలం సృష్టించాయన్నారు. దీనికి ప్రాంతీయ పార్టీలు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నాయని మండిపడ్డారు. ఉద్యోగుల పెన్షన్ ఫండ్‌ను షేర్ మార్కెట్ జూదంలో పెట్టి ఉద్యోగుల కుటుంబాల్లో కల్లోలం సృష్టించారన్నారు. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానం రద్దు చేయాలని లేదంటే రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ముట్టడికి సంఘీభావం తెలిపిన సిఐటియు తూర్పుకృష్ణా ప్రధాన కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ పాలకపక్షాలు కార్మికులతో పాటు ఉద్యోగులపై కక్ష కట్టాయని ఆరోపించారు.

సిపిఎస్ రద్దు కొరకు జరిగే పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం తదితరులు సంఘీభావం తెలిపిన ఈ ముట్టడిలో సిపిఎస్ ఉద్యోగ సంఘ నాయకులు పి.సత్యనారాయణ, పి.శోభన్ బాబు, కృష్ణమూర్తి, అక్బర్‌ఖాన్‌తో పాటు వేలాది మంది ఉపాధ్యాయులు, సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### సిపిఎస్ రద్దు డిమాండ్‌తో హోరెత్తిన కలెక్టర్ కార్యాలయం

కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేయాలనే డిమాండ్‌తో ఫ్యాప్టో-ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కలెక్టరేట్ కార్యాలయ ముట్టడి కార్యక్రమంతో కలెక్టర్ కార్యాలయం స్థంభించింది. సెప్టెంబర్ 1 ఉదయం 9:30 గంటలకే కలెక్టర్ కార్యాలయ గేటుముందు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. గుంటూరు జిల్లా మొత్తం 8700మంది ఉపాధ్యాయులు ఏపి టెల్‌లో మాస్ క్యాజువల్ లీవు పెట్టారు. దాదాపు 5వేలమంది ఉపాధ్యాయులతో కార్యాలయం హోరెత్తింది. సిపిఎస్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సిపిఎస్‌ను రద్దుచేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని రద్దు చేయాలని, పెన్షన్ ఉద్యోగుల హక్కు అని నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్‌ను రద్దుచేస్తూ తీర్మానం చేయకపోతే, ఛలో అసెంబ్లీకి కూడా పిలుపునిస్తామని, ఇది 1,86,000మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యని, దీనిని పరిష్కరించకుండా తాత్సారం చేయడం, తమ వైఖరి ఏమిటో రాష్ట్ర ప్రభుత్వం చెప్పకుండా పోలీసులను ఉపయోగించి ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు.

జెఏసి సెక్రటరీ జనరల్ సి.హెచ్.జోసెఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ, ప్రజా సేవలో నిరంతరం మునిగి ఉండే ఉద్యోగులు, ఈ రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు పెన్షన్ లేకుండా బాధలు పడడం సరైన విధానం కాదన్నారు.

ఏపిఎన్‌జిఓ అధ్యక్షులు, జెఏసి గుంటూరు జిల్లా చైర్మన్ ఎస్.కె. బాజీత్ మాట్లాడుతూ 30 సం॥లు సర్వీస్‌చేసిన తరువాత ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానానికి నిదర్శనమని అన్నారు.

శాసనమండలి మాజీ సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పెన్షన్ భిక్ష కాదు - ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసినా, ఉద్యోగులు ఆందోళన చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని, కార్పొరేట్లకు సేవచేస్తూ పెన్షన్ నిధులను షేర్ మార్కెట్‌కు మళ్ళిస్తున్నారని విమర్శించారు. వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ప్రతాప్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులు మరణించిన సమయంలో వారి కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, ప్రజలకు సేవచేసి రోడ్డునపడాల్సిన దుస్థితి దాపురించిందని, అందువల్ల సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎం.హనుమంతరావు ఈ ముట్టడి కార్యక్రమానికి అధ్యక్షత వహించి నడిపారు. సెక్రటరీ జనరల్ వి.వి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా కో-చైర్మన్లు కె.బసవలింగారావు, ఎం.వి.ప్రసాద్, కోశాధికారి పి.సాంబయ్య, కార్యదర్శులు కె.వీరాంజనేయులు, ఎం.సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.నాగమల్లేశ్వరరావు, ఎస్.రామచంద్రయ్య, ఎస్‌డి. చాంద్ బాష, కె.నరసింహారావుతోపాటు, రాష్ట్ర ఫ్యాప్టో కోశాధికారి జి.శౌరి రాయలు, ఏపిఎన్‌జిఓల జిల్లా ప్రధానకార్యదర్శి రాంబాబు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఫ్యాప్టో నాయకులు ఆర్.బుర్రియ్య, నేతాంజనేయప్రసాద్, ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తిరుమలరెడ్డి, హలి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

### కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ముట్టడికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీగా తరలివచ్చారు. ప్రకాశం భవనం వద్ద ఉదయం 9 గంటలకే ఉపాధ్యాయులు రెండు గేట్ల వద్ద బైటాయించారు. అధికారులను ఎవరిని లోపలికి వెళ్ళకుండా నిర్బంధించారు. ప్రకాశం మొదటి గేటు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఉపాధ్యాయులు కూర్చొని సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మూడు గంటల పాటు ముట్టడి సాగింది. నినాదాలు చేస్తూ ఉపాధ్యాయులు చర్చి సెంటర్‌కు చేరారు. అక్కడ మానహారం చేశారు. ప్రధాన సెంటర్ కావడంతో వాహనాల రాకపోకలు అరగంటకుపైగా నిలిచి పోయాయి. పోలీసులు అరెస్టులకు దిగారు. ఒక్కొక్కరిని ఈడ్చేశారు. పోలీసుల వాహనాల్లో ఎత్తిపడేశారు. పోలీస్ వాహనం టుటౌన్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లేమార్గంలో మహిళా ఉపాధ్యాయినీలు రోడ్డుపైనే కూర్చొని వాహనాన్ని అడ్డుకున్నారు. మిగిలిన ఉపాధ్యాయులు సైతం ఆ మార్గాన్ని దిగ్బంధించారు. 10 నిమిషాల పాటు వాహనాన్ని నిలిపేశారు. పోలీసులు మరో మార్గంలో వాహనాన్ని తరలించారు.

ముట్టడి కార్యక్రమానికి ఫ్యాప్టో చైర్మన్, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా జెఏసి చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎస్ విధానంపై ప్రభుత్వం మొండి వైఖరి అవలం భిస్తోందని మండిపడ్డారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. పింఛన్ ఉద్యోగులకు భిక్ష కాదని, ఉద్యోగి భద్రత, సామాజిక హక్కు అని సుప్రీంకోర్టు చెప్పిన తీర్పును ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపిలు సిపిఎస్‌ను కొనసాగించాలని కోరటం దుర్మార్గమైన చర్యని వారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెబుతామని అన్నారు. ఏపి ఎన్జీవో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కె.శరత్ బాబు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు ఒక్కరోజు అధికారంలో ఉంటే జీవితాంతం పింఛన్ పొందుతున్నారని, 30-40 సంవత్సరాలు ఉద్యోగాలు చేసే ఉద్యో గులకు పింఛన్ తొలగించటం దుర్మార్గమైన చర్యని ఆగ్రహించారు.

యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎస్ విధానంతో ఉపాధ్యాయులు బలైపోతున్నారని, రిటైరైనా, చనిపోయినా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్ర బాధ్యులు రవిచంద్ర ప్రసంగించారు.

**నెల్లూరు జిల్లా**

### విజయవంతమైన కలెక్టరేట్ ముట్టడి

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేసిన రోజైన సెప్టెంబర్ 1న చీకటిదినంగా ప్రకటిస్తూ ఫ్యాప్టో-ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు నెల్లూరు జిల్లా 'కలెక్టరేట్ ముట్టడి' విజయవంతమైంది. జిల్లా నలుమూలలనుండి 4000మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొన్నారు. ఉదయం 8:30 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకున్న వేలాదిమంది ఉపాధ్యాయులను అరెస్టు చేయలేక పోలీసులు వెనుదిరిగారు. మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పికెటింగ్ కార్యక్రమం జరిగింది.

ఈ పికెటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో ఈ జిల్లా ఉపాధ్యాయుల పోరాట ఫలితంగా ఉపాధ్యాయ బదిలీల్లో కౌన్సిలింగ్ విధానం వచ్చిందని, మరో పోరాట ఫలితంగా అప్రెంటీస్ విధానం రద్దుచేసుకున్నామని, కొంతమంది సమస్య అయినా అందరూ కలిసి రావడం ఉపాధ్యాయ ఉద్యమ వారసత్వమని, సిపిఎస్ రద్దుపై అనేక పార్టీలు తమ వైఖరి ప్రకటిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీకూడా తన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగుల, ఉపాధ్యాయుల అందరి సమస్య అయిన ఉపాధ్యాయ పోరాట వారసత్వాన్ని ఫ్యాప్టో ముందుకు తీసుకొని పోతుందని, రాబోవు సంవత్సర కాలంలో ఎన్ని సమస్యలు ఉన్నా సిపిఎస్ రద్దే తమకు ప్రధాన సమస్యని, మనం ఎవరికి వ్యతిరేకంకాదు సిపిఎస్‌కు తప్ప. రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ రద్దుకై ప్రధాన చర్చ జరగాలని, రాష్ట్రం అనేక విషయాల్లో కేంద్రంలో పోరాడినట్లే పిఎఫ్ఆర్‌డిఏ చట్టం నుండి వైదొలిగేందుకు ఉద్యమించాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో నిర్ణయించిన పోరాటాల్లో ఎంతదూరమైన కలిసి నడుస్తామని తెలియజేశారు.

జిల్లా ఫ్యాప్టో చైర్మన్ మరియు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో 90%మంది ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టారని, ఈ కలెక్టరేట్ ముట్టడిని చూసైనా ప్రభుత్వం స్పందించాలని హెచ్చరించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కలెక్టరేట్ కార్యాలయాలు మూతపడ్డాయని సుమారుగా లక్షమంది ఉపాధ్యాయులు సెలవులు పెట్టి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, పాలకులు ఇప్పటికైనా స్పందించకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని, అన్నింటిలో నేను ముందుండాలనే మన ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దు చేయించడంలో దేశంలో ముందుండాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య మాట్లాడుతూ ప్రపంచబ్యాంక్ విధానాలు అమలుచేస్తున్న ప్రభుత్వాలు కూలిపోతున్నాయని, ఇప్పటికైనా కళ్ళు తెరిచి సిపిఎస్ రద్దుచేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ గౌరవాధ్యక్షులు ఎస్.వి.సుబ్బారావు, సహాధ్యక్షులు వి.రమాదేవి, జిజె రాజశేఖర్, కోశాధికారి వి.వి.శేషులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.చంద్రశేఖర్, సిహెచ్.శ్రీహరి, టి.వాసుదేవరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు రెండు బ్యాచ్‌లుగా దక్షిణం, తూర్పుగేట్ల వద్ద నినాదాలు ఇస్తూ కీలకపాత్ర పోషించారు.

**చిత్తూరు జిల్లా**

### కిక్కిరిసిన కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా దాదాపు 9,334మంది ఉపాధ్యాయులు సామూహికంగా సెలవుపెట్టి జిల్లా నలుమూలాలలనుంచి భారీ ఎత్తున కలెక్టరేట్‌కు చేరుకున్నారు. వారి రాకతో కలెక్టరేట్ పరిసర ప్రాంతాలన్నీ కిక్కిరిసి పోయాయి. వారు కలెక్టర్ కార్యాలయం రెండు ప్రధాన గేట్లను ముట్టడించారు. ఎవరినీ లోనికి రానీయకుండా అడ్డుకున్నారు. రాస్తారోకో చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అనుమతించకపోవడంతో కాసేపు వాగ్వివాదం జరిగింది. ఇలా సాయంత్రం మూడు గంటల వరకు ముట్టడిని నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు తండోపతండాలుగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. ఉదయం 7 గంటల నుంచే వీరి రాక ప్రారంభమైంది. ఇలా మధ్యాహ్నం వరకూ వస్తూనే ఉన్నారు. రాగానే సంఘం నాయకుల సూచన మేరకు దుయం తొమ్మిది గంటలకు కలెక్టరేట్ రెండు ప్రధాన రహదారులనూ దిగ్బంధించారు. ఎవరినీ లోనికి అనుమతించలేదు. దీంతో కలెక్టరేట్ సిబ్బంది గేటు వద్ద నిలబడిపోయారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో డిఆర్ఓ నాయకులతో చర్చించారు. కలెక్టరేట్‌లోకి సిబ్బందిని వదలాలని చెప్పారు. అయితే నాయకులు ఒప్పుకోలేదు. చేసేదిలేక ఆయన వెనుదిరిగారు. కాసేపు తరువాత డిఎస్‌పి ఆర్‌డిఓ మరో దఫా చర్చలు జరిపారు. ఎమ్మెల్సీ యండపల్లితో మాట్లాడారు. అయినా వారు ఒప్పుకోలేదు. దీంతో వారు కూడా చేసేది లేక మిన్నకుండాపోయారు.

ఉద్యమాన్ని కొనసాగించే క్రమంలో ఉపాధ్యాయులు సిపిఎస్ విధానంపై నినాదాలు చేశారు. సాయంత్రం మూడు గంటల వరకు కలెక్టరేట్‌ను ముట్టడించారు.

**కడప జిల్లా**

### సిపిఎస్ రద్దు చేసేవరకూ పోరాటం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ రద్దుచేసే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఫ్యాప్టో రాష్ట్ర కో–చైర్మన్ జి.వి.నారాయణరెడ్డి హెచ్చ రించారు. సెప్టెంబర్ 1న ఫ్యాప్టో–ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బి.లక్ష్మిరాజ, శ్యాంసుందర్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, బి.వి.శివారెడ్డి, ఇగ్బాల్, ఇలియాస్‌బాష మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం పునరు ద్ధరించాలన్నారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు ఎలాంటి సామాజిక భద్రత ఉంటుందో రిటైర్ అయిన తరువాత ఉండే విధానాన్ని ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. శాంతియుతంగా ముట్టడి చేస్తున్న నాయకులను పోలీసుల చేత అరెస్టు చేయించడం దారుణ మన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయకపోతే సమ్మెలోకి వెళ్లేందుకు వెనుకాడమని హెచ్చరించారు.

ముట్టడిలో అరెస్టు చేసిన నాయకులను రిమ్స్, సికెదిన్నె పోలీస్ స్టేషన్లకు తరలించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్ కుమార్, ఎస్.వి.సుబ్బరాజు, హరిప్రసాద్, సుబ్రహ్మణ్యంరాజు, బాల గంగిరెడ్డి, గుర్రయ్య, శ్రీనివాసులరెడ్డి, నరసింహారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఎస్.ఏ.హకీం, సిరాజుద్దీన్, సిపిఎస్ జిల్లా అధ్యక్షులు పాలెం మహేష్‌బాబు, నాయకులు నాగభూషణం, పోలిరెడ్డి, బహుజన టీచర్స్ యూనియన్ నాయకులు రాజయ్య, జెవివి నాయకులు రాజశేఖర్‌రాహుల్, దేవ దత్తం, రూత్‌మేరి, పెద్దఎత్తున ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### సిపిఎస్ రద్దు చేయాల్సిందే

రాష్ట్రవ్యాప్తంగా 2004 నుంచి అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పించను పథకంను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించ కుంటే అధికార, ప్రతిపక్ష నాయకులకు తగిన బుద్ధిచెబుతామని ఫ్యాప్టో రాష్ట్ర సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు, జిల్లా చైర్మన్ హెచ్ తిమ్మన్న హెచ్చరించారు. సిపిఎస్ రద్దు కోరుతూ ఫ్యాప్టో – ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘంల ఆధ్వర్యంలో తిమ్మన్న అధ్యక్షతన సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. ముట్టడి కార్యక్రమానికి ఎన్జీవో నాయకులు దస్తగిరి రెడ్డి, లక్ష్మన్న సంఘీ భావం తెలిపారు.

ఈ సందర్భంగా హృదయరాజు మాట్లాడుతూ పోరాటంలో భాగంగా 5వ తేదీన అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని, అక్టోబర్ 15న ఛలో రాజ్‌భవన్, నవంబరులో దేశవ్యాప్త సమ్మె చేస్తామన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని ఏళ్లతరబడి కోరుతున్నామని, ఇప్పటికైనా స్పందించి రాజకీయ పార్టీలు తమ వైఖరి స్పష్టం చేయాలని, రద్దుకై ప్రయత్నిం చిన పార్టీలకు మద్దతు ఇస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పి.ప్రసాద్, రామకృష్ణ, రంగన్న, ప్రేమ్‌కుమార్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### సిపిఎస్ రద్దుకై కలెక్టర్ కార్యాలయ ముట్టడి విజయవంతం

అనంతపురం జిల్లాలో కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం విజయవంతమైనది. కలెక్టరేట్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున పోలీసుల మోహరింపు చేయడం జరిగింది. కలెక్టర్ కార్యాలయాన్ని ఉదయం 8:30 గంటలనుంచే ఉపాధ్యాయులు ముట్టడించగా 9 గంటలనుంచే అరెస్టులు చేయడం జరిగింది. 9 గంటల నుంచి విడతలవారీగా మధ్యాహ్నం 1.30 ని॥ల వరకు అరెస్టులు చేయడం జరిగింది. మొత్తంగా 3000మంది దాకా పాల్గొన్నారు. యుటియఫ్ మహిళా నాయకులు దేవేంద్రమ్మ, సరళ, రూత్, ప్రమీలమ్మల ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా యుటియఫ్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, గౌరవాధ్యక్షులు నాగేంద్రబాబు, అధ్యక్షులు సుధాకర్, అసోసియేట్ అధ్యక్షులు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, కోశాధికారి జయచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, వెంకటరామిరెడ్డి, చంద్ర శేఖర్ నాయుడు, రామప్పచౌదరి, ఓబులేసు, సుధాకర్, రఘు రామయ్య, మాలింగప్ప, అనిల్‌కుమార్, ఆడిట్ కన్వీనర్ సాయినాధ్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్స్ శ్రీనివాసులు, సరళ, శ్రీరాములు, తాహిర్ వలి, నరసింహప్పల ఆధ్వర్యంలో పెద్దఎత్తున హాజరై అందరూ అరెస్టులు అయి వివిధ పోలీసు స్టేషన్‌లకు తరలించడమైనది.

ఈ ముట్టడికార్యక్రమానికి ఎమ్మెల్సీ నరసింహారెడ్డి, రాష్ట్ర ఫ్యాప్టో నాయకులు రఘురామిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సిపిఐ జగదీష్‌లు కూడ అరెస్టులు కావడము జరిగింది.

సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట అయిన వారినుద్దేశించి మాట్లాడుతూ వేలాదిమంది ఉపాధ్యాయులు, ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులను కూడా అరెస్టు చేయడం అక్రమం అని, అరెస్టులను ఖండించారు. సిపిఎస్ రద్దు అయ్యేవరకు సిపిఎం పార్టీ ఉపాధ్యాయులకు మద్దతుగా పోరాటాలుచేస్తూ, ప్రత్యక్షంగా పాల్గొంటుందన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 చీకటిరోజు అని, ఈ రోజు నుంచే సిపిఎస్‌ను అన్యాయంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల మీద ప్రభుత్వాలు రుద్దాయని, ఫ్యాప్టో ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు అయ్యేవరకు దశలవారీ పోరాటాలు చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతామన్నారు. ఇప్పటికైనా సిపిఎస్ రద్దుపై ప్రభుత్వం, రాజకీయ పార్టీలు తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలన్నారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్యలు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు ఎంతటి త్యాగాలకైనా, అరెస్టులుకైనా వెనకడుగు వేయమని ప్రభుత్వాలు రద్దు చేయకపోతే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**విజయనగరం జిల్లా**

### ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న బాలికలందరికీ శానిటరీ నాప్‌కిన్స్‌ను ఉచితంగా సరఫరాల చేయాలి

నేషనల్ విమెన్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆగస్టు 30న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు శానిటరీ నాప్‌కిన్స్‌ను ఉచితంగా సరఫరా చేయాలని, కెజిబివి, ఐటిడిఏ, సంక్షేమ హాస్టల్సులో గల బాలికలకు పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని కలెక్టరుకు వినతపత్రం అందజేశారు.

విమెన్ టీచర్స్ ఫోరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.విజయగౌరి మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో 500 కోట్లు కేటాయించామని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి ప్రకటించి 6 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, వీటికోసం కేటాయించిన నిధులను వీటికే ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు జి.నిర్మల, ఫోరం జిల్లా కన్వీనర్ రాధాభవానీ, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, కె.శేషగిరి, మహిళా విభాగం సభ్యులు గౌరీలక్ష్మి, శ్రీదేవి, సుబ్బలక్ష్మి, కామేశ్వరి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### సిపిఎస్ రద్దుకు సిఎంతో చర్చిస్తా

**కాకినాడ :** ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు అవరోధంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) సెప్టెంబర్ 3న ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పను కలిశారు. రాష్ట్ర ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి ఆధ్వర్యంలో సమాఖ్య జిల్లా ప్రతినిధులు అచ్చంపేటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. అనంతరం డివి రాఘవులు విలేకరులతో మాట్లాడుతూ.... సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులు అభద్రతా భావంతో ఉన్నారన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు అందవని ఉపముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. ఈ విధానం రద్దుకు అసెంబ్లీలో తీర్మానం చేయించాలని కోరినట్లు చెప్పారు.

దీనిపై ఆయన స్పందిస్తూ సిపిఎస్ రద్దు అంశాన్ని సిఎంతో చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘ ప్రతినిధులు లంక జార్జి, నాయకులు కెఎస్ ప్రసాద్, వి.ప్రభాకర వర్మ, కె.సత్తిరాజు, రాజశేఖర్, వెంకటేశ్వరరావు, చక్రవరి తదితరు ఉన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్య నారాయణను కోరారు. పోడూరు మండలంలోని కొమ్ము చిక్కాలలో సెప్టెంబర్ 3న ఫ్యాప్టో నాయకులు మంత్రిని కలిసి సిపిఎస్ విధానం రద్దును కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ 2004 నుంచి రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పింఛను విధానం రద్దు అయి సిపిఎస్ విధానం అమల్లోకి వచ్చింది. ఎన్ఎస్‌డిఎల్ ద్వారా 10శాతం సొమ్ము షేర్ మార్కెట్‌లోకి వెళ్లడం వల్ల విరమణ అనంతరం కనీస పింఛన్‌కు నమ్మకం లేకుండా పోయిందన్నారు. 1.86లక్షల మంది సిపిఎస్ పథకంలో ఉన్నారన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కార్పొరేటు కంపెనీలకు ఉపయోగపడే సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సెప్టెంబర్ 6న జరిగే కేబినెట్ సమావేశాల్లో సిపిఎస్ రద్దు చేయాలనే విజ్ఞప్తిపై చర్చించాలని విన్నవించారు.

మంత్రి పితాని సత్యనారాయణ స్పందించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి వి. కనకదుర్గ, జిల్లా అధ్యక్షుడు పి.జయకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.నర్సింహారావు, జిల్లా ఫ్యాప్టో నాయకులు పి.ప్రసాదరావు, ఎన్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### ఏపిజిఎల్ఐ ఫైనల్ క్లెయిమ్స్ త్వరితగతిన మంజూరు చేయాలి



కృష్ణా జిల్లాలో ఉద్యోగుల, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఏపిజిఎల్ఐ ఫైనల్ పేమెంట్స్ మరియు క్లెయిమ్స్ మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతుందని ఏపిజిఎల్ఐ జాయింట్ డైరెక్టర్‌కు యుటియఫ్ కృష్ణాజిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.పి.మనోహర్ కుమార్, కె.ఏ.ఉమామహేశ్వరరావులు ఆగస్టు 24న ప్రాతినిధ్యం చేశారు.

ఏపిజిఎల్ఐ ప్రతిపాదనలు పంపిన మూడు నాలుగు నెలల కూడా మంజూరు కాకపోవడం పట్ల యుటియఫ్ కృష్ణా జిల్లా తీవ్ర అభ్యంతరం తెలియజేయగా జాయింట్ డైరెక్టర్ ఫైనల్ పేమెంట్స్ మరియు డెత్ క్లెయిమ్స్ అదనపు చెల్లించిన మొత్తాలను ఇకమీదట జాప్యంకాకుండా ప్రతిపాదనలు అందిన ఒక నెలలోపే సాధ్యమయినంత త్వరగా పరిష్కరిస్తామని యుటియఫ్ ప్రతినిధి బృందానికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.పి. మనోహర్ కుమార్, జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సంజీవరెడ్డి, విజయవాడ రూరల్ ప్రధానకార్యదర్శి ఎం.

రత్నకమల్‌బాబు, ఎ.గోపాలకృష్ణ, పేర్లి దాసు, మధు, రామకృష్ణ, చింతయ్య, యుటియఫ్ నాయలంక యుటియఫ్ బాధ్యులు బి. గోవర్ధనరావు తదితరులు ఉన్నారు.

**గుంటూరు జిల్లా**

### కేబినేట్ సమావేశంలో సిపిఎస్ రద్దుపై నిర్ణయం ప్రకటించాలి

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సామాజిక భద్రతలేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సిపిఎస్) విధానంపై సెప్టెంబర్ నెలలో జరిగే కేబినేట్ సమావేశం నిర్ణయం తీసుకొనే విధంగా కృషి చేయాలని రాష్ట్రమంత్రి వర్యులు నక్కా ఆనందబాబు జిల్లా ఫ్యాప్టో పక్షాన సెప్టెంబర్ 3న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సెక్రటరీ జనరల్ ఎం. హనుమంతరావు, వి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో సిపిఎస్ విధానం అమలు అవుతుందని దీనివల్ల పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కనీస పెన్షన్ లేకుండా పోతుందని తెలిపారు.

ఉపాధ్యాయులు, ఉద్యోగులు 30 సం॥లు సర్వీస్ చేసిన వారికి సామాజిక భద్రత లేని పెన్షన్ విధానాన్ని రద్దుచేస్తూ త్వరలో జరిగే కేబినేట్ సమావేశంలో నిర్ణయం తీసుకొనే విధంగా కృషి చేయాలని, రాష్ట్ర అసెంబ్లీలో సిపిఎస్ రద్దుచేస్తూ తీర్మానం చేసి, కేంద్రానికి పంపే విధంగా కృషి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్తానని తెలిపారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో ఫ్యాప్టో కో-చైర్మన్స్ కె.బసవలింగారావు, ఎం.వి.ప్రసాద్, కోశాధికారి పి.సాంబయ్య, కార్యవర్గ సభ్యులు కె.నాగమల్లేశ్వరరావు, కె.నరసింహారావు, మేకల సుబ్బారావు తదితరులున్నారు.

**కడప జిల్లా**

### కట్టావారిపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై విచారణ జరపాలి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కట్టావారిపల్లె, పెనగలూరు మండలం ప్రధానోపాధ్యాయుడు విధులపట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ పాఠశాల అభివృద్ధి నిరోధకుడుగా మారి ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తున్నారని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం. విజయకుమార్, యస్.వి.సుబ్బరాజు, కోశాధికారి బి.హరిప్రసాద్‌లు ఆర్.జె.డిని కలిసి వినపత్రం సమర్పించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుటకు ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులను ఉపయోగించుకుండా నిల్వవుంచి వెనుకకు పంపినారు.

పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్స్, విద్యుత్తు మరమ్మత్తులు, తరగతి గదులకు రిపేర్లు వంటివి మరమ్మతులు చేయించకుండా విద్యార్థులు తీవ్ర ఆవేదన చెందునట్లు వ్యవహరిస్తున్నారు.

పాఠశాలలో నమోదు కొరకు ఉపాధ్యాయులందరు గ్రామంలో తిరిగి ప్రచారం చేసి పిల్లలను అడ్మిషను చేయడానికి తల్లిదండ్రుల వస్తే నిర్లక్ష్యంగా మాట్లాడి వారు పాఠశాలలో చేరకుండాపోయేటట్లు చేశారు. పాఠశాలకు ఇష్టం వచ్చినప్పుడు వచ్చి పోతున్నారు. పాఠశాల మధ్యాహ్న భోజనం యాప్ నందు నమోదు చేయడం లేదన్నారు.

పాఠశాలకు విద్యుత్ సౌకర్యాన్ని కట్ చేశారు. బాలికలు టాయిలెట్స్‌లో నీరులేక చెట్లచాటుకు వెళ్ళి మూత్ర విసర్జన చేయుచున్నారు. పలుమార్లు విద్యార్థులకు విషపురుగులు కుట్టినాయన్నారు. నేను ఎప్పుడైనా ఓడి గా వెళ్ళడానికి ఉన్నతాధికారులు ఆర్‌జెడి, డిఇఓ, డివైఇఓ అనుమతి ఇచ్చారని మీరెవరు అడగటానికి అన్ని ప్రశ్నించారు.

కావున జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారి సదరు విషయమై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవలెనని కోరుతూ ఆర్‌జెడికి ప్రాతినిధ్యం చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు జి.వి.సుబ్బయ్య, మహేష్‌బాబు, నాగేశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### సిపిఎస్ రద్దుపై కేబినెట్‌లో చర్చించాలి

ఉపాధ్యాయులు, ఉద్యోగుల పాలిట శాపంగా మారిని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)పై సెప్టెంబర్ 6న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించాలని ఫ్యాప్టో నాయకులు జిల్లాకు చెందిన మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులును కోరారు. మంత్రులను సెప్టెంబర్ 4న వారు వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 9 నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్ రద్దు కావడంతో సిపిఎస్ విధానం అమలులోకి వచ్చిందన్నారు. సిపిఎస్‌కు ముందు ఉద్యోగుల జీతంలో సగం వరకూ పెన్షన్ రూపంలో అందేదన్నారు. సిపిఎస్ వచ్చాక ఉద్యోగుల వేతనం నుంచి 10 శాతం, ప్రభుత్వం అందించే 10 శాతం సొమ్ము ఎన్.ఎస్.డి.ఎల్. ద్వారా షేర్ మార్కెట్‌లోకి వెళ్లడం ద్వారా కనీస పెన్షన్ గ్యారెంటీ లేదన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 1,86,000మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ నెల 6న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి... సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాలని మంత్రులను కోరారు.

కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా చైర్మన్ ముత్యాలప్ప, ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, ఫ్యాప్టో నాయకులు అశోక్‌కుమార్, పెద్దన్న, శంకరమూర్తి, వెంకటరత్నం, తులసి రెడ్డి, నరసింహారెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

---

### ఖజానా కార్యాలయ అవినీతిపై విచారణ జరపాలి

దుగ్గిరాల : గుంటూరు జిల్లా దుగ్గిరాల ఉప ఖజానా కార్యాలయంలో అవినీతి విచ్చలవిడిగా సాగుతోందని, డబ్బులు ఇస్తేనే బిల్లులు చెల్లిస్తున్నారని యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.మల్లేశ్వరరావు ఆరోపించారు. సెప్టెంబర్ 6న ఖజానా కార్యాలయం వద్ద అవినీతికి నిరసనగా ఆకస్మిక నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మహమ్మద్ గయాసుద్దౌలా, జి.శాంతరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.వి.కేధరానాథ్, మండల కమిటీ సభ్యులు ఎం.యేసు బాబు, నేతాజి, దేవదాసు, కోటేశ్వరమ్మ, త్రిపురసుందరి, లక్ష్మీప్రసన్న రాజేశ్వరి, దుర్గాభవానీ, సంజీవరావు, శ్రీనివాసరావు, గోపీ, వాసు, అహ్మద్‌హుస్సేన్, నర్సింహారావు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సమాంతర ఇంగ్లీష్ మీడియం ప్రారంభం (4వ విడత) మంజూరుకు అనుమతి
   **ఆర్‌సి నం.29/ఏ&ఐ/2017 సిఎస్ఇ; తేది.28.08.2018**
2. తెలుగు భాషా దినోత్సవమునకు హాజరైన ఉపాధ్యాయులకు ఆన్‌డ్యూటీ
   **ఆర్‌సి నం.116/ఏ&ఐ/2014 సిఎస్ఇ; తేది.27.08.2018**
3. మధ్యాహ్న భోజన పథకంలో నూనె సరఫరా
   **ఆర్‌సి నం.404/ఎండిఎం/2015 సిఎస్ఇ; తేది.27.08.2018**
4. ఎస్‌జిటి (ఉర్దూ) పరిమిత నియామకాలపై కొన్ని వివరణలు
   **ఆర్‌సి నం.365/టిఆర్‌సి-1/2014 సిఎస్ఇ; తేది.28.08.2018**
5. ఇన్-సర్వీస్ పిఇటిలకు బిపియుడి మార్కులతో ప్రమోషన్ ఉత్తర్వులు
   **ఆర్‌సి నం.991/టిఆర్‌జి/2018 సిఎస్ఇ; తేది.23.08.2018**
6. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులలో 3వ మెథడాలజికి అనుమతి
   **మెమో నం.434204/సర్వీసెస్-2/ఏ.1/2016 విద్య; తేది.8.6.2018**
   **ఆర్‌సి నం.2007/ఇఎస్‌టిటి-4/2015 సిఎస్ఇ; తేది.20.8.2018**
7. ఎయిడెడ్ పాఠశాలలకు డ్రాయింగ్ అధికారులుగా ఎంఇఓలు
   **ఆర్‌సి నం.774/పిఎస్-1/2017 సిఎస్ఇ; తేది.24.8.2018**
8. మధ్యాహ్నభోజన పథకం నిర్వహణపై సూచనలు
   **ఆర్‌సి నం.124/ఎండిఎం/2018 సిఎస్ఇ; తేది. 08.2018**
9. కేరళ వరద బాధితులకు విరాళం
   **జిఓ ఎంఎస్ నం.136 ఆర్థిక; తేది.24.08.2018**
10. గ్రామ పంచాయితీలకు స్పెషలాఫీసర్ విధుల నుండి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు మినహాయింపు
    **ఆర్‌సి నం. 344/ఏ&ఐ/2018 సిఎస్ఇ; తేది.23.08.2018**
11. విద్యాశాఖలో మహిళలపై లైంగిక వేధింపుల ఫిర్యాదుల కమిటీల ఏర్పాటు
    **ఆర్‌సి నం.453/ఏ&ఐ/2016 సిఎస్ఇ; తేది.13.08.2018**
12. మెడికల్ రీయింబర్స్‌మెంట్ గడువు పెంపుదలపై సమగ్ర వివరణ ఉత్తర్వుల
    **జిఓ ఆర్‌టి నం.345 మెడికల్ & హెల్త్; తేది.21.8.2018**
13. మధ్యాహ్నభోజన పథకంలో 5 కోడిగుడ్ల పంపిణీ
    **ఆర్‌సి నం.51/ఎండిఎం/2018 సిఎస్ఇ; తేది.13.08.2018**

## నిబంధనలకు విరుద్ధంగా నియమించిన క్లస్టర్ అకడమిక్ కో-ఆర్డినేటర్లను తక్షణమే వెనక్కి పంపాలి

తరల్ ప్రోగ్రామ్‌లో భాగంగా నియమించిన సిఏసి లను 'తరల్' కార్యక్రమాన్ని రద్దుచేయాలని ఉపాధ్యాయుల అక్రమ సర్దుబాట్లను రద్దు చేయాలని, ఉపాధ్యాయులచే వేతనాలు చేయిస్తున్న ఎంఇఓలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు 24న విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట నిరసన తెలపమైనది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ తరల్ రద్దు చేయాలని, అలాగే తరల్ కార్యక్రమంలో కోసం నియమించిన దాదాపుగా 220మంది సిఏసిలను వెనక్కి పాఠశాలలకు పంపాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పని సర్దుబాటు చేసిన, వేసిన ఉపాధ్యాయులను వెంటనే వారి పాత స్థానాలకు పంపాలని డిమాండ్ చేశారు.

జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, కోశాధికారి జయ చంద్రారెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో సిఏసిలుగా ఇద్దరు ఉపాధ్యాయులు వున్న చోటునుంచి కూడా నియమించారని, దీనివల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని, వెంటనే వారిని పాత స్థానాలకు పంపాలని డిమాండ్ చేశారు.

ఆ తర్వాత జిల్లా విద్యాశాఖాకారికి వినతిపత్రం ఇవ్వడమైనది. పై సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కోటేశ్వరప్ప, అనిల్‌కుమార్, నాయకులు, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, ఖాన్, గోపాల్, లింగమూర్తి నాయుడు, ఓబులేసు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

14. 2015 వేతన స్కేళ్ళలో రీడర్ అలవెన్స్ పెంపుదల
    **జిఓ నం.24 డబ్ల్యుసి డిఏ & ఎస్ శాఖ; తేది.20.08.2018**
15. ఆయుష్మాన్ భారత్ పథకం అమలు - ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయుల నియామకం
    **ఎల్.డిస్. నం.90/ఎంబి/2018 సిఎస్ఇ; తేది. .08.2018**
16. పాఠశాలల్లో కూచిపూడి నాట్య ఉపాధ్యాయుల నియామకం
    **ఆర్‌సి నం.317/ఎస్ఇఆర్‌టి/2017 సిఎస్ఇ; తేది.6.8.2018**
17. వేసవి తీవ్రత దృష్ట్యా ఇచ్చిన సెలవు రోజులకు మరలా పని చేయనవసరం లేదు
    **ఆర్‌సి నం.169/ఏ&ఐ/2018 సిఎస్ఇ; తేది.10.08.2018**
18. 2015 పిఆర్‌సి బకాయిలలో సిపిఎస్ బకాయిలపై వివరణ
    **స.మెమో నం.పిఏఓ/కో-ఆర్డి/యు.1/2018-19/73 పే & అక్కౌంట్స్; తేది.07.08.2018.**
19. ఎయిడెడ్ పాఠశాలల్లో పోస్టుల నియామకంపై ఉత్తర్వులు
    **జిఓ ఎంఎస్ నం.43 విద్య; తేది.09.08.2018**

# సిపిఎస్ రద్దు చేస్తూ అసెంబ్లీ తీర్మానం చేయాలని మంత్రులకు ప్రాతినిధ్యాలు


తూర్పుగోదావరిలో చినరాజప్ప


పశ్చిమగోదావరిలో పితాని సత్యనారాయణ


విజయనగరంలో సుజయకృష్ణ రంగారావు


కృష్ణాలో కొల్లు రవీంద్ర


గుంటూరులో నక్కా ఆనందబాబు


కడపలో ఆదినారాయణరెడ్డి


చిత్తూరులో అమరనాథ్‌రెడ్డి


శ్రీకాకుళంలో కిమిడి కళావెంకట్రావు


విశాఖలో అయ్యన్నపాత్రుడు

అనంతపురంలో


పరిటాల సునీత


కాల్వ శ్రీనివాసులు


క్విట్ సిపిఎస్ - బహిరంగ సభలో ఎం.ఎ.గఫూర్



శ్రీకాకుళం జిల్లా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి


శ్రీమతి డి.లక్ష్మీబాయి, సహాధ్యక్షురాలు, గోకవరం (మం)
తూర్పుగోదావరి జిల్లా, పదవీ విరమణ సందర్భంగా
రాష్ట్ర కార్యాలయానికి రూ. 2000/- విరాళం


శ్రీ బొజ్జా అశోక్, మాజీ రాష్ట్ర కౌన్సిలర్, సామర్లకోట (మం)
తూర్పుగోదావరి జిల్లా, పదవీ విరమణ సందర్భంగా
రాష్ట్ర కార్యాలయానికి రూ. 2000/- విరాళం

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 07/09/2018 Dt. of Posting 11,12/09/2018 No.of Pages : 44 Lience No. D/VJ/159/2018-20

## సిపిఎస్ రద్దు చేయాలంటూ జిల్లాల కలెక్టరేట్‌ల ముట్టడి దృశ్యాలు


గుంటూరులో


ఏలూరులో


కర్నూలులో


మచిలీపట్నంలో


నెల్లూరులో


కాకినాడలో


కడపలో


ప్రకాశంలో


విశాఖలో


విజయనగరంలో


అనంతపురంలో


దుగ్గిరాల సబ్ ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన



అనంతపురం డిఇఓ కార్యాలయం ఎదుట నిరసన

To

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao